
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు, : fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-1-2025 మంగళవారం సంపుటి: 30 సంచిక: 347 పేజీలు: 12 వెల: 6.50


క్రౌడ్ ఫండింగ్‌లో సిఎం అతిశికి ఒక్కరోజే రూ. 19.26 లక్షలు 9లో

భారత్ సరిహద్దు సమీపంలో చైనా సైనిక విన్యాసాలు!



## శుభాకాంక్షలు

మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు

-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**
సంక్రాంతి పర్వదినం సందర్భంగా 'వార్త' కార్యాలయానికి 14వ తేదీ మంగళవారం సెలవు. 15వ తేదీ బుధవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 16 వ తేదీ గురువారం



# అభివృద్ధిలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం

## విద్య, వైద్యం, తాగునీటి రంగాలకూ పిపిపి, ఏప్రిల్ ఒకటి నుంచి అమలు

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధి పథకాలన్నీ పిపిపి (పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం) విధానంలోనే అమలు చేసేందుకు రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సిఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పష్టం చేసారు. ఇప్పటికే పి4 విధాన పత్రాన్ని చంద్రబాబు ప్రజలకు వెల్లడించారు,సామాజిక మాధ్యమాల్లో సవివరణ ఇచ్చారు. ఇదే క్రమంలోప్రజా, ప్రైవేటు భాగస్వామ్యంతోనే రాష్ట్రంలో అభివద్ధి పథకాలు అమలు చేస్తామని తాజాగా తెలిపారు. ఆయన అన్ని శాఖలకూ ఒక కార్యచరణను నిర్దేశించినట్లు తెలిపారు. గతంలోనూ పిపిపి విధానం అమలులో ఉన్నప్పటికీ ఇప్పుడు మాత్రం ఎక్కువగా ఈ విధానంతోనే ముందుకెళ్లాలని నిర్ణయించింది. గతంలో పరిశ్రమల ఏర్పాటులో మాత్రమే కనిపించిన పిపిపి విధానం ఇప్పుడు విద్య, వైద్యం, తాగునీరు వంటి అత్యవసర రంగాలకు కూడా విస్తరించాలని యోచిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పిపిపి విధానాన్ని విస్తృతం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారభించింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో ఈ విధానానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది.

అన్ని శాఖలు తమ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలు, పనులపై ప్రతిపాదనలు కూడా సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. సాధారణంగా పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం తరపున భూమి ఇవ్వడం, అవసరమైన నీరు, రోడ్ల అనుసంధానం వంటి చర్యలు తీసుకుంటోంది. ఆతరువాత ఆయా సంస్థలు పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకుంటాయి. దీనినే పిపిపి విధానంగా చెబుతుంటారు. కొన్ని పరిశ్రమల్లో ప్రభుత్వం కూడా తన వాటా నిధులను పెడుతుంది. తద్వారా వీటిని కూడా పిపిపి విధానంగానే పరిగణిస్తారు. కొత్తగా మాత్రం అత్యంత కీలక రంగాల్లో కూడా ఇదే విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించడంతో ఆయా రంగాలు పూర్తిగా ప్రైవేటు చేతుల్లోకి వెళ్లిపోయే పరిస్థితి ఉంటుందన్న విమర్శలు వస్తున్నాయి. తాజాగా చేస్తున్న ఆలోచనలో విద్య, వైద్యం, తాగునీరు, గృహ నిర్మాణం, రవాణా అనుసంధానం వంటివి కూడా పిపిపి విధానంలోకి తీసుకురానున్నారు. ఆయా రంగాలకు చేసే ఆర్థికసాయం విషయంలో పిపిపి విధానానికి ప్రాధాన్యత ఇచ్చేలా ఉండాలని అన్ని శాఖలకూ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. కాగా, బడ్జెట్ ప్రతిపాదనల్లో రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులు, ఎక్స్‌టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్టులు, హడ్కో, నాబార్డ్ ఆర్థిక సాయంతో అమలుచేసే పథకాలపైనా సూచనలు చేస్తూ అవకాశం ఉన్నంత వరకు పిపిపి విధానాన్ని అమలు చేయాలని నిర్దేశించామన్నారు.ఆరోగ్యం, ఆదాయం, ఆనంద ఆంధ్రప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకుందామని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1995లో తాను పబ్లిక్ ప్రైవేట్‌పార్ట్‌నర్‌షిప్‌ను ప్రతిపాదించానని గుర్తు చేశారు. దీనివల్ల సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వాళ్లు కూడా ఉన్నత స్థానాలకు చేరుకున్నారని, గ్లోబల్ సిటిజన్‌గా, గ్లోబల్ లీడర్లు అవుతున్నారని చెప్పారు.

ఇప్పటికీ లక్షల కుటుంబాలు పేదరికంలోనే మగ్గుతున్నాయని, కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఏపీలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కటిక పేదరికంలో ఉన్నారని చెప్పారు. వారికి విద్య, వైద్యం, పౌష్టికాహారం, మంచినీరు.. వంటి కనీస అవసరాలకు కూడా నోచుకోలేకపోతున్నారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

పేద వర్గాల చదువులు, ఉపాధి అవకాశాలు, నైపుణ్యం పెంచుకోవడానికి సహకరిస్తే ఆయా కుటుంబాలు అన్ని రకాలుగా నిలబడతాయని చంద్రబాబుచెప్పారు. సమాజంలో తమకు లభించిన అవకాశాలను అందిపుచ్చుకుని >>2

## వైభవంగా మహాకుంభ్ ఆరంభం



**ప్రయాగరాజ్, జనవరి 13:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక పండుగ మహాకుంభమేళా సోమవారం ఘనంగా ప్రారంభం అయింది. గంగా యమున సరస్వతి నదుల సంగమ ప్రదేశం ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌కు భక్తులు పోటెత్తారు. పుష్యపౌర్ణమి అయిన సోమవారం తెల్లవారుజామునుంచే లక్షలాదిమంది భక్తులు త్రివేణి సంగమానికి చేరుకుని పవిత్రస్నానాలు చేస్తుశారు. భక్తుల పూజలతో ఈ ప్రాంతం దేదీప్యమానంగా వెలుగుతోంది. ఉదయం 7.30 గంటలవరకే దాదాపు 35 లక్షలమంది ఇక్కడ పవిత్రస్నానాలు ఆచరించారని ప్రయాగరాజ్ మహాకుంభ్ కమిటీ ప్రకటించింది. 45రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి దేశ విదేశాలనుంచి కోట్లాదిమంది భక్తులు పర్యాటకులు రానున్నారు. మొత్తం 40 కోట్లమంది వస్తారని యుపి ప్రభుత్వం అంచనావేస్తోంది. భక్తులకు మెరుగైన సౌకర్యాలతోపాటు భద్రత కల్పించేందుకు రాష్ట్రప్రబుత్వం అన్ని ఏర్పాట్లుచేసింది. నదిలో నిరంతరం పహారా కాసేందుకు ప్రత్యేకంగా తేలియాడే పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటుచేసారు. అటు చిన్నచిన్న పడవలపై భద్రతా సిబ్బంది పెట్రోలింగ్ కూడాచేస్తున్నారు. భారతీయ >>2

## నలుగురు పిల్లల్ని కంటే రూ. లక్ష నజరానా

మధ్యప్రదేశ్ పరశురామ్ కల్యాణ్ బోర్డు కొత్త స్కీం 9లో

# తెలుగు వాకిళ్లలో భోగి మంటల సందడి



**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగునాట సంక్రాంతి సందడి మొదలైంది.సోమవారం తెల్లవారు జామునుంచే రాష్ట్రంలో సంక్రాంతి సందడి కనిపిస్తోంది. భోగి మంటలు గుండెల నిండుగా ఆనందరాగాన్ని పలికిస్తున్నాయి. సంక్రాంతి శోభతో తెలుగు లోగిళ్లు వెలుగులీనుతున్నాయి. భోగభాగ్యాల భోగిని సంక్రాంతిని ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు.

భోగి పర్వదినాన ఊరూవాడా తెల్లవారు జామునే సందడి నెలకొంది. ఏడాదంతా సుఖశాంతులతో ఉండాలని, నవ ధాన్యాలు, సిరి సంపదలు కలగాలని కోరుకుంటూ, భోగి మంటలు వేశారు. కొత్త కాలానికి స్వాగతం పలుకుతూ, భోగిమంటల చుట్టూ చిన్నా పెద్దా కేరింతలు కొట్టారు. విజయవాడలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన వారే కాక దేశ విదేశాల్లో ఉన్న తెలుగు వారు సైతం ఇందులో పాల్గొని ఉత్సాహంగా గడిపారు. మన సంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి అందించాలనే లక్ష్యంతో వారిని దీనిలో భాగస్వామ్యం చేశారు. పిల్లలకు పండగ విశిష్టత, సంప్రదా >>2

# 'నామినేటెడ్'కు కసరత్తులు షురూ

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం మూడో విడుత నామినేటెడ్ పోస్టుల భర్తీ చేసేందుకు పూర్వరంగం సిద్ధం చేసింది.ఇందుకు సంబంధించి సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,బిజెపినేత,మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో పలు పర్యాయాలు మంతనాలు జరిపారు.సాధ్యమైనంత వరకు వారం,రెండు వారాల గడువుల లోపల ఈ పోస్టులను భర్తీ చేస్తారు.ఈ పర్యాయం ఆయా కార్పొరేషన్ ఛైర్మన్లు,డైరెక్టర్లు పోస్టులను ప్రకటించే అవకాశం ఉంది. సిఎం చంద్రబాబు ఆదేశాలను అనుసరించి ఆయా కార్పొరేషన్ పోస్టుల భర్తీ విధానాన్ని ప్రభుత్వ యంత్రాంగం వెల్లడించింది.

కార్పొరేషన్ ఛైర్మన్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు/ బోర్డులను రెండు కేటగిరీలుగా వర్గీకరించింది. కేటగిరీలుగా వర్గీకరణ చేయడం పట్ల పదవులు పొందిన నేతలు పెదవి విరుస్తున్నారు. యాదవ, పద్మశాలీ కార్పొరేషన్లను, రాజమండ్రి, అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లను ఎ కేటగిరిలో చేర్చారు. మిగిలిన కుల కార్పొరేషన్లు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను బి కేటగిరిలో చేర్చడం పట్ల పలు విమర్శలు వినవస్తున్నాయి. ఆర్‌టిసి జోన్ ఛైర్మన్లను కూడా ఎ కేటగిరి కింద ప్రభుత్వం చేర్చింది. ఈ మేరకు ప్రభుత్వం జిఓ ఎంఎస్ నెంబరు 8ని విడుదల చేసింది. కేటగిరి నామినేటెడ్ ఛైర్మన్‌కు నెలకు రూ.1.25 లక్షలుగా వేతనం నిర్ణయించారు. అలవెన్స్‌లు, సహాయ సిబ్బంది నియామకం, వారి జీతభత్యాలు మొత్తమ్మీద నెలకు రూ.2,77,500 డ్రా చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. బి కేటగిరి ఛైర్మన్లు, బోర్డు ఛైర్మన్‌లకు నెలకు వేతనంగా రూ.60 వేలుగా నిర్ణయించారు. అలవెన్స్‌లు, సిబ్బంది జీత భత్యాలతో కలిపి మొత్తమ్మీద రూ.1,93,500 నెలకు డ్రా చేసే అవకాశం ఉంది. ఎ కేటగిరిగా పేర్కొన్న విభాగాల్లో డైరెక్టర్‌గా నియమించిన వారికి నెలకు రూ.20 వేలు వేతనంగా పేర్కొంది. బి కేటగిరి డైరెక్టర్లుగా ఎంత వేతనమనే విషయంపై ప్రభుత్వం స్పష్టతనివ్వాల్సి ఉంది. ఈ జాబితాలో కుల సంఘాలతో పాటు కీలకమైన ఆర్‌టిఐ ఛైర్మన్లు, ఎపిపిఎస్‌సి డైరెక్టర్లు, ప్రెస్ అకాడమీ, ఎస్‌విబిసి ఛానెల్ ఛైర్మన్, డిజిటల్ కార్పొరేషన్‌తోపాటు పలు కీలక విభాగాలకు సంబంధించిన ఛైర్మన్లకు చోటు దక్కవచ్చునే ప్రచారం జరుగుతోంది.

**కేటగిరి ఎ లో కార్పొరేషన్ బోర్డు**

20 సూత్రాల ఆర్థిక పథకం, ఎపిఎస్ఎంఇ, ఎపిఐఐసి, సివిల్ సప్లై కార్పొరేషన్, ఎపి మార్క్‌ఫెడ్, పద్మశాలీ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపిస్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి

## కార్పొరేషన్లకు కేటగిరీలు

టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి అర్బన్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సీడ్ ఎపి, శాప్, వక్ఫ్‌బోర్డు, ఎపి ట్రైకార్, ఎపిఎస్‌ఆర్‌టిసి, ఎపి మారిటైమ్ బోర్డు, ఎపి టిడ్కో, ఎపి హౌసింగ్ బోర్డు, ఎపి యాదవ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోయర్స్ ఫెడరేషన్ లిమిటెడ్, ఎపి పారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎపిఐడిసిఎల్, ఎపిఆర్‌డిసి, ఎపి స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, ఎన్‌టిఆర్ వైద్యసేవ, స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ మిషన్, అన్నమయ్య, రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు, తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి), ఎపిఎస్‌ఆర్‌టిసి విజయనగరం, విజయవాడ, నెల్లూరు, కడప జోన్ రీజిన్ బోర్డు ఛైర్మన్లను ఎ కేటగిరిలో ప్రకటించారు.

ఎపిటిపిసి, ఎపి శెట్టి బలిజ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి గవర వెల్ఫేర్ కార్పొరేషన్, ఎపి కళింగ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి కురుభ/కురుమ, వన్యకుల క్షత్రియ, ఎపి గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్, ఎపి స్టేట్ బయో డైవర్సీ బోర్డు, ఎపి స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ (ఎపిఎస్ ఎఫ్ఎల్), ఎపిటిఎస్ఎల్, ఎపి ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్, ఎపి ఖాదీ, ఇలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు, ఎపి అగ్రికల్చరల్ మిషన్, ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ, ఎపి స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ, ఎపిస్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ, ఎపి ఉమెన్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, హ్యాండ్లూమ్ వీవర్స్ కో ఆపరేటివ్ సొసైటీ, అమలాపురం, బొబ్బిలి, బాపట్ల, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు, ఎపి ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి మాదిగ వెల్ఫేర్ కార్పొరేషన్, ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎపి గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు బి కేటగిరి జాబితాలో ప్రభుత్వం పేర్కొంది.

## దావోస్‌కు సిఎం చంద్రబాబు బృందం

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరగనున్న ప్రపంచ వాణిజ్య సదస్సులో పాల్గొనేందుకు సిఎం చంద్రబాబు నాయుడు పర్యటన ఖరారైంది. ఈ నెల 20 నుంచి 24 వరకు సిఎం చంద్రబాబు బృందం దావోస్‌లో పర్యటించనుంది. ఈ బృందంలో ఐటి మంత్రి లోకేష్, పరిశ్రమల మంత్రి టిజి భరత్, సిఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, చీఫ్‌సెక్యూరిటీఆఫీసర్ శ్రీనాథ్ బండారు, ఆర్థికశాఖప్రిన్సిపల్‌సెక్రటరీ పీయూష్ కుమార్, ఐఅండ్‌సి డిపార్టుమెంట్ సెక్రటరీ యువరాజ్, ఎపిఇడిబి సిఇఒ సిఎం సాయికాంత్ వర్మ, కాకినాడ అర్బన్‌డెవలప్ మెంట్ అథారిటీ డైరెక్టర్ వికాస్ ముర్మట్ ఉన్నారు.

**ఐదుగురు ఐపిఎస్‌ల బదలీ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో ఐదుగురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. చింతపల్లి ఏఎస్పీగా నవజ్యోతి మిశ్రాకు పోస్టింగ్ ఇవ్వగా.. నంద్యాల ఏఎస్పీగా మందా జావలి ఆల్ఫోన్స్‌ను నియమించింది. కాకినాడ ఏఎస్పీగా పాటిల్ దేవ >>2

# మేం కలిసే పనిచేస్తున్నాం!

## భక్తులకు మరింత మెరుగైన సేవల కోసం సమష్టి కృషి

### తిరుమలలో టిటిడి ఛైర్మన్, ఇఒ, అదనపు ఇఒ సంయుక్త సమావేశం



సోమవారం తిరుమలలో టిటిడి ఇఒ, అదనపు ఇఒతో కలసి ఛైర్మన్ బిఆర్‌నాయుడు మీడియా సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**తిరుమల,జనవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** దురదృష్టవశాత్తు... పొరబాటున కొందరి నిర్వాకం వల్ల తిరుపతిలో 8వతేదీ రాత్రి తొక్కిసలాట ఘటన జరిగిందని, అంతమాత్రాన పాలకమండలి,అధికారుల మధ్య విభేదాలు ఉన్నట్లు ప్రచారం చేయడం మంచిదికాదని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఒకింత అసహనంతో వెల్లడించారు.

తిరుమల తిరుపతి దేవస్థానంలో పాలకమండలి, అధికారులు కలసి పనిచేసినపుడే లక్షలాదిమంది భక్తులకు సౌకర్యవంతమైన సేవలందించగలమన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న సామాన్య భక్తులకు త్వరితగతిన, మెరుగైన దర్శనం చేయించడానికి తామంతా కలసి పనిచేస్తున్నామని ఆయన నిర్మొహమాటంగా తెలిపారు.మా మధ్య భేదాభిప్రాయాలు లేవని, టిటిడిపై బురదజల్లే వార్తలు, అనవసరంగా దుష్ప్రచార వార్తలు రాసే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పడం మరీ విశేషం. తిరుమల విషయంలో ఒకటికి రెండుసార్లు పరిశీలించి, సంబంధిత వ్యక్తుల నుండి వాస్తవ సమాచారాన్ని తెలుసుకుని వార్తలు రాయాలని సూచించారు. కొన్ని పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో టిటిడి ఛైర్మన్‌కు, ఇఒకు మధ్య మనస్పర్థలు ఉన్నాయంటూ వార్తలు రాయడం సరికాదన్నారు.

సోమవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరితో కలసి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సమష్టిగా మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులకు మరింత మెరుగైన,పటిష్టమైన, పారదర్శకంగా సేవలు అందించేందుకు అందరూ కలసి సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. పాలకమండలిలో కూడా సమిష్టిగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. పాలకమండలి తీసుకునే నిర్ణయాలను అమలుచేయడంలో కొన్ని సాంకేతిక కారణాలతో ఆలస్యం కావచ్చేమోగానీ, తొందరపడి అసత్యప్రచారం చేయవద్దని మీడియాకు విజ్ఞప్తి చేశారు. తిరుమల విషయంలో మీడియా >>2




14-1pg2exHMNWJQE.qxd:14-1pg2exHMNWJQE.qxd 01/01/01 8:39 AM Page 1





సోమవారం హైదరాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన పతంగుల పండుగ దృశ్యాలు

# మేం కలిసే పనిచేస్తున్నాం!

>> సిబ్బంది కూడా కొంత మంచి దృష్టితో ఉండాలని ఆయన కోరారు. వైకుంఠ ఏకాదశికి భక్తులకు మెరుగైన సేవలందించామన్నారు. విద్యుత్‌కాంతులు, పుష్పాలంకరణలు, చక్కటి క్యూలైన్ల నిర్వహణ, శ్రీవారి దర్శనం, అన్నప్రసాదాలు, లడ్డూప్రసాదాల నాణ్యత బావుందని పెద్దసంఖ్యలో భక్తులు అభినందనలు తెలిపారన్నారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో ఆరుగురు మరణించడం, 50మంది వరకు గాయపడటం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,టిటిడిని, ప్రజలను ఎంతో బాధించిందన్నారు. ఇప్పటికే 31మందికి పరిహారం అందించామని, మరో 20మందికి రెండు మూడురోజుల్లో పరిహారం అందజేస్తామని ఛైర్మన్ వెల్లడించారు. ఇకపై చిన్నపొరబాట్లు కూడా జరగకుండా చాలా ముందు జాగ్రత్తతో సేవలు అందిస్తున్నామని బిఆర్‌నాయుడు తెలిపారు. ఇకనుండి దేవుడి గురించి,ఇక్కడ జరిగే మంచి కార్యక్రమాలు, నిత్యకైంకర్యాలు గురించి విస్తృత ప్రచారం చేయాలని ఆయన కోరారు.

**సమన్వయలోపం అస్సలు లేదు: ఇఒ శ్యామలరావు**

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పన, మరింతగా మంచి పనులు చేపట్టే విషయంలో టిటిడిలో పాలకమండలిలో చర్చించి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడం తమ బాధ్యత అని టిటిడి ఇఒ శ్యామలరావు తెలిపారు. ఛైర్మన్,ఇఒ మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవని, సమన్వయలోపం అస్సలు లేదన్నారు. గత ఆరునెలల కాలంలో భక్తులకు అన్నప్రసాదాలు, లడ్డూల నాణ్యత మెరుగుపరచడం జరిగిందన్నారు. దళారీ వ్యవస్థను పూర్తిగా అరికట్టగలిగామన్నారు. విజన్ డాక్యుమెంట్ 2047 ప్రకారం మాస్టర్‌ప్లాన్‌ను అమలుచేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన సమయాల్లో వివిధ రంగాలకు చెందిన నిపుణుల నుండి సూచనలు, సహకారం తీసుకోవడం గత కొన్ని సంవత్సరాలుగా వస్తుందన్నారు. భక్తుల తొక్కిసలాట అంశం న్యాయవిచారణ పరిధిలో ఉందని, న్యాయవిచారణలో పూర్తి విషయాలు వెల్లడవుతాయన్నారు.

**భక్తులకు త్వరితగతిన దర్శనం: అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**

శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తుల సంఖ్య రెట్టింపవుతోందని, భక్తుల రద్దీకి తగ్గట్లు ఎక్కువ సమయం వేచిఉండకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించేందుకు చూస్తున్నామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి తెలిపారు. విచక్షణ కోటాను,మానవజోక్యాలను తగ్గించి భక్తులకు త్వరితగతిన దర్శనం చేసేలా సాంకేతికతను వినియోగించుకునేందుకు చూస్తున్నామన్నారు.

వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా అన్ని వర్గాల భక్తులకు భేషుగ్గా ఏర్పాట్లు చేసి సంతోషకరమైన దర్శనాలు చేయించామని వెల్లడించారు. దాతల విభాగాన్ని పూర్తిగా ఆడిట్ చేయించి, అర్హులైన దాతలకు సేవలందేలా, మధ్యవర్తులను పూర్తిగా నిషేధించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు మరింత పారదర్శకంగా వసతి గదులు కేటాయింపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారి వాట్సాప్‌కే పూర్తిసమాచారం, రిజిస్ట్రేషన్ చేసే ఏర్పాట్లు జరుగుతున్నాయని అదనపు ఇఒ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ, విఎస్ఒ అల్లంసురేంద్ర పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట ప్రాంతంలో జోరుగా కోడి పందాలు, జూదాలు

**నిన్న పందెం బరులను ధ్వంసం చేసిన పోలీసులు.. నేడు అడ్రస్‌లేని పోలీస్‌స్పెషల్ టీమ్**



జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రభాతవార్త కోడి పందాలు నిర్వహిస్తున్న దృశ్యం

జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం భోగి పండుగతో పాటు కోడి పందాలు, కాయ్ రాజా కాయ్ జూదాలు జోరుగా ప్రారంభమయ్యాయి. గ్రామాల శివార్లలో పొలాలు, మామిడి తోటల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి బెట్టింగ్స్ బృందాలు విజృంభించాయి. తొలుత పోలీస్ స్పెషల్‌టీమ్ పేరుతో పోలీసులు కఠినవైఖరి అవలంభిస్తూ చదునుచేసి వున్న పందాల శిబిరాలను దున్నించి ధ్వంసం చేశారు. అయితే తెల్లవారే సరికే పందాల శిబిరాలు యధావిధిగా దర్శనమిచ్చాయి. శిబిరాల నిర్వాహకులు భారీ బెట్టింగ్స్‌తో కోడి పుంజుల కాళ్లకు కత్తులు కట్టి పందాలు మొదలుపెట్టారు. పోలీస్‌స్పెషల్ టీమ్ అడ్రస్ లేకుండా పోయింది. కత్తి వేటుకు నేరకొరుగుతున్న పుంజుల రక్తం శిబిరాల్లోని సందర్శకుల కేరింతలకు దారితీస్తూ పందెంలో గెలిచిన వారి ఆనందోత్సాహాలు, ఓడిన వారి మౌన ముద్రలతో వాతావరణమంతా ఉద్వేగభరితంగా మారిపోతున్న దృశ్యాలు కన్పించాయి. ఇదిలాఉంటే ఒకపక్క కోడి పందాలు జరుగుతుండగా మరోపక్క పేకాటలు, మూడుముక్కల జూదాలు, మద్యం అమ్మకాలతో చట్టం అపహాస్యం పాలైంది. జగ్గయ్యపేట పట్టణం, మండలం, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండాల పరిధిల్లోని పలు గ్రామాల్లో పందాల శిబిరాలు కొనసాగుతున్నట్లు సమాచారం. పోలీసు అధికారులు అంతులేకుండా పోయారని, సెల్‌ఫోన్స్‌కుకాల్‌చేసినా అధికారులు స్పందించటంలేదని పలువురు ఆరోపించారు. దీంతో జూదాలను పరోక్షంగా పోలీసుల సహకారం ఉన్నట్లు చెప్పుకుంటున్నారు. జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదిన మూడు రోజులపాటు కోడి పందాలు, రకరకాల జూదాలు, అక్కడే లిక్కర్ అమ్మకాలు కూడా జోరుగా నిర్వహించే దళారులకు ఈదఫా పోలీసులు హడలెత్తిస్తున్నారని తొలుత ప్రజానీకం అభిప్రాయపడేలా పోలీసులు ప్రవర్తించారు. జగ్గయ్యపేట పట్టణంతోపాటు మండలం, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల పరిధుల్లో పలు రియల్ ఎస్టేట్ ప్లాట్లు, పొలాల్లో పందెం బరులు ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో అసాంఘికక్రీడలు కొనసాగుతున్నాయి. సంక్రాంతి, కనుమ పండుగల రెండురోజులు కూడా ఇవి కొనసాగనున్నాయి మరి!

## తెలుగు వాకిళ్లలో భోగి మంటల సందడి

>> యాలను తెలియజేశారు. తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా భావి తరాలకు తెలియజేయడం, వారు పాటించేలా చేయడమే ఆశయంగా వేడుకలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టణం నుంచి పల్లెకు చేరిన వారంతా వేకువజామునే లేచి భోగి మంటలు వేశారు. ఆటపాటలతో సందడి చేశారు. శ్రీసత్య సాయి జిల్లా పెనుకొండలోని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత నివాసం వద్ద ఉదయాన్నే భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ఒంగోలులోని టిడిపి ఆఫీసులో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు భోగి వేడుకల్లో పాల్గొన్నారు. విజయనగరం జిల్లా వ్యాప్తంగా భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడల వేకువ జాము నుంచే భోగి మంటలతో ప్రజలు సందడి చేశారు. గంగిరెద్దులు, హరిదాసులు ఆటపాటలతో అలరించారు. సంక్రాంతి శోభతో తెలుగు ఇళ్ళన్ని వర్ణించలేని ఆనంద ఫలాల రుచులను పండిస్తున్నాయి. భోగభాగ్యాల సంక్రాంతిని ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)కార్యాలయంలో భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భోగిమంటలు వెలిగించి సంబరాల్లో ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట టిడిపి కార్యాలయంలో సోమవారం ఘనంగా భోగి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో పాల్గొని అభిమానులతో కలిసి ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు నృత్యం చేశారు. భోగి పండుగను పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయం ముందు భోగి మంటలు వేశారు. వేకువ జామున ఆలయ మహాద్వారం ముందు అధికారులు,అర్చకులు భోగి మంట వేశారు. శ్రీవారి సేవకులు, భక్తులు గొబ్బీలు పెట్టారు. భోగి పూర్తైన తరువాత శ్రీవారికి ధనుర్మాస కైంకర్యాలు, నిత్య కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి దర్శనానికి భక్తులను అనుమతించారు. శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండలోని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత నివాసం వద్ద ఉదయాన్నే భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ఒంగోలులోని టిడిపి ఆఫీసులో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు భోగి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపారు. విజయనగరం జిల్లా వ్యాప్తంగా భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడల వేకువ జాము నుంచే భోగి మంటలతో ప్రజలు సందడి చేశారు. నెల్లూరు జిల్లాలో భోగి పండుగను వైభవంగా జరుపుకున్నారు. నెల్లూరులో పలు డివిజన్లలో భోగి వేడుకల్లో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పాల్గొన్నారు. కార్యకర్తలతో కలిసి పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి నారాయణ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం కొమరిపాలెంలో స్థానిక కూటమి నాయకుడు ద్వారంపూడి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో భారీ భోగిమంట ఏర్పాటు చేశారు. 20 అడుగుల ఎత్తు, 40 అడుగుల చుట్టూ విస్తీర్ణతతో భోగి మంట కోసం భారీగా దుంగలు ఏర్పాటు చేశారు. అనపర్తి ఎమ్మెల్యే ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి భోగిమంట వెలిగించి వేడుకలను ప్రారంభించారు. సంక్రాంతి శోభతో తెలుగు లోగిళ్లు వెలుగులీనుతున్నాయి. భోగభాగ్యాల సంక్రాంతిని ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు.

**భోగి శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు**

సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరికి భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలతో సమస్యలన్నీ పోయి ప్రజలందరికీ భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. మంత్రి లోకేశ్ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలుపుతూ భోగి మంటలు జీవితాల్లో సరికొత్త కాంతులు తీసుకురావాలి తెలిపారు.

రాష్ట్ర ప్రజలందరికి భోగి పండుగ శుభాకాంక్షలు. పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని తెలుగువారి మక్కువైన పండుగ భోగిపండగని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్‌వేదికగా పోస్టు చేసారు.భోగి ముచ్చట్లు తెలుగువారికే స్వంతమన్నారు.ఈ పండుగ అందరికి భోగభాగ్యాలను ఇవ్వాలని కోరారు.

## మూడోరోజు సాగిన సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,( ఆత్రేయపురం) ప్రభాతవార్త :** సంక్రాంతి పండగను తలపించేలా సంక్రాంతి పండగకు ముందే అంబరాన్ని అంటేలా ఆత్రేయపురంలో నిర్వహించిన సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు మూడవ రోజు రసవత్తరంగా సాగిన ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్,పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, హాజరయ్యారు. సత్యానందరావు, సుబ్రహ్మణ్యం,ఆకుల రామకృష్ణ జెండా ఊపి సెమీ ఫైనల్ డ్రాగన్ పడవ పోటీలను ప్రారంభించారు. ఉత్కంఠ భరితంగా డ్రాగన్ పడవల పోటీలు జరిగిన డ్రాగన్ పడవల పోటీల సెమీ ఫైనల్స్ లో అద్భుతంగా ప్రతిభ కనబరిచి పల్నాడుపేంథర్స్, జంగారెడ్డిగూడెం జెయింట్స్, ఎన్టీఆర్ ఈగిల్స్ ఫైనల్‌కు చేరుకున్నాయి. ఫైనల్ పోటీలలో నువ్వా నేనా అన్నట్టు పోటీలో నిలిచిన జంగారెడ్డిగూడెం, పల్నాడు పెంథర్స్‌లో విజేత ఎవరో తేల్చడం నిర్వాహకులకు కష్టతరం అయ్యింది.ఎమ్మెల్యే సత్యానందరావు సూచనల మేరకు కను రెప్ప పాటు తేడాలో పోటీలో విజేతలుగా నిలిచిన జంగారెడ్డిగూడెం జెయింట్స్, పల్నాడు పెంథర్స్ జట్లను మొదటి విజేతలుగా నిర్వాహకులు ప్రకటించారు.రెండవ స్థానం రద్దు చేయడంతో మూడవ స్థానాన్ని ఎన్టీఆర్ ఈగల్స్ జట్టు కైవసం చేసుకున్నారు.విజేతలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతులమీదుగా రెండు జట్లకు చెరొక లక్ష రూపాయల నగదు బహుమతి, చెరొక ట్రోఫీలను , మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసారు.ఎన్టీఆర్ ఈగిల్స్ జుట్టు తృతీయ స్థానంలో నిలిచి రూ.30 వేలు నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు.

**ముగ్గుల పోటీల విజేతలు**

ఈ సంబరాలలో భాగంగా మొదటి రోజు జరిగిన రంగవల్లుల పోటీలలో రావులపాలెం గ్రామానికి చెందిన జి అమ్మాజీ మొదటి విజేతగా,ఈతకోట గ్రామానికి చెందిన కె సృజన రెండవ విజేతగా,రాజమహేంద్రవరానికి చెందిన టి ఆదిశ్రీ మూడవ విజేతగా నిలిచారు.



సోమవారం ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాసంలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోదీ, చిరంజీవి తదితరులు

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నివాసంలో సంక్రాంతి వేడుకలు

**హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి నివాసంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. దేశ రాజధాని ఢిల్లీలోని కేంద్ర మంత్రి నివాసంలో సోమవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్, మెగాస్టార్ చిరంజీవి, ఎంపిలు డా.లక్ష్మణ్, అనురాగ్ ఠాకూర్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్‌రావు, గోడెం నగేష్, బాలశౌరి, కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, డి.కె.అరుణ సహా పలువురు తెలంగాణ బిజెపి నేతలు సైతం వేడుకలోపాల్గొన్నారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా గవర్నర్ బండారుదత్తాత్రేయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడి, లోకసభ స్పీకర్ ఓం బిర్లా, మెగాస్టార్ చిరంజీవి, పివి సింధు, డా.నాగేశ్వర్‌రావులు జ్యోతినప్రజ్వలన చేశారు.

## భాగస్వామ్యం

>> ఆయా రంగాల్లో అగ్రస్థానాలకు చేరుకున్న వాళ్లు చాలామంది ఉన్నారని, వాళ్లంతా సమాజానికి తమవంతు తిరిగి ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

పి4 విధానంపై ప్రతి ఒక్కరి సలహాలు, అనుభవాలు, ఆలోచనలు, సూచనలను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని చంద్రబాబు చెప్పారు. దీనికోసం ప్రత్యేకంగా ఓ పోర్టల్‌ను తీసుకు వస్తామని, 30 రోజుల పాటు ప్రతి ఒక్కరి ఆలోచనలను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో జీరో పావర్టీని సాధిద్దామని అన్నారు. తెలుగు జాతిని నంబర్ 1 చేసే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని కోరారు.

## చంద్రబాబు బృందం

>> రాజ్ మనీశ్, తాడిపత్రి ఏఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరి, రాజంపేట ఏఎస్పీగా మనోజ్ రామ్నాథ్ హెగ్డే బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేరిట ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. బదిలీ.ఆపై పదోన్నతి పొందిన ఈ ఐదుగురు ఐపీఎస్ లు ప్రస్తుతం గ్రేహౌండ్స్ లో అస్సాల్ట్ కమాండర్లుగా పని చేస్తున్నారు.



సోమవారం జమ్మూ కాశ్మీర్‌లో సోనామార్గ్ టన్నెల్‌ను ప్రారంభించి అందులో పర్యటించిన ప్రధాని మోడీ

## వైభవంగా మహాకుంభ్ ఆరంభం

>> విలువలు సంస్కృతిని గౌరవించే కోట్లాదిమందికి ఈరోజు చాలాప్రత్యేకమైన రోజని ప్రయాగరాజ్‌లో మహాకుంభ్‌మేళా ప్రారంభం అయిందని,విశ్వాసం భక్తి,సాంప్రదాయాల సంగమంతో ఎంతోమందిని ఒకచోటచేర్చిందని అన్నారు. మనదేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఈ వేడుక ప్రతిబింబిస్తుందని పవిత్రస్నానాలు అంచరించి భగవంతుడి ఆశీస్సులు తీసుకునేందుకు లెక్కలేనంతమంది రావడం ఎంతో సంతోషంగా ఉందని మోడీ రాసారు. పదివేల ఎకరాల్లో కుంభ్‌మేళాకు ఏర్పాట్లుజరిగాయని ఏసమయంలో అయినా 50 లక్షలమందినుంచి కోటి మంది ఉండగలిగేలా సౌకర్యాలను కల్పించామని సిఎం యోగి ఆదిత్యనాథ్ ఇప్పటికే వెల్లడించారు. భద్రతకోసం 55 పోలీస్ స్టేషన్లనుప్రభుత్వం ఏర్పాటుచేసింది. 45వేల మంది పోలీసులను మొహరించింది. సాధువులకు సంబంధించిన 13 అఖాడాలు కుంభమేళాలో భాగం కానున్నాయి.

**మహాకుంభ్‌కు యుపి ఆదాయం రూ.2లక్షలకోట్లు!**

ఉత్తరప్రదేశ్‌లోని త్రివేణి సంగమంలో అట్టహాసంగా ప్రారంభం అయిన ప్రపంచ ఆధ్యాత్మిక పండుగలో తొలిరోజే 35 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఈసారి 40 కోట్లమందికిపైగాభక్తులు వస్తారన్న అంచనాలువేసిన ఉత్తరప్రదేశ్ యోగి ప్రభుత్వానికి ఈ పవిత్ర వేడుకలద్వారా సుమారు రెండులక్షలకోట్ల రూపాయలకుపైబడి ఆదాయం వస్తుందని అంచనావేస్తున్నారు. నాలుగువేల హెక్టార్లలో భారీ ఏర్పాట్లుచేసిన యుపి ప్రభుత్వం ఫిబ్రవరి 26వరకూ అనుక్షణం భక్తులకు భద్రతకల్పిస్తోంది. ఏడువేల కోట్ల బడ్జెట్‌తో రూపొందించిన ఈసౌకర్యాల కల్పన ఎంతో ఆసక్తిగా మారింది. యాత్రీకులు సగటున ఒక్కొక్కరు ఐదువేలు ఖర్చుచేసినా 40 కోట్లమందినుంచి రెండులక్షల కోట్ల వరకూ యుపి రాష్ట్రం ఆదాయం రాబడుతుందని అంచనావేస్తున్నారు. ఒక వ్యక్తి సగటు వ్యయం రూ.10వేలవరకూ ఉంటుందని న్యూస్ ఏజెన్సీలు అంచనావేస్తున్నాయి. ఈ పుష్కర రాబడులు జిడిపిలో ఒకటిశాతంకుపైగా పెరుగుదలను నమోదు చేస్తుందని సర్వేలు చెపుతున్నాయి. 2019లో జరిగిన అర్థకకుంభమేళాకు 1.2 లక్షల కోట్లరూపాయలు ఆదాయం వచ్చిందని అధికారులు చెపుతున్నారు. ఆరకోజు 24కోట్లమంది భక్తులు సందర్శించారు. ఈ ఏడాది మహాకుంభమేళాకు 40 కోట్లమంది వస్తారని అంచనా. 144 ఏళ్లకు ఒకసారి వచ్చిన ఈ మహాకుంభ్‌లో పుణ్యస్నానాలకోసం దేశవిదేశాలనుంచి భక్తులు వస్తారు.

## నారావారిపల్లిలో 33 కెవి సెమీ ఇండోర్ సబ్ స్టేషన్

**శిలాఫలకం ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**చంద్రగిరి, జనవరి 13 ప్రభాతవార్త:** తన స్వగ్రామం నారావారిపల్లిలో 33/కెవి సెమీ ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శిలాఫలకం ఆవిష్కరించి శంకు స్థాపన గావించారు. సంక్రాంతి సంబరాలకు విచ్చేసిన ముఖ్యమంత్రి సోమవారం పలు అభివృద్ధి, సామాజిక, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ సూక్ష్మనీటిసాగు పథకం ద్వారా నారావారిపల్లికి చెందిన బలరాం నాయుడు, జ్యోతి ఇద్దరు రైతులకు డ్రిప్ పరికరాలను అందజేశారు. ఆ మేరకు ఏపిఎంఐపి ప్రాజెక్టు ద్వారా అర్హులైన వారికి గుర్తించి అందజేయాలని జిల్లా అధికారి సతీష్‌ను ఆదేశించారు. నారావారిపల్లిలో ప్రతి ఇంటికి సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఏపిఎస్పిడిసిఎల్ సిఎండి సంతోష్ రావును ఆదేశించారు. ఏ.రంగంపేటలోని జడ్పి హైస్కూల్‌ను స్టేట్ ఆఫ్ ఆర్ట్ ద్వారా ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడానికి శ్రీసిటీ సౌజన్యంతో రూ.1.10 కోట్లు వెచ్చించనున్నారు.

ఈనిధులతో పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఐఎఫ్‌పి ప్యానెల్స్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, ఎఐ రోబొటిక్ ల్యాబ్, క్రీడా సామగ్రి మౌళిక సదుపాయాల కల్పనకు శంకు స్థాపన గావించారు. అదేవిధంగా నారావారిపల్లి పరిధిలోని 8 అంగన్వాడి కేంద్రాలలోని కార్యకర్తలకు సామర్థ్య పెంపుల కార్యక్రమాన్ని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, కేర్ అండ్ గ్రో సామాజిక చైతన్య ప్రతినిధుల ద్వారా తిరుపతి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు అమలుకై ముఖ్యమంత్రి సమక్షంలో ఎంఓయు కుదుర్చుకున్నారు. ఇది ఇప్పటికే కుప్పంలో 480 సెంటర్లలో తమ సేవలను నిర్వహిస్తున్నారు.

### వారం - వర్జ్యం

తేది : 15-01-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
విదియ రా.3.24
పుష్యమి ఉ.10.27
వర్జ్యం : రా.11.41-1.20
దు.మ.12.02-12.47
శుభసమయం: ఉ.7.00-7.40,
మ.2.30-3.15
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం:** మంచి చెడులను విశ్లేషించుకొని అడుగులను జాగ్రత్తగా ముందుకు వేస్తారు. శుభవార్తలు.

**వృషభం :** మీ పరోక్షంలో జరుగుతున్న అన్యాయాలు వెలుగు చూస్తాయి. బ్యాంక్ ఋణాలు మంజూరవుతాయి.

**మిథునం:** ముఖ్యపత్రములను పోగొట్టుకొనుట లేక తాత్కాలికముగా కనబడక పోవుట వంటి సమస్యలు ఎదురు అవుతాయి.

**కర్కాటకం :** ఋణాలు ఇవ్వడం, ఋణాలు తీసుకోవడం రెండు కలిసి రావు. అదృష్టాన్ని పెద్దగా నమ్మరు.

**సింహం:** మిత్రుల ద్వారా అందిన విలువైన సమాచారం ఆధారంగా నూతన ప్రణాళికలు ఏర్పరచుకుంటారు.

**కన్య :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ధి పొందుతారు.

**తుల :** వృత్తి వ్యాపారాలు అనుకూలంగా వుంటాయి. ఉద్యోగాలకు పదోన్నతులు లభిస్తాయి.

**వృశ్చికం:** కళలు, రాజకీయం, రంగాలలోని వారికి సన్మాన యోగం. ఆర్థిక ప్రయోజనాలు పొందుతారు.

**ధనుస్సు:** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:** వస్త్ర, వడ్రంగి, ఫాస్ట్‌ఫుడ్ వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** అర్థం లేని రాజకీయాలతో కాలాన్ని వ్యర్థంగా గడుపుతున్న వారిని హెచ్చరిస్తారు.

**మీనం:** బహిరంగ సమావేశాలలో పాల్గొంటారు. బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### వారం - వర్జ్యం

తేది : 14-01-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
కృ.పాడ్యమి రా.3.22
పునర్వసు ఉ.10.16
వర్జ్యం : సా.6.20-7.56
దు.ఉ.9.03-9.48, 2) రా.10.27-11.12
శుభసమయం: ఉ.7.55-9.00,
సా.5.30-6.15
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారికి అనుకూలంగా ఉంటుంది. సంఘ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృషభం :** ఇంటా బయటా ప్రోత్సాహకరమైన పరిస్థితి ఉంటుంది. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** జీవిత భాగస్వామి సహాయ సహకారాలను అందుకుంటారు. ఇంటర్వ్యూలకు హాజరవుతారు.

**కర్కాటకం :** ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. వృత్తిలో అభివృద్ధి సాధిస్తారు.

**సింహం:** మీకు ఇష్టం లేని పనిని ఇతరుల వత్తిడి మేరకు గత్యంతరం లేకచేయవలసి వస్తుంది.

**కన్య :** గ్రంథాలను అధ్యయనం చేస్తారు. రచనా వ్యాసంగాలను సాగిస్తారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**తుల :** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా కాలాన్ని గడపగలుగుతారు. నూతన పరిచయాలు.

**వృశ్చికం:** రచనా ప్రాధాన్యంగా కలిగినటువంటి రంగంలోని వారికి నూతన అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** మంచి చెడులను విడమరచి చెప్పే సన్నిహిత వర్గం అందుబాటులో ఉంటారు.

**మకరం:** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా చెప్పుకోదగిన ఒడిదుడుకులేవీ ఏర్పడవు.

**కుంభం:** తినకపోతే నీరసం, తింటే ఆయాసం అన్న విధంగా ఆరోగ్యం ఇబ్బంది పెడుతుంది.

**మీనం :** మంచి ఫలితాలను సాధించాలంటే, మంచి పరిచయాలు కూడా అవసరమేనని భావిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

14-01Pg3exHMNWJQEPCS.qxd:14-01Pg3exHMNWJQEPCS.qxd 01/01/01 8:49 AM Page 1





## రాష్ట్రస్థాయి ఎడ్ల విజేత ఎస్ఎస్ బ్రదర్స్ జట్టు

**కోవూరు (నెల్లూరు), జనవరి 13, ప్రభాతవార్త:** కోవూరులో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీల్లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అల్లూరుకు చెందిన ఎస్ఎస్ బ్రదర్స్ ఎడ్ల జట్టు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ప్రథమ స్థానం పొందిన ఈ జట్టుకు రూ. 40,000లతో పాటు వెండి కప్పును కూడా అందజేశారు. ద్వితీయ బహుమతిని సాధించిన వరికెడి వినాయక పొట్టేపాలెం ఎడ్ల జట్టుకు రూ25,000లతో పాటు వెండి కప్పును అందజేశారు. తృతీయ బహుమతి 20,000 సాధించిన గంగపట్నం గ్రామానికి చెందిన వాముం దేశ్వర సి పుడ్స్ ఎడ్ల జట్టు, నాల్గవ బహుమతి 15,000 పొందిన పాటూరుకు చెందిన పోలే రమ్మ తల్లి ఎడ్ల జట్టు, ఐదో బహుమతి 10, 000లను రంగ నాయకులపేటకు చెందిన రంగనాథస్వామి ఎడ్ల జట్టు పొందారు.

# శ్రీకాళహస్తిలో సంక్రాంతి సంబరాలు



**శ్రీకాళహస్తి, జనవరి 13 ప్రభాతవార్త:** ప్రతి ఏడాది మొదటగా వచ్చే పండుగల్లో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు ఎంతో ముఖ్యమైనవిగా చెప్పుకోవచ్చును. సంక్రాంతి సంబరాల్లో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని వీధుల్లో జనంతో నిండిపోయింది. ఆదివారం రాత్రి నుంచి నాలుగుమాడవీధుల్లో భోగి వెలిగించారు. కాగా ముత్యాలమ్మగుడి వీధిలోని ముత్యాలమ్మ ఆలయం,ఏడుగంగమ్మల ఆలయం, పెండ్లి మండపం, జెండావీధి మండపం, శ్రీకాళహస్తీశ్వరాలయంలోని కంచుగడప వద్ద భారీ ఎత్తున భోగి మంటలను వేసి చలి కాచుకున్నారు. పట్టణంలోని ప్రధానవీధులను నెహ్రూవీధి, సినిమావీధి, బజారువీధి, నగరివీధులు జనంతోనూ, ద్విచక్రవాహనాలతో నిండిపోయాయి. ఈమార్గంలో ఉన్న బట్టల దుకాణాల్లో ఎటుచూసినా జనం పండగకు కొత్తబట్టలు కొనుగోలు చేస్తు కనిపించారు. మూడు రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ఇక గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన జనంతో వీధులు నిండిపోయాయి. ఆర్‌టిసి బస్టాండువీధుల్లో కూడా జనం కిటకిటలాడారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ఇక్కడ కొత్తశోభను సంతరించుకున్నాయి. గ్రామీలు ఇంటికి కొత్తరంగులు వేయడానికి రంగులను తీసుకువెళ్తున్నారు. ఇక ఆర్టిసి బస్టాండు, బాబుల్లగ్రహారం, కుమారస్వామి తిప్పవీధులు జనంతోనిండిపోయాయి. ఎక్కడ చూసినా ప్రజలు తమ చిన్నారులకు కొత్తబట్టలను కొనుగోలుచేసుకుని కావాల్సిన సామగ్రిని తీసుకుని వెళ్తున్నారు. ఇక మార్కెట్‌వీధిలో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. కూరగాయల వ్యాపారస్తులుసైతం రోడ్లపైనే కూరగాయలను ఉంచి అమ్ముతున్నారు. ఇక బట్టల వ్యాపారాలు సైతం తమ రేట్లను తగ్గించలేదు. ఇక మహిళలు, యువతులు వీరిల దుకాణాల్లో తమకు వచ్చిన వాటిని కొనుగోలు చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో దుకాణాలు కొత్తశోభను సంతరించుకున్నాయి. పండగ అంటే కొత్త బట్టల కొనుగోలుకే ప్రాదాన్యత ఇస్తున్నారు. దాంతో వీధికి నాలుగైదు బట్టల దుకాణాలు వెలుస్తున్నాయి. ఎన్ని దుకాణాలు వెలిసినా రద్దీ మాత్రం తగ్గటం లేదు. ఇక సంక్రాంతి సందర్భంగా చెరుకు గడలు సిద్ధమయ్యాయి. మహిళలు రంగవళ్లులకు రంగులు అద్దడం కోసం రంగులను కొనుగోలు చేయడం కనిపించింది. పెండ్లిమండపం వద్ద ట్రాఫిక్ ఎక్కువ కావడంతో పోలీసులు క్రమబద్ధీకరించారు. ఇక మహిళలు మట్టి గొబ్బెమ్మను కొనటం కనబడింది. ముత్యాలమ్మగుడివీధిలోని కుమ్మర మిట్ట వద్ద మట్టి పేసగులపై గొబ్బెమ్మను తయారుచేసిన విగ్రహాలను పూజలు జరిపి కొనుగోలు చేయటం కనబడింది. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సోమవారం వ్యాపారాలకు వర్షం బ్రేక్ వేసింది. ఆదివారం రాత్రి నుంచి శ్రీకాళహస్తిలో వర్షం కురుస్తూనే ఉంది. సోమవారం వ్యాపారం సమయంలో వర్షం పట్టుకోవటంతో కిరాణ వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు రోజుల పాటు భారీ ఎత్తున బట్టల వ్యాపారాలు సాగాయి.

# తిరుమల సమాచారం

## సంక్రాంతి ఆనందం నింపాలి

**- టిటిడి ఛైర్మన్,ఇఒ,అదనపు ఇఒ శుభాకాంక్షలు**



**తిరుమల,జనవరి 13ప్రభాత వార్తప్రతినిధి:** హిందువుల సంప్రదాయాలకు నిలయమైన తెలుగుపండుగల్లో ఎంతో ప్రాధాన్యత ఉన్న సంక్రాంతి ప్రజలకు ఆనందం నింపాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్య చౌదరి ఆకాంక్షించారు. శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరి ఇళ్లలో ఆనందం నింపాలని, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని కోరారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా భక్తులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తులతో కలసి ఛైర్మన్ భోగిమంటలు



**తిరుమల,జనవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై భక్తులతో కలసి సాంప్రదాయమైన భోగిపండుగను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు జరుపుకున్నారు. సోమవారం వేకువజామున 4గంటలకు తిరుమలలోని ఛైర్మన్ క్యాంపు కార్యాలయం వద్ద భోగిమంటలు వేశారు. శ్రీవారి భక్తులకు, సిబ్బందికి భోగిపండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలతో, సుఖసంతోషాలతో శ్రీవారి భక్తులు, తెలుగుప్రజలు పండుగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ శ్రీవారి ఆశీస్సులు కలగాలని తెలిపారు.

## లడ్డూ వితరణశాల కౌంటర్లో అగ్నిప్రమాదం

**- 47వ కౌంటర్‌లో మంటలు - పరుగులుతీసిన భక్తులు**

**తిరుమల,జనవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం గోవిందనామస్మరణల నడుమ ..భక్తులరద్దీతో కిటకిటలాడే తిరుమలలోని లడ్డూప్రసాద వితరణశాలలో సోమవారం ఉదయం అకస్మాత్తుగా మంటలు లేచాయి. అక్కడ మొదటి అంతస్తులో ఒక్కసారిగా ఏం జరుగుతుందో తెలుసుకోలేని భక్తులు క్యూలైన్ల నుండి పరుగులు తీశారు. ఓ కౌంటర్లో విద్యుత్ వైర్లు షార్టుసర్క్యూట్ జరిగి కంప్యూటర్లకు ఉన్న సిపియు వైర్లు తగలబడటంతో మంటలు పెద్దగా వ్యాప్తి చెందాయి. సోమవారం ఉదయం సామాన్య భక్తులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని లడ్డూప్రసాదాల కోసం వితరణశాలకు చేరుకున్నారు. ఆ సమయంలో మొదటి అంతస్తులోని 47వ నంబర్ కౌంటర్‌లో విద్యుత్‌షార్టుసర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయి. అక్కడే ఉన్న సిపియుకు తగలబడటంతో మంటలు పెద్దగా లేచాయి. దీంతో ఏం జరుగుతుందో తెలియక భక్తులు భయంతో పరుగులు తీశారు. అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక నియంత్రణ పరికరాలతో మంటలు అదుపులోకి పూర్తిగా ఆర్పివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సిబ్బంది అప్రమత్తతో ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. లడ్డూ వితరణశాలలో 60వరకు కౌంటర్లు ఉన్నాయి.

# ఉద్దిపిండి లింగానికి నేతితో అభిషేకం

**శ్రీకాళహస్తి,జనవరి 13 ప్రభాతవార్త** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని జన్మనక్షత్రం సందర్భంగా సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో విశేష పూజలతో స్వామిఅమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది ముక్కోటికి తరువాత 'ఆరుద్రనక్షత్రం' వస్తుంది. ఆరుద్ర సోమవారం రావటంతో భక్తుల తాకిడి అధికంగా ఉన్నా సుదర్శనం,సత్వర దర్శనం కోసం ప్రత్యేంగా ఏర్పాట్లు చేసారు. ఆలయ ఇఒ టి.బాపిరెడ్డి ముందుగానే సమావేశం నిర్వహించి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకున్నారు. దాంతో స్థానికులు సుదర్శనం చేసుకున్నారు. వేకువ జాము నుంచి ఆలయంలో ఉద్దిపిండి లింగానికి జరిపే అభిషేకం తిలకించటానికి స్థానిక భక్తులు బారులు తీరారు. ధనుర్మాసం కావటంతో వేకువ జాము నుంచి స్థానిక మహిళా భక్తులు ఆలయానికి విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఆరుద్ర రావటంతో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆరుద్ర రోజున ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.అరుద్ర అభిషేకం పూజల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఆర్ బి హెచ్ ఎన్ చక్రవర్తి కుటుంబసమేతంగా పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుని జన్మదిన సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు ఏర్పాటు చేసారు. ఈ రోజు మహాశివరాత్రికన్నా ప్రాధాన్యత సంతరించుకుంది. వేకువ జామున స్వామి గర్భాలయంలో ఉద్దిపిండితో అర్చకులు లింగాకారాన్ని తీర్చి దిద్దారు. భక్తిశ్రద్ధలతో ఉద్దిపిండి లింగానికి నేతితో అభిషేకాలు జరిపారు. ఆరుద్ర సందర్భంగా స్వామి అమ్మవార్లకు భక్తుల అభిషేక సేవల్ని రద్దు చేశారు. దేవస్థానమే సేవల్ని నిర్వహించింది. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు సంబరాలు జరుపుకున్నారు. వేకువ జాము 3గంటలకు జే గంట, 3.30గంటలకు మంగళవాయిద్యాలు నిర్వహించారు. 3.45గంటలకు తిరుమంజనం,4గంటలకు గోపూజను నిర్వహించి భక్తులకు సర్వదర్శనానికి అనుమతించారు. 4.30గంటలకు స్వామి గర్భగుడిలో లింగోద్భవ అభిషేకం నిర్వహించారు.ఈ అభిషేకం మహాశివరాత్రి నాడు నిర్వహించే 11వ కాలాభిషేకం దర్శనం కన్నా శ్రేష్టమని ఆర్చకులు తెలిపారు. తరువాత స్వామి గర్భగుడిలో వెలసిన మూలవిరాట్టుకు నైవేద్యదీపారాధనలు జరిపారు. ఇఒ టి.బాపిరెడ్డి సూచనలతో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఏర్పాట్లను డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఒ లోకేష్‌రెడ్డి, సిఎస్‌ఒ ,నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్సెపెక్టర్ సుదర్శనం నాయుడు హరియాదవ్ పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి. శివుడు అభిషేక ప్రియుడు, నాట్యప్రియుడంటారు.అందుకే కైలాసనాధునికి నటరాజు అనే పేరుకూడా ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శివకామి సమేత నటరాజస్వామికి ఆరుద్రనక్షత్రం సందర్భంగా అర్చకులు,సురేష్, సూరి గురుకుల్ సారధ్యంలో షోడషాభిషేకాలు నిర్వహించారు.ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తుండగా ప్రధానార్చకులు కరుణాకరుగురుకుల్,సంబంధం గురుకుల్స్,అచ్చితా గురుకుల్ సహాకరించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠించారు. మొదట పాలాభిషేకం, తరువాత గంధం, పన్నీరు. పెరుగు, టెంకాయనీళ్ళు, పసుపు,విభూది ఇలా 16 రకాల అభిషేకాల్ని సూరి గురకుల్ పర్యవేక్షణలో నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రాల్ని చదువుతూ సంకల్పం చేయగా శనీశ్వరస్వామి ఆలయం ఎదురుగా నటరాజస్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు స్థానిక భక్తులే కాకుండా పొరుగురాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు కూడా పాల్గొన్నారు.

# రాయలసీమ నుండి విశాఖకు రైళ్లు పెంచాలి

**గుంతకల్లు రైల్వే,జనవరి 13,ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో మరో కొత్త రైల్వే జోన్‌గా తాజాగా ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కేంద్రమైన విశాఖపట్నంకు,రాష్ట్రంలోని వివిధ డివిజన్‌ల నుండి ప్రయాణికుల సౌకర్యార్థం మరీ ముఖ్యంగా విశాఖపట్నం నుంచి 786కి.మీల దూరాన ఉన్న రాయలసీమలోని గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రం నుంచి కొత్తగా రైలు సర్వీసులను ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని గుంతకల్లు,గుంటూరు,విజయవాడ డివిజన్‌లతో విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గుంటూరు,విజయవాడ డివిజన్‌ల నుంచి విశాఖకు ఎలాగో తగినన్ని రైళ్ల సౌకర్యం ఉంది. ఎటు తిరిగీ గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రం నుంచే విశాఖపట్నం వెళ్లేందుకు తగినన్ని రైళ్లు లేవు. దీంతో రాబోయే రోజుల్లో తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుంది. వీటిని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ గుంతకల్లు నుంచి విశాఖపట్నంకు డైరెక్ట్ రైలు సర్వీసులను నడపాలని వినియోగదారులు కోరుతున్నారు. కోవిడ్-19మహమ్మారిలో రద్దు చేసిన రాయచూరు-కాకినాడ-రాయచూర్ మధ్య తిరిగిన ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను,బెంగళూరు కంటోన్మెంట్-విజయవాడ-బెంగళూరు కంటోన్మెంట్ మధ్య తిరిగిన పాసింజర్ రైలు సర్వీసులను కూడా విశాఖపట్నం వరకు పొడిగించి పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. దక్షిణ కోస్తా రైల్వే జోనల్ ప్రధాన కేంద్రమైన విశాఖపట్నం నుంచి అత్యంత వెనుకబడిన రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రం నుంచి డివిజనల్,జోనల్ సిబ్బంది,అధికారులు విధినిర్వహణలో భాగంగా నిత్యం డివిజనల్,జోనల్ కేంద్రాలకు రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. ఈ విషయాలన్నింటిని దృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగం జోనల్ కేంద్రమైన విశాఖకు వెళ్లేందుకు తగినన్ని రైళ్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని రాబోయే రోజుల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండ ఇప్పటి నుంచే విశాఖ-గుంతకల్లు-విశాఖల మధ్య రైలు సర్వీసులను నడిపేందుకు ముందస్తు ప్రణాళికలను రూపొందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఘనంగా గోదాదేవి రంగనాథుల కళ్యాణం

**గండేపల్లి జనవరి 13 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం తాళ్లూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలోని గోదాదేవి రంగనాథుల కళ్యాణం అత్యంత ఘనంగా జరిగింది. ధనుర్మాసం నెలరోజుల పాటు తిరుప్పావై నిర్వహించిన అనంతరం స్వామి వారి కళ్యాణం ఆలయ వేద పండితులు పొడుగు ప్రసాదాచార్యులు, భాస్కరాచార్యులు, రమేష్ ఆచార్యులు మంత్రోచ్చారణ లతో ఆలయ కమిటీ చైర్మన్ దాపర్తి సీతారామయ్య, మాజీ సర్పంచ్ పయిణ్ణి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి తాళ్లూరు,మల్లేపల్లి, బొర్రంపాలెం జగ్గంపేట తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పరకామణి పెంచలయ్య దేవుని కానుకలు దండిగా నొక్కేశాడు

**- రూ.46లక్షలు విలువైన కానుకలు పోలీసులు రికవరీ**



**తిరుమల,జనవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో ఆగ్రిబోస్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ 100 గ్రాముల బంగారుబిస్కెట్‌తో విజిలెన్స్‌కు దొరికిన పెంచలయ్య దేవుని కానుకలు దండిగా నొక్కేశాడని పోలీసులు తేల్చారు. భక్తులు హుండీకి సమర్పించిన కానుకల్లో బంగారు. వెండి ఆభరణాలను కూడా గతంలో పలు మార్లు ఇదే తరహాలో చోరీచేసి ఇంటికి చేర్చాడని పోలీసులు నిర్ధారించారు. సోమవారం "వార్త"ప్రధానపత్రికలో వెలువడిన "గోవిందుని కానుకలకే కన్నం వేస్తున్న కంత్రీగాళ్ళు!-ఆధునిక పరకామణి భవనంలోనూ సిబ్బంది చేతివాటం"కథనం పోలీసులను కదిలించింది. టిటిడి విజిలెన్స్ విఐ జి.దామోదర్ ఇచ్చిన ఫిర్యాదుపై తిరుమల 1టౌన్ ఎస్ఐ చలపతి కేసు నమోదు చేశారు. అదుపులోకి తీసుకున్న తిరుపతి కొర్లగుంట మారుతీనగర్‌కు చెందిన వీరిశెట్టి పెంచలయ్య(40)ను పూర్తిస్థాయిలో సమగ్రంగా విచారణ చేశారు. పోలీసుల విచారణలో అతను గతంలో వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి మొక్కుబడుల రూపంలో భక్తులు సమర్పించిన కానుకలను చోరీచేసినట్లు రాబట్టారు. అతని వద్దనుండి 555గ్రామెల బంగారు బిస్కెట్స్, ఆభరణాలు మొత్తం 655గ్రాములు, 157గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీటివిలువ సుమారు 46లక్షలు రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఒక్కరోజులో అతని నుండి భారీ మొత్తంలో దేవుని సొమ్మును రికవరీ చేసిన తిరుమల పోలీసులను ఇన్‌ఛార్జి ఎస్పీ మణికంఠచందోలు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్ అభినందించారు.

## గ్రామాల్లో పోటాపోటీగా భోగిమంటలు

**అంబాజీపేట, జనవరి 13, ప్రభాతవార్త..** యువకుల ఉత్సాహం, పెద్దల సహకారంతో నెల రోజులపాటు సేకరించిన దుంగలను,పాత కలపను ఒకదానిపై ఒకటి ఎత్తుగా పేర్చుకుంటూ రథం ఆకృతిని కలిగిస్తూ ఉన్న భోగి దుంగలను సోమవారం తెలవారుజామున వెలిగించారు. సంప్రదాయ దుస్తులు ధరించిన చిన్నారులు స్వయంగా తయారు చేసుకున్న భోగి పిడకల దండలను మంటలలో వేసి కేరింతలు కొట్టారు. గ్రామాల్లో ఉన్న ప్రతీ వీధిలోనూ భోగి మంటలను వెలిగించారు. మండలంలోని గంగలకుర్రు, జి.అగ్రహారం, కె.పెదపూడి, పుల్లేటికుర్రు, ముక్కామల, వక్కలంక, పసుపల్లి, కముజు వారిలంక, చిరతపూడి, ఇసుకపూడి, మాచవరం, నందంపూడి, తొండవరం, వాకలగరువు, మొసలపల్లి, అంబా జీ ఏటలలో భోగిమంటలను వేసారు. ధనుర్మాసం ముగింపు సందర్భంగా వైష్ణాలయాలతో పాటు, పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక కొర్లపాటివారి పాలెంలో వేంచేసి యున్న శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు పాణంగిపల్లి నరసింహాచార్యులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## స్మార్ట్ మీటర్లు పూర్తిగా రద్దు చేయాలి : సిపిఎం శ్రీనివాసరావు

**విజయవాడ,.జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** స్మార్ట్ మీటర్లు పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.విద్యుత్ బిల్లుల భారాలను వ్యతిరేకిస్తూ భోగి మంటల్లో విద్యుత్ బిల్లుల కాపీలను సీపీఎం నేతలు దగ్ధం చేశారు. కృష్ణలంకలో చేపట్టిన ఆందోళనలో సీపీఎం శ్రీనివాసరావు, బాబూరావు, కాశీనాథ్ పాల్గొన్నారు.ట్రూ అప్ చార్జీలను, పెంచిన కరెంట్ చార్జీలను రద్దు చేయాలని"స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని" అదానితో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతుంది.అడ్డగోలుగా వివిధ రకాల విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ట్రూ ఆఫ్ చార్జీలను 2022, 23, 24 సంవత్సరాలకు సంబంధించి అదనపు భారాన్ని బిల్లులకు జమ చేయడం సరైనది కాదని మండిపడ్డారు. దీంతో సామాన్యుడు బిల్లులు కట్టలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమన్న చెప్పిన చంద్రబాబు నేడు చేస్తున్న పని ఏంటని ప్రశ్నించారు.

అదేవిధంగా ఆదానితో ఒప్పందం పెట్టుకుని ఒక వైపున రైతులకు వివిధ వ్యాపార సంస్థలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేస్తుండటం తప్పు పట్టారు. విద్యుత్ భారాలతో రైతులపై మరింత భారం పడుతుందని అన్నారు. ఇటువంటి విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ.. విద్యుత్ బిల్లుల భారాలకు వ్యతిరేకంగా భోగి మంటల్లో బిల్లులను దహనం చేశామని చెప్పారు.ప్రజలే స్వచ్ఛందంగా ఈ నిరసనలో పాల్గొన్నారని అన్నారు. విద్యుత్ భారాలు ప్రజలపై లేకుండా చూడాలని కోరారు. డిస్కంలు అప్పులపాలు అయితే ప్రజల నుంచి వసూళ్లు చేస్తారా అని ప్రశ్నించారు. ఈ సంక్రాంతి పండుగకు ప్రజలకు కనీసం నిత్యావసర వస్తువులు ఇవ్వలేదని చెప్పారు. పి4 అంటే ప్రజల ఆస్తులను ప్రైవేటు పరం చేయడమేనని ఆరోపించారు. రాష్ట్రాన్ని సంపన్నం చేయడంకాదన్నారు. సంపన్నులకు దోచి పెట్టడమే చంద్రబాబు విధానమా అని నిలదీశారు. అనిల్ అంబానీ దివాళా తీసిన పారిశ్రామిక వేత్త అని చెప్పారు. అటువంటి వారితో పెట్టుబడులు ఎలా పెట్టిస్తారని అన్నారు.ప్రభుత్వం ప్రోత్సహకాలు ఇస్తే మళ్లీ దోపిడీనే అని చెప్పారు.

చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

## ఆనంద తీర్థాచార్యులు ప్రసంగ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సత్యానందరావు

**కోనసీమ బ్యూరో, (ఆలమూరు )ప్రభాతవార్త** ఆలమూరు గ్రామంలో వేంచేసి ఉన్న అయ్యప్ప స్వామి వారి ఆలయం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానముల దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి శ్రీ మాన్ పగడాల ఆనంద తీర్థాచార్యుల వారి ప్రసంగ కార్యక్రమానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామివారి సేవలో పునీతుల వుతున్న తీర్థానందాచార్యులు అదృష్టవంతులని అన్నారు.వారి ప్రసంగాలను, సేవలను ప్రజలందరికీ చేరువవుతాయని తెలిపారు.ఈ సందర్భంగా సత్యానందరావు తీర్థాచార్యుల వారిని దుశ్శాలువాలు, సత్కరించారు. ఈ కార్యక్రమంలో వంటిపల్లి సతీష్, ఇదాల నల్లబాబు, వంటిపల్లి పాపారావు, సాలి సత్య నారాయణ,కేతా రాంబాబు,వెర్రియ్యా మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ఉద్యోగులకు ఉద్వాసన జీతాలకు లేని డబ్బులు విఆర్ఎస్‌కు ఎక్కడివి?

**ఉద్యోగ సంఘాల నిరసన**

**విశాఖపట్నం,జనవరి 13, ప్రభాతవార్త:** దేశంలోనే అత్యుత్తమ కర్మాగారాలలో విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రథమంగా చెప్పుకోవచ్చు. విశాఖ స్టీల్ కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక స్థానం ఉంది. ఈ స్టీల్ ప్లాంట్ ని ఒకప్పుడు వ్యూహాత్మక ఉక్కు కర్మాగారం అని పిలిచేవారు. అదే ఇప్పుడు ఏదో ఒక వ్యూహంతో ఈ కర్మాగారాన్ని వదిలించుకోవాలని చూస్తోంది కేంద్ర ప్రభుత్వం. వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా లక్షలాదిమంది జీవితాల్లో వెలుగు నింపింది విశాఖ స్టీల్. అలాంటి ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ పెద్దలు చీకట్లోకి నెట్టుతున్నారు. ఈ కర్మాగారాన్ని సమస్యల్లోకి నెడుతూ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. బిజెపి ప్రభుత్వాల పాలన సాగినప్పుడల్లా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసిన దాఖలాల అనేకం ఉన్నాయి. వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరానికి బీజం పడిందన్న ఆరోపణలు లేకపోలేదు. అప్పటినుంచి అంచలంచలుగా ఈ కర్మాగారాన్ని వదిలించుకునేందుకు పావులు కదుపుతూనే ఉన్నారు. స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతుల్లో ఇంకా ఎనిమిది వేల మందికి ఉద్యోగాలు రానేలేదు. గత కొంతకాలంగా స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు యాజమాన్యం మూడు నుంచి నాలుగు నెలల జీతాలు బకాయి పెడుతూనే ఉంది. అన్ని ప్రత్యే కతలే... అ ం ఖ ౨ ా అవస్థలే!దేశంలోనే ఇంత గొప్ప స్టీల్ ప్లాంట్ మరొకటి లేదు. సేలం, భద్రావతి వంటి స్టీల్ ప్లాంట్లు ఏర్పడిన తర్వాత ఆయా ప్రాంతాల్లో నగరాలు ఏర్పడ్డాయి. కానీ విశాఖ స్టీల్ ప్లాంట్ విశాఖ నగరంలోని పురుడు పోసుకుంది. అన్నిటికి మించి దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ కూడా ఇదే. ఈ స్టీల్ ప్లాంట్ కోసం అప్పట్లో 22 వేల ఎకరాలు భూమిని సేకరించారు. స్టీల్ ప్లాంట్ అవసరాల కోసం వినియోగించుకున్న భూమి పోగా, ఇప్పటికీ ఎనిమిది వేల ఎకరాలు ఖాళీగా స్టీల్ ప్లాంట్ ఆధీనంలోనే ఉంది. దీని విలువ లక్షల కోట్ల రూపాయలు పలుకుతుంది. దీంతో పారిశ్రామిక దిగజాలు స్టీల్ ప్లాంట్ ను స్వాధీనం చేసుకుని తద్వారా అత్యంత విలువైన ఈ భూమిని చేతికించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఆవిర్భావానికి అప్పట్లో 5 వేల కోట్ల రూపాయలు మాత్రమే పెట్టుబడి పెట్టారు. తొలత 3. 2 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తిని ప్రారంభించి దానిని 7. 2 మిలియన్ టన్నులకు తీసుకువెళ్లారు. దేశంలోనే నాణ్యమైన స్టీలు ఉత్పత్తి చేస్తున్న కర్మాగారం విశాఖ స్టీల్ ప్లాంట్ మాత్రమే.

# బలీయమైన ఆర్థిక వ్యవస్థగా కోడి పందెలు, రూ.వేల కోట్ల లావాదేవీలు

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సంక్రాంతి కోడి పందాలు జోరందుకున్నాయి.సంక్రాంతి పండుగకు ఏపీలో కోడి పందాల నేపథ్యంలో రూ. వేల కోట్లు చేతులు మారుతున్నాయి.ఇది అతిశయోక్తి అన్పించినా.జరుగుతున్న చరిత్ర ఇదే! పండుగా సరదా సాగే ఈ పోటీలు ఇప్పుడు జూదం తరహాలో మారాయి.కోస్తాంధ్ర, పల్నాడు,ఉమ్మడి కృష్ణా జిల్లాలో కోడి పందెల సాగిపోతున్నాయి.దీనికి తోడు బరులకు దగ్గరల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక టెంట్లులో పేకాట, కాసినోలు సాగిపోతున్నాయి.పోలీసులు నామ మాత్రపు దాడులు జరిపి, చేతులు దులపుకునే పరిస్దితి.కోర్టు ఉత్తర్వుల అమలుకు రాజకీయ నాయకులే అడ్డంకి,ఆయా ఊళ్ళలో రాజకీయపక్షాల నాయకులు బరులను మీకిన్ని,మాకిన్ని అని పంచుకుని మరి పందెలు నిర్వహిస్తున్నారు.సంక్రాంతి పండుగ సందడి చూడాలంటే ఆంధ్రప్రదేశ్ లోని గ్రామాలకు వెళ్లాల్సిందే. మూడు రోజుల పండుగకు మోడుబారిన పల్లెలు కళకళలాడుతాయి. ప్రతి ఊరు సంబురంతో నిండుతుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోని కోస్తాంధ్ర ప్రాంతం కోలాహలంగా ఉంటుంది. పండుగకు రెండు వారాల ముందు నుంచే సందడి నెలకొనగా ఇక పండుగ మూడు రోజులు అంబరాన్నంటేలా ఒక జాతర మాదిరి ప్రతి ఊరు ఉంటుంది. వలస వెళ్లిన ప్రతి మనిషి ఈ పండుగకు సొంతూరు వస్తుంటారు. ఈ పండుగ సమయంలో ప్రత్యేక ఆకర్షణ కోళ్ల పందాలు. సంక్రాంతి అంటేనే కోళ్ల పందాలు అనే మాదిరిగా మారిపోయింది. చిన్నాపెద్దా ఎవరైనా ఈ కోడిపందాలు తెగ ఎంజాయ్ చేస్తారు. ఇక ఈ పందాలతో పాటు కాయ్ రాజా కాయ్, పేకాట తదితర ఆటలు ప్రత్యక్షమవుతాయి. ఇక మద్యం అయితే ఏరులై పారుతుంది. మాంసం అయితే టన్నులు టన్నులు అమ్ముడవుతుంది.

మహిళలు రంగవల్లులు, పిండివంటలు, ఆటాపాటలతో సందడి చేస్తుంటారు. ఇలా ఎటు చూసినా సంక్రాంతి పండుగతో ఆంధ్రప్రదేశ్ కు ప్రాణం తీసుకువస్తుంది. ఈ పండుగతో ఏపీ ఆర్థిక వ్యవస్థకు ఊపిరి అందుతుంది. కోడి పందెలు భయంకరమైన వ్యసనం కోళ్ళు బరిలోకి దిగగానే పందెం రాయుళ్లంతా ఇహం మరచి,.పందెం కాస్తారు. ఆస్తులు పోతున్నా లెక్కలు చేయరు. ఈ పందాలు కూడా వేల నుంచి మొదలై.. లక్షల దాకా వెళ్లిపోతుంది. పందెంలో ఓడితే పోయేది కోడి మాత్రమే కాదు.. పరువు కూడా! అందుకోసమే.. పుంజుని బరిలో దించాక పందెంరాయుళ్ల వెనకా ముందు ఏమీ చూసుకోరు. డబ్బులు తీస్తూనే ఉంటారు. అవసరమైతే ఆస్తి పత్రాలు కూడా పందెంలో పెట్టేస్తారు. అందుకోసమే.. ఇన్ని వేల కోట్లు చేతులు మారతాయి. ఇదంతా.. భారీ మొత్తాల్లో ఉండే వ్యవహారం కావడంతో.. ఆన్ లైన్ పేమెంట్లు కూడా అదే స్థాయిలో జరుగుతాయి. పండగ అయిపోయిన తర్వాత కానీ తెలియదు.. ఎంత వచ్చింది? ఎంత పోయింది? అనేది! సంక్రాంతి అయిపోయిన 3 రోజుల తర్వాత దిగుతుంది కోళ్ల పందాల మత్తు. ఈ పండుగకు అన్నీ కలిపి రూ.3 వేల కోట్ల నుంచి రూ.5 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని చెప్పవచ్చు. ఈ ఆదాయంలో ప్రధాన భాగం కోడిపందాలతో పాటు మద్యం విక్రయాలు సింహభాగం ఉంటాయి. కోళ్లపందాల్లో కోట్లు కోట్లు ఏపీలోని రాయలసీమ మినహా మిగతా కోస్తాంధ్ర ప్రాంతంలో సంక్రాంతి పండుగ ఆనందోత్సాహాల మధ్య జరుగుతుంది.

సంక్రాంతి పండుగకు కోడిపందాల సందడి ఏ రేంజిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా, ఉభయగోదావరి, కోనసీమ, కాకినాడ, కృష్ణా జిల్లా ప్రాంతాల్లో కోడిపందాల బరుల్లో కోట్లాది రూపాయలు చేతులు మారతాయన్నది అందరికీ తెలిసిందే. దాదాపు అన్ని చోట్ల కోడిపుంజులకు కత్తులు కట్టి పందాలు వేస్తుంటారు. కొన్ని చోట్ల డింకీ పందాలు (కత్తులు లేకుండా) నిర్వహిస్తున్నారు. కాకినాడ జిల్లా కరప మండలంలోనూ భారీ ఎత్తున కోడిపందాల బరులు ఏర్పాటు చేశారు. ఓ కోడిపందెం బరిలో నిర్వాహకులు బంపర్ ఆఫర్ ప్రకటించారు.

నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.

-తిరుక్కురళ్

# కార్చిచ్చు సెగ!

సిటీ ఆఫ్ ఏంజెల్స్’ గా పిలువబడే లాస్ ఏంజెల్స్ ను ఉన్నట్టుండి కార్చిచ్చు మేఘాలు కమ్మేసాయి. జనానికి ఊపిరి పీల్చుకోలేని పరిస్థితి 16 మందిని పొట్టనపెట్టుకుంది. ఈటన్, పాలిషేడ్స్ వైల్డ్ ఫైర్ సృష్టించిన విధ్వంసం ఇంతా అంతా కాదు. ఇప్పట్లో కోలుకునేదీ లేదు. పాలిషేడ్స్ దావాగ్నికి 23,707 ఎకరాలు, ఈటన్ కార్చిచ్చుకు 14,117 ఎకరాలో అటవీ ప్రాంతం భస్మీ పటలమైపోయింది. ‘శాంటా ఆనా’ గాలులే ఈ దావానలానికి కారణం. విచిత్రమేమిటంటే అమెరికా చరిత్రలోనే అత్యంత ఘోర ప్రకృతి ఉత్పాతంగా, ప్రకృతి భీభత్సాల వల్ల ఆ ఆ ప్రాంతం ఏ మేరకు విధ్వంసమోతుందో ఓ నిదర్శనంగా భావించబడుతోంది. అయితే ఈ విధ్వంసం ఇంకా మరికొన్ని రోజులు రావణ కాష్టంలా కాలుతూనే ఉంటుందని, మరోసారి ఇవే విషపు గాలులు వీస్తాయన్న భయాందోళనలు ప్రజల్లో లేకపోలేదు. అమెరికా సంయుక్త రాష్ట్రాలకు కార్చిచ్చులు కొత్తేమీ కాదు. అయినా నిన్న మొన్నటి లాస్ ఏంజిల్స్ కార్చిచ్చు అమెరికాలోని అత్యంత ఖరీదైన ప్రకృతి వైపరీత్యాలలో ఒకటిగా మారింది. ఇదే శాంటి మోనికా, మాలిబు ప్రాంతాలను చుట్టుముట్టి అత్యంత సంపన్న ప్రాంతాలను తనలో ఇముడ్చుకున్న దావాగ్ని వలన 2 మిలియన్ డాలర్లకు పై విలువుండే గృహాలను దగ్ధం చేసింది. ఆక్యూ వెదర్ సంస్థ అంచనాల మేరకు సుమారు 52 బిలియన్ డాలర్ల నుండి 57 బిలియన్ డాలర్ల మధ్య ఆస్తి నష్టం సంభవించినట్లు అంచనా వేసింది. తుఫాను, మంటలు వెరసి ఈ నష్టాన్ని మరింతగా పెంచేసాయి. నేషనల్ ఓషీ యానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ ఆధారంగా 2005లో కత్రినా తుఫాను అత్యంత ఖరీదైన ప్రకృతి బీభత్సంగా భావిస్తే (200 మిలియన్ డాలర్ల నష్టం) 2018లో కాలిఫోర్నియాలో క్యాంప్‌ఫైర్ 30 బిలియన్ డాలర్ల మేరకు నష్టం కలిగించిందని అంచనా. లాస్ ఏంజిల్స్ కార్చిచ్చులో విషపూరిత పొగ మంటలు ఎగయగా అక్కడ నివాసితులను దీర్ఘవ్యాధులకు, ఆరోగ్య సమస్యలకు గురి చేసే అవకాశం కొద్ది ప్రాంతీయ పర్యాటక పరిశ్రమకు చెప్పుకోదగిన లెక్కలు నష్టం చేకూర్చగలదు. రానున్న కాలంలో అసలు సిసలు లెక్కలు పెరిగితే ఆర్థికనష్టం మరింత చేకూరే అవకాశం లేకపోలేదు. 10 వేలకి పైగా గృహ, గృహేతర నిర్మాణాలు ధ్వంసమయ్యాయని ప్రాథమిక అంచనా. కొందరు నివాసాలు వదలి వెళ్లిపోగా, ఎగసిన మంటలకు వ్యాపార సంస్థలు, నివాసాలు బుగ్గిపాలయ్యాయి. గంటకు 70 మైళ్ల వేగంతో గాలులు వీచాయి. వేలాది ఎకరాల్లో అడవులు బూడిదయ్యాయి. 27 వేల ఎకరాల్లో విస్తరించిన అగ్నికీలలు కారణంగా విశేష నష్టం వాటిల్లింది. 4లక్షల మంది తరలింపు, 4 లక్షల కోట్ల ఆస్తి నష్టం. ఈ సారి కార్చిచ్చు వలన ఎంతో విలువైన ఆస్తినష్టమైంది. మొత్తం ఏడుచోట్ల కార్చిచ్చులు వ్యాపించాయి. తొలుత రునియన్ కానియన్ వద్ద మంటలు దావానంలా వ్యాపించాయి. దాంతో హాలీవుడ్ ప్రాంతమంతా జనంతో కిక్కిరిసి పోయింది. జనం పరుగులు తీసారు. ఎన్నడూ లేని విషాదభరితంగా ఈ కార్చిచ్చును చూపరులు అభివర్ణిస్తున్నారు. ఒక్కపక్క మంటలనార్పేందుకు ప్రయత్నిస్తున్న హెలికాప్టర్లు, మరోపక్క బాధితుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హోరెత్తి పోయింది. పాలిసేడ్స్, ఈటాన్ వద్ద భారీ మంటలు ఎగసి పడ్డాయి. హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ సమీపంలో కూడా అదే పరిస్థితి. ఐతే అగ్ని కీలల్ని అదుపు చేయలేపోయామని ఫైర్‌చీఫ్ క్రిస్టన్ క్రౌలీ నిజాయితీగా ఒప్పేసుకున్నారు. ఈ కార్చిచ్చు ఎంతో మంది హాలీవుడ్ ప్రముఖులను నిలువ నీడలేకుండాచేయడం విశేషం. రియాల్టీసార్ పారిస్ హిల్టన్ ఇల్లు నామ రూపాల్లేకుండా దగ్ధమైంది. మరి కొంతమంది నటులు తమ ఆస్థులు కోల్పోయామని వాపోయారు. పాలిసాడ్స్ లో దివంగత విల్ రోజరెస్ ఇల్లు, హాలీవుడ్ హిల్స్‌లో రన్‌యాన్ కెనాన్‌లో కార్చిచ్చు వలన వందలాది ఎకరాల్లో గృహాలు కాలిపోయాయి. హావిచ్‌లో అమెరికా అధ్యక్షుడు బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్ విలాసవంతమైన ఇల్లుకూడా దగ్ధమైంది. ఎన్నో చారిత్రక నిర్మాణాలు శిథిలమైపోయాయి. ఈసారి హాలీవుడ్ ప్రాంతాలు, ప్రముఖుల గృహాలు కూడా కార్చిచ్చులో తగలబడిపోయాయి. 1976 ప్రాంతాలలో విడుదలైన క్యారీ తదితర సినిమాల్లో కనిపించిన పాలిసాడ్స్ చార్టర్ హైస్కూలు వంటి ఎన్నో కళాత్మక, చారిత్రక భవనాలు భస్మీపటలమయ్యాయి. ఇంకా కార్చిచ్చు ఇప్పట్లో ఉపశమించేటట్లు లేదు. ఈ లోగా ఇంకెన్ని హాలీవుడ్ ఐకానిక్ కట్టడాలకు ముప్పుఏర్పడుతుందని చెప్పలేం. ఈ నేపథ్యంలోనే ఏటా జరిగే ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం జరిగే డాల్బిదియేటర్‌కు కూడా ముప్పు తప్పదనే ఉద్దేశ్యంతో ఆ అవార్డులను వాయిదా వేశారు. సంపన్నులు సెలబ్రిటీలు అధికంగా నివసించే లారెల్ కాన్యన్ బైలే వార్డ్, ముల్హోలాండ్ పైకలోని నివాసాలను కూడా ఖాళీ చేయించారు. వాతావరణాన్ని కలుషితం చేసిన కార్చిచ్చు పర్యవసానంగా ప్రజలకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని దాని వలన ఈ ప్రాంత వాసులను వైద్యులు హెచ్చరించారు. ఈ కార్చిచ్చులు దావానలంలా వ్యాపించి లాస్ ఏంజిల్స్ లోని పలు ప్రాంతాల రూపు రేఖల్ని మార్చేస్తాయన్న అనుమానంతో ఎన్నో భీమా సంస్థలు ఆ ప్రాంత ఆస్తులపై భీమా ఇవ్వడం కొన్ని మాసాలుగా ఆపేసాయి. అంటే కార్చిచ్చుల రాకపోకల విషయమై అంచనా వేసి, తెలిపే వాతావరణ హెచ్చరికలు తెలిపే వ్యవస్థలున్న అమెరికా మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటే దావాగ్ని జ్వాలల్ని నిరోధించలేకపోయినా ప్రమాద తీవ్రత నుండి జననష్టం లేకుండా కాపాడగలిగేదేమో!

చదువు డబ్బు లాంటిది. ఎంత సంపాదించినా అంతకంటే ఎక్కువ సంపాదించడానికి మనస్సు ఉబలాటపడాలి.



జోసెఫ్ బిల్లింగ్స్

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరకపడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# రైతు శ్రేయస్సుతో జాతి ప్రగతి

**ప్రభుత్వపరంగా సమర్థవంతమైన నీటిపారుదల పద్ధతులు, వర్షపునీటి సంరక్షణను అమలు చేయాలి. తీవ్రమైన వాతావరణ సంఘటనల కోసం ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను అందుబాటులోకి తేవాలి. ఆహారోత్పత్తిని పెంచేందుకు ఎప్పటికప్పుడు నిర్ణయించే ఆహార ధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహేతుకమైన ఆదాయాన్ని పొందేలా చూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటు చేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లు చేయాలి. ఆర్థిక సహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అంది పుచ్చుకోడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి.**

డి జె మోహన రావు

ఈ మధ్యలో టమాటా రేటును చూస్తూ ఉన్నాం. కిలో నాలుగు రూపాయలు పలుకుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఈ పంటను సాగుచేసిన రైతన్నకు ఏంటి లాభం? కనీసం పెట్టుబడి కూడా రాని స్థితి. ఇది ఒక ఉదాహరణ మాత్రమే ! దీనికి కారణం ఏమిటి ? కర్ణుడు చావుకు కోటి కారణాలు ఉన్నట్లు వ్యవసాయం లాభసాటి కాకపోడానికి అనేక కారణాలు ఉన్నాయి. రైతే దేశానికి వెన్నెముక అనేది కేవలం కాగితాలకే పరిమితమైంది. వాస్తవానికి ఎక్కువ పెట్టుబడి తక్కువ లాభాలుఆర్జిస్తున్న రంగం ఏదయినా ఉందంటే అది వ్యవసాయ రంగం మాత్రమే ! రైతు శ్రేయస్సే జాతి శ్రేయస్సు. కారణం మనకు ఎంత సంపదున్నా మన కడుపు నింపేది రైతు మాత్రమే! వ్యవసాయం ఒక ప్రొఫెషన్ అవ్వాలి. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయయోగ్యమైన భూమిని కలిగి ఉన్న మన దేశం ఆర్థిక వ్యవస్థలో ముఖ్యపాత్ర పోషిస్తూ ప్రజల ఆహార వసరాలు తీర్చే వ్యవసాయం గ్రామీణ ప్రజానీకానికి వెన్నెముక. దేశ మొత్తం భూభాగంలో వ్యవసాయ అవసరాల కోసం దాదాపు 60శాతం భూభాగం వినియోగించ బడుతున్నది. ఉపాధి, ఉత్పత్తి పరంగా ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైనది. యాభై యెనిమిది శాతానికి పైగా గ్రామీణ కుటుంబాలకు వ్యవసాయమే ఆధారం. గ్రామాలలోనే నివసిస్తున్న 72.8శాతం మంది జనాభాలో ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ యాభై శాతానికి పైగా ప్రజలకు జీవనోపాధిని అందిస్తుంది. మొత్తం శ్రామిక శక్తిలో యాభైయెనిమిది శాతం ఈ రంగంలోనే ఉన్నారు. దేశ జిడిపిలో వ్యవసాయ వాటా సుమారు పద్దెనిమిది శాతం. ఆహార పరిశ్రమల ముడిపదార్థాలు వ్యవసాయం నుండే లభిస్తున్నాయి. అధిక జనాభాతో అభివృద్ధి చెందుతున్న దేశంలో ప్రజల ఆహార భద్రతను నిర్ధారించడంలోను, పరిశ్రమలు సేవారంగాల వృద్ధికి వ్యవసాయం ఎంతగానో దోహదపడుతుంది. గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి, జీవవైవిధ్యాన్ని రక్షించడానికి వ్యవసాయం సహాయపడుతుంది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన వ్యవసాయరంగానికి రైతన్నే కీలకం. వ్యవసాయం పర్యావరణ, ఆర్థిక, సంస్థాగత, సాంకేతికతపరంగాఎన్నో ఆటుపోట్లకు గురవుతున్నది. రైతులు వ్యవసాయంలో ఉత్పాదకత, లాభదాయక జీవననాణ్యతకు ఆటంకం కలిగించే అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. విత్తు నుండి కోత వరకూ రోజూ రైతుకు ఒత్తిడే. తరతరాలుగా కుటుంబ సభ్యుల మధ్య జరిగిన భూవిభజన వలన, జనాభా ఒత్తిడి కారణంగా, చిన్న రైతులు అప్పులు తీర్చుకోవడానికి తమ భూమిలో కొంత భాగాన్ని అమ్ముకోవడం వలన సాగుభూమి చిన్నాభిన్నంగా చిన్న కమతాలుగా మారిపోతున్న మూలాన నీటిపారుదలకు, యాంత్రీకరణకు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలింబించడానికి ఆటంకం కలుగుతుంది. ఇది పంటల ఉత్పాదకతను తగ్గిస్తుంది. భూమి పరిమాణంచాలా తక్కువగా ఉన్నప్పుడు సాగు ఆర్థికంగా ఉండదు. నాణ్యమైన విత్తనాల కొరత పెద్ద సమస్యగా మారింది. కొంత వ్యాపారులు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారు. తక్కువ ధరకి వస్తున్నాయనో లేదా అరువుగా ఇస్తున్నారనో, అవగాహనా లోపంతోనో చాలామంది రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. ఎరువులు, పురుగుమందులు విషయంలో కూడా ఇంతే ! నాణ్యమైన ఎరువులు లేక నేల నిస్సారమై పంట ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపి దిగుబడి తగ్గి వ్యవసాయ ఉత్పాదకత తగ్గుతుంది. ఇలానే జరగడం వలన సరైన పంట ఉత్పత్తి కాక రైతులు ఉసూరుమంటున్నారు. నాణ్యమైన పంటలకు సరైన సమయంలో



సరైన అవకాశాలు మొత్తంలో నీరు ఉండాలి. దేశంలో ఎక్కువ శాతం వ్యవసాయం వర్షాధారంపైనే ఆధారపడి వుంది. దేశంలోని 14.1కోట్ల హెక్టార్లస్థూల విత్తన విస్తీర్ణంలో 52శాతం అంటే దాదాపు 7.3కోట్ల హెక్టార్లు నీటిపారుదల సౌకర్యాన్ని కలిగి ఉందని నీతిఆయోగ్ డేటా తెలుపుతుంది. అరవై ఐదు శాతం వ్యవసాయం ఋతుపవన వర్షపాతంపై ఆధారపడిఉంది. మొత్తం నీటిపారుదల ప్రాంతంలో 40 శాతం కాలువల మీద, మిగిలినది భూగర్భ జలాల మీద ఆధారపడి ఉంది. ఋతుపవనాలలో ఏమాత్రం తేడా వచ్చినా సరైన సమయంలో వర్షం పడకపోతే కాలువల మీద ఆధారపడిన ప్రాంతంలో కూడా పంటలు పండవు. ఇక కాలువేతర ప్రాంతాలలో కేవలం భూగర్భజలాలే ఆధారం. సాగునీరుగా భూగర్భజలాలను అధికంగా వాడడం వల్ల తాజా భూగర్భజల స్థాయిలు క్షీణించాయి. అతివృష్టి, అనావృష్టి, పంట ఉత్పత్తిపై ప్రభావం చూపుతాయి. ఫలితంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి ఏటా అస్థిరత్వానికి గురవుతోంది. భూ వనరులపై అధిక జనాభా ఒత్తిడి కారణంగా వర్షాధార ప్రాంతాలు, ముఖ్యంగా పొడి భూములు తక్కువ దిగుబడిని ఎదుర్కొంటున్నాయి. వరి, గోధుమలు, పత్తి, నూనె గింజలతోసహా భారతీయ పంటల దిగుబడులు అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. హరిత విప్లవం, అస్తవ్యస్త నీటిపారుదల వ్యవసాయ పద్ధతులు భూమి క్షీణతకు దారితీశాయి. మానవ కార్యకలాపాల వల్ల వర్షాధార ప్రాంతాలు కూడా నేల కోతను క్షీణతను ఎదుర్కొంటుంది. ఒకే పంటను పదే పదే సాగుచేయడం వల్ల నేల పోషకాలును కోల్పోయి నిస్సారంగా మారింది. ఎరువులు, పురుగుమందులు, విత్తనాల ధరతో పాటుగా లేబర్ ఛార్జీలు కూడా పెరుగుతున్నాయి. పంట పెట్టుబడికి రైతులు అధికవడ్డీకి రుణాలు వాడుతున్నారు. పంట నష్టపోవడం, పంటలకు గిట్టుబాటుధర లేకపోవడం, అధికఖర్చులు వలన సగానికి పైగా వ్యవసాయ కుటుంబాలు అప్పులపాలవుతున్నారు. చాలామంది అనధికారిక వనరుల నుండి రుణాలు పొందుతున్నారు. వాణిజ్యపంటలు సాగుచేసే రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. కరువు, పంట నష్టాలు వలన అప్పుల ఊబిలో కూరుకుపోయి ఒక్కోసారి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అసమర్థమైన వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలు ధరల అస్థిరతకు దారితీస్తాయి. సరైన నిల్వ, రవాణా సౌకర్యాలు లేకపోవడం వలన రైతులు వెంటనే తక్కువధరకే ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. ఇదిపంట అనంతర నష్టాలను మరింత పెంచుతుంది. వీరు పండించే పంటలను విక్రయించడానికి ఇప్పటికీ దళారులపైనే ఆధారపడుతున్నారు. దళారులు రైతులను మోసం చేస్తున్నారు. నేరుగా మార్కెటింగ్ విధానం లేకపోవడంవలన వచ్చే ఆదాయంలో కొంతభాగం మధ్యవర్తుల పాలవుతున్నది. ప్రస్తుతం ఉన్న పంటల విధానం కొన్ని ప్రధాన పంటల వైపు మాత్రమే మొగ్గుచూపే విధంగా ఉన్నాయి. పంటలలో వైవిధ్యం లేకపోవడం వల్ల వ్యవసాయ రంగం తెగుళ్లు, వ్యాధులు, మార్కెట్ ఒడిదుడుకుల బారినపడుతుంది. సాగులో ఆధునిక సాంకేతికలు అమలు పరచడం లేదు. అందరూ సొంత వ్యవసాయ కమతాలు కలిగి ఉండరు. వ్యవసాయంలో సాంకేతికతను జోడించి ఖర్చులను కనిష్ఠం చేసే మార్గాలను ప్రవేశపెట్టాలి. వ్యవసాయ పని తీరును మెరుగుపరచడం, ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వం, గ్రామీణాభివృద్ధికి భరోసా ఇవ్వడానికి ఈ సవాళ్లను పరిష్క రించడం అత్యవసరం. ఇటు రైతు అటుప్రభుత్వాలు వ్యవ సాయానికి రెండు చక్రాల్లాంటివారు. నేల క్షీణతను అరికట్ట డానికి తగు చర్యలు తీసుకోవాలి. పర్యావరణ అనుకూల పద్ధతులు పాటించాలి. డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టంలతో సహా, సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతులు అవలంబించాలి. విభిన్న పంటరకాలు, పద్ధతులను అనుసరించాలి. సేంద్రీయ ఎరువులు వాడాలి. ఇక ప్రభుత్వపరంగా సమర్థవంతమైన నీటిపారుదల పద్ధతులు, వర్షపునీటి సంరక్షణను అమలు చేయాలి. తీవ్రమైన వాతావరణ సంఘటనల కోసం ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను అందుబాటులోకి తేవాలి. ఆహారోత్పత్తిని పెంచేందుకు ఎప్పటికప్పుడు నిర్ణయించే ఆహార ధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహేతుకమైన ఆదాయాన్ని పొందేలా చూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటు చేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లు చేయాలి. ఆర్థిక సహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అంది పుచ్చుకోడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి. ●

# సువిశాల భారతావనికి సంక్రాంతి!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

వైవిధ్యభరిత భారతంలో శీతాకాలం ముగింపుకు సూచిస్తూ, కొత్త పంటలు ఇంటికి రావడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో భోగితోపాటు మకరసంక్రాంతి, పంజాబీలు నిర్వహించుకునే లోహ్రీ పండుగ, అస్సామ్‌లో భోహగ్/భోగాలి/రంగోళి బిహూ వేడుకలు, గుజరాత్‌లో ఉత్తరాయన్, తమిళనాడు పొంగల్, కేరళలో మకర విలక్కు, త్రిపురలో హంగ్రై, మిథిలలో తిలా సక్రెయిత్, యూపీ/బీహార్ లో ఛత్ పూజలు, ఒడిసాలో మకర చౌలా, వమహారాష్ట్రలో మాఘి సంక్రాంతి, కశ్మీర్‌లో శిశుర్ సంక్రాంతి, పశ్చిమ బెంగాల్‌లో పౌశ్ సంక్రాంతి, ఉత్తరాఖండ్‌లో గుగుటి, ఇతర ప్రాంతాల్లో తెహ్రీ, సర్కత్ లాంటి పేర్లతో పర్వదినాలు ఒకే లక్ష్యంతో జరుపుకునే పవిత్ర పండుగలే. రైతుల పంటలు ఇంటికి చేరిన శీతాకాల ముగింపు శుభవేళల్లో ఘనంగా నిర్వహించుకునే వేడుకలే ఈ పర్వదినాలు. పేరు ఏదైనా, భారతదేశవ్యాప్తంగా వైవిధ్యభరితంగా మకర సంక్రాంతి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకోవడం మన సాంప్రదాయం. సంక్రాంతి సమయంలో సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించడం 14 జనవరి 2025న జరగడంతో మకర సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. ధాన్యలక్ష్మి గృహ ప్రవేశం చేయడంతో పాటు శీతాకాలానికి వీడ్కోలుగా ఈ పర్వదినం జరుపుకోవడం జరుగుతున్నది. ఈ సమయంలో సూర్యుడు ఉత్తరం వైపు వెళ్లడంతో దీనిని ఉత్తరాయణంగా పవిత్ర భావనలతో జరుపుకుంటారు. ఈ పండుగ వేళల్లో పతంగులా ఎగిరేయడం, భోగి మంటలతో చలికి వీడ్కోలు పలకడం, ప్రత్యేక పిండివంటలు చేసుకోవడం, కోడి పందాల జోరు, ఇల్లు వాకిళ్లను ముగ్గులతో నింపేయ డం, గొబ్బెమ్మలతో అలంకరించడం, పిండి వంటలు చేసుకోవడం లాంటివని పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. దక్షిణ భారత తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పొంగల్ పండుగను జరుపుకుంటారు. తమిళంలో ‘పొంగల్’ అనగా ‘ఉడకబెట్టడం’ అని అర్థం. ఈ పండుగ నూతన సంతవత్సరంగా నాలుగు రోజుల పాటు (14 జనవరి నుంచి 17 వరకు) నిర్వహించుకుంటారు. ఈ రోజున సూర్యదేవుడికి ఉడకబెట్టిన అన్నం, బెల్లంతో చేసిన తీపి పదార్థాలను నైవేద్యంగా పెడతారు. ఈ రోజున వ్యవసాయ పని ముట్లు, పశువులను పూజించడం కూడా జరుగుతుంది. పొంగల్ రోజు తమిళ నూతన సంవత్సరం మొదలు అవుతుంది. మొదటి రోజును భోగి పొంగల్‌గా, రెండవ రోజు సూర్య పొంగల్గా, మూడవ రోజు మట్టు పొంగల్‌గా, నాలుగవ రోజు కనుమ్ పొంగల్‌గా పూజ చేయడం జరుగుతుంది. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం 13 జనవరిన ఉత్తర భారత పంజాబీలు అతి పవిత్రంగా జరుపుకునే లోహ్రీ పండుగను పంజాబ్, హర్యానా ప్రాంతాల్లో జరుపుకుంటారు. లోహ్రీ పండుగను సిక్కులు, హిందువులు సమైక్యంగా, ఉత్సాహభరితంగా నిర్వహించుకుంటారు. ఒక పెద్ద లోహపు (లోహ్) పాత్రలో రుచికరమైన వేపుడు వంటలను అందరూ కలిసి కట్టెల పొయ్యిపై తయారు చేయడం అనేఆచారం ఈ పండుగ ప్రత్యేకం. ఈ సామూహిక వంటలతో పౌర సమాజంసమైక్యతను చాటుకుంటూ, జరుపుకోవడం లోహ్రీపండుగ పరమార్థం. మహారాజా రంజిత్ సింగ్ కాలం నుంచే బహుళ ప్రచారంలోకి వచ్చిన లోహ్రీపండుగ రోజున భోగిమంటలు, నూతన వస్త్రధారణ, సాంప్రదాయ నృత్యాలు, రుచికరమైన వంటలు, ప్రత్యేకకార్యక్రమాలు, ఊరువాడ ఏకమైన సామూహిక ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈశాన్య రాష్ట్రమైన అస్సాంలో జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో భోగాలి, భోహగ్/రంగోళి బిహూ అనే పర్వదినం ఒకటి. అస్సామీల నూతన సంవత్సరం భోగాలి బిహూ రోజున ప్రారంభమవుతుంది. ‘బిహూ’ అనగా ‘సమృద్ధి ఆనందం’ అని అర్థం. పంటలు చేతికి రావడం, వసంతం రాకతో ప్రకృతి పచ్చదనంతో రంగురంగుల పూలతో శోభిల్లడంతో ఉత్సాహంగా ఈ పర్వదిన వేడుకలు జరుపుకుంటారు. గుజరాత్‌లో అతి పెద్ద పండుగ ‘ఉత్తరాయణ్’. పతంగులు ఎగరేయడం, కుటుంబ సభ్యులు తీపి పదార్థాలను పంచుకోవడం జరుగుతుంది. పండుగ పరమార్థం ఒకటే అయినా వివిధపేర్లతో, వివిధ రీతుల్లో సంక్రాంతి వేడుకలను అత్యంత ఉత్సాహభరిత వాతావరణాల్లో జరుపుకుంటూ తమ సంస్కృతి వారసత్వాలను కొనసాగించడం హర్షదాయకం. ●

# ప్రజావాక్కు



## యువతలో మార్పు రావాలి

భారతదేశాన్ని బాగు చేయడానికి ప్రపంచంలో అన్ని దేశాలు కన్నా ముందుగా నిలబెట్టడానికి నాకు బలిష్ఠమైన యువతరం కావాలి. పిరికివాళ్లు, కాటికి కాళ్లు చాపుకున్న ముసలి వాళ్లు, అక్షర జ్ఞానమే తెలియని చదువు లేని మూర్ఖులైన చిన్నపిల్లలు కాదుఅని స్వామి వివేకానందుడు అన్నారు. సంస్కృత భాష తెలియక అర్థం చేసుకోలేని భగవద్గీతను చదివేకంటే ,కొత్తగా నేర్చుకుని అవునో, కాదో అనే సందేహంతో మంచో చెడోఏదో ఒకటిచేస్తారు. అదీ చేతకాకపోతే ఫుట్బాల్ ఆడండి గెలుపో ఓటమో ఏదో ఒకటి వస్తుంది గుణపాఠం నేర్చుకుంటారు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## పెరుగుతున్న జువెనైల్ నేరాలు

దేశంలో జువెనైల్ నేరాలు పెరిగిపోతున్నాయనన పలు నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ధనిక, పేదా అనే వ్యత్యాసం లేకుండా అనేక మంది యువత పలు నేరాల్లో నిందితులుగా మారటం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డు ప్రమాదాల్లో, అమ్మాయిలపైఅఘాయిత్యాలు చేయడంలో, సైబర్ నేరాలు చేయడంలో వీరు ముందుంటున్నారు. చిన్నారులు పదమూడు సంవత్సరాల వయస్సు నుంచే వివిధ చెడు వ్యసనాలకు బానిసలవుతూ, పలు నేరాలు చేస్తూ పట్టుబడుతూ జైళ్లలో మగ్గుతున్నారు. జువెనైల్ నేరాలు పెరిగిపోతున్నాయి. తల్లిదండ్రులను బెదిరించి మరీ ఖరీదైన సెల్ ఫోన్లు, మోటార్ సైకిళ్ళు కొనడం. మరికొందరు పిల్లలు తమ తెలివితేటలను సైబర్ నేరాలు చేయడానికి వినియోగిస్తున్నారు.

- సి.హెచ్. ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళంజిల్లా

## పెన్షన్‌దారుల సమస్యలు తీర్చండి

కేంద్రప్రభుత్వంలోనే అన్ని శాఖల పెన్షన్‌దారుల ఎన్నో అంశాలు చాలాకాలం నుండి వార్తగానే ఉంటుంది. వాటిలో ఎన్నో కోర్టుతీర్పు ఉన్నవే. అయినా ప్రభుత్వం కొంత వరకు మేలు చేసే ముఖ్యమైన వాటి గురించి ఇతర శాఖలకురిఫరెన్స్ తో కాలయాపనజరుగుతుంది. పింఛనుదార్లు అందరూ ఆస్తిపరులు కారు. ఒకటో తారీఖుకు ముందేఎదురుచూపులు తప్పడం లేదు. ఒకపక్క ధరలు, ఛార్జీలు, వగైరా పెంపు తెలిసినదే. యూనియన్ ప్రతినిధులతో చర్చలు నామమాత్రమే.

-బొల్లోజు మేఘనాథమ్, విజయవాడ

## కోడి పందాలను నిషేధిస్తారా?

కోడి పందాలను నిషేధిస్తూ 2016లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పునిచ్చినప్పటికి ఇవి నిర్విఘ్నంగా ప్రతియేటా ముఖ్యంగా గోదావరి, కృష్ణాజిల్లాలలో ధనవంతులు, రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తూంటారు. లక్షలకోట్ల రూపాయలు చేతులు మారుతూంటాయి. ఈ జాడ్యం మరికొన్ని జిల్లాలకు కూడా పాకింది. ఈ పందేలు కేవలం సంక్రాంతి పండుగ రోజుల్లోనే జరుగుతుంటాయి. ఈ చట్టవ్యతిరేక రక్తక్రీడను ఆపడానికి ప్రభుత్వం, పోలీసులు అనేకచర్యలు తీసుకుంటున్నారని వార్తలోచ్చాయి. డ్రోన్ల సహాయంతో ఎక్కడెక్కడ ఈక్రూరఆటలు ఆడిస్తున్నారో తెలుసుకునేఏర్పాట్లు చేసారట. గత సంవత్సరాలలో ఎవరిని అరెస్టు చేయలేదెందుకో? ఇప్పుడు సంక్రాంతి తరువాతనే కదా అసలు విచారణలు, అరెస్టులు ఉంటాయో లేదో తెలిసేది.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## గాడి తప్పుతున్న ఎమ్మెల్యేలు!

రాష్ట్రంలో కూటమి పక్షాల తరుపున గెలిచిన పలువురు ఎమ్మెల్యేల వ్యవహారశైలి ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచుతుంది. చాలామంది ఎమ్మెల్యేలు కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తున్నారు. అలాగే మద్యం, ఇసుక, గుత్తేదారుల నుంచి కమిషన్ల గుంజటం పరిపాటి అయిపోయింది! ఏలూరు జిల్లాలో ఓ ఎమ్మెల్యేగారిజన్మదిన వేడుకలకు ప్రభుత్వోద్యోగులను హాజరు కావాలని హుకుం జారీ చేయడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది! కూటమి నేతలు వెంటనే అన్ని నియోజకవర్గాల్లో మూడు పక్షాల కార్యకర్తల సమావేశాలు నిర్వహించి ఆయా ఎమ్మెల్యేల పని తీరుపై వాస్తవాలు రాబట్టి గాడి తప్పుతున్న ఎమ్మెల్యేలను దారికి తీసుకు రావాలి. లేకుంటే చరిత్ర పునరావృతం అవుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## కార్చిచ్చు ఆగేదెప్పుడు?

అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో కార్చిచ్చు ఆగడం లేదు. సముద్ర తీరా ప్రాంతం కలిగిన లాస్ ఏంజిల్స్ భూభాగంలో పీడనం ఉష్ణోగ్రత రెండు అపసవ్యదశలో ఉంటాయి. అయితే గాలిలో తేమ లేకపోవడం వర్షాభావ పరిస్థితులు కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. అంతమాత్రమే కాదు స్టాక్ హోమ్ అగ్రిమెంట్‌కి గాని 2015 నాటి పారిస్ అగ్రిమెంట్ లో కుదుర్చుకున్న 1.5 ఉష్ణోగ్రతను దాటి 1.8 డిగ్రీలకు ప్రపంచ ఉష్ణోగ్రత చేరడం ప్రమాద గంటికలు మోగిస్తుంది.

-భారత అవినాష్, జనగామ

మన వి — ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విశాఖ రైల్వే జోన్‌లో గుంతకల్లు డివిజన్ విలీనం సబబేనా?

షేక్ అక్బర్ హుస్సేన్

దేశాభివృద్ధిలో అతనయంత కీలకమైన రవాణా వ్యవస్థలో రైల్వే వ్యవస్థలు మెరుగైన సదుపాయాలు కల్పించడంతో విస్తృత ప్రయోజనాల రీత్యా తీసుకునే నిర్ణయాలలో కేంద్ర, రాష్ట్రాల పాలకులు సమన్వయం సక్రమంగా లేకుంటే ఏం జరుగుతుందో విశాఖరైల్వేజోన్ ఏర్పాటులో తీసుకున్న నిర్ణయాలే నిదర్శనంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం-2014లోని చాప్టర్-8, షెడ్యూల్ 13మేరకు కొత్తగా ఏర్పడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని స్పష్టంగా ఉన్నా పాలకులు మాత్రం అభివృద్ధిలో వెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని గాలికి వదిలేసి ఇప్పటికే అభివృద్ధి చెందిన విశాఖపట్నంలో కొత్త రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయతలపెట్టారు. తాజాగా దక్షిణ కోస్తా రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయ నిర్మాణాన్ని శంకుస్థాపన చేసింది. అంతవరకు బాగానే ఉంది. రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్‌ను ఎక్కడో 786కి.మీల దూరంలో ఉన్న విశాఖపట్నం రైల్వే జోన్‌లో విలీనం చేయడమొక్కటే ఈ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. విశాఖ రైల్వే జోన్ పరిధిలో వాల్తేరు డివిజన్‌లోని కొంతభాగంతో పాటు విజయవాడ, గుంటూరు డివిజన్లను కలపడంపై ప్రజల నుంచి పెద్దగా అభ్యంతరాలు లేకపోయినా గుంతకల్లు రైల్వే డివిజన్‌ను విశాఖ రైల్వే జోన్‌లో విలీనం చేయడంపై ప్రజల్లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు కారణం లేకపోలేదు. మహారాష్ట్రలోని జిల్లా కేంద్రమైన నాందేడ్ డివిజన్ సెంట్రల్ రైల్వే జోన్ ప్రధాన కేంద్రమైన ముంబైకు 608కి.మీల దూరంలో ఉంది. అదే దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రధాన కేంద్రమైన సికింద్రాబాద్ కేవలం 271కి.మీల దూరంలో మాత్రమే కలిగి ఉంది. దీంతో నాందేడ్‌ను మహారాష్ట్రలోని ముంబై కంటే సికింద్రాబాద్‌లోనే కొనసాగడానికి నాందేడ్ డివిజన్ వాసుల అభిలాష. రైల్వే శాఖ కూడా ప్రజాభీష్టం మేరకే నాందేడ్‌రైల్వే డివిజన్‌ను దక్షిణ మధ్య రైల్వే జోన్‌లోనే కొనసాగిస్తోంది. స్వాతంత్ర్యం అనంతరం జరిగిన రైల్వే జాతీయీకరణలో భాగంగా 1951ఏప్రిల్ 14న భారతీయ రైల్వేలో ఆరుజోన్లు ఏర్పడ్డాయి. నాడు గుంతకల్లు రైల్వే డివిజన్ మద్రాసు కేంద్రంగా ఉన్న సదరన్ రైల్వే జోన్‌లో ఉండేది. పరిపాలన సౌలభ్యం కోసం 1966 అక్టోబరు 2న దక్షిణ మధ్య రైల్వే జోన్‌ను ఏర్పాటు చేశారు. దీంతో రాయలసీమ వాసులు, గుంతకల్లు రైల్వే డివిజన్ అధికార యంత్రాంగం మద్రాసు వెళ్లి రావడానికి దూరాభారం




కావడంతో దశాబ్దం పాటు పోరాడి ఎట్టకేలకు 1977 అక్టోబరు 2నుంచి ప్రస్తుతం సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో విలీనం చేయించుకున్నారు. నాటి నుంచి 48సం॥లుగా గుంతకల్లు రైల్వే డివిజన్ దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధిలో కొనసాగుతోంది. ఈ తరుణంలో 2019ఫిబ్రవరి 27న విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్‌లను కలిపి విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌గా ఏర్పాటు చేయనున్నట్లు అప్పటి రైల్వే మంత్రి పియూష్ గోయల్ ప్రకటించారు. గుంతకల్లు రైల్వే డివిజన్‌ను దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో విలీనం చేయాలనుకోవడం అర్థరహితం, ఏకపక్ష నిర్ణయంగా ఈ ప్రాంతీయులు భావిస్తున్నారు. విశాఖ రైల్వే జోన్‌లో గుంతకల్లు రైల్వే డివిజన్‌ను కలపమని ఎలాంటి విజ్ఞప్తులు లేవుకానీ పాలనాసౌలభ్యాన్ని అంచనా వేసుకోలేక గుంతకల్లు రైల్వే డివిజన్ నుంచి చుట్టుపక్కల గల రైల్వే జోనల్ ప్రధాన కేంద్రాలతో పోల్చితే విశాఖపట్నం రైల్వే జోన్ చాలా దూరమవుతుంది. గుంతకల్లు నుంచి నైరుతి రైల్వే (ఎస్‌డబ్ల్యుఆర్) ప్రధాన కేంద్రమైన హుబ్లీ కేవలం 256కి.మీలు మాత్రమే ఉండగా దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సిఆర్)జోనల్ ప్రధాన కేంద్రమైన సికింద్రాబాద్-366కి. మీలు, సదరన్ రైల్వే (ఎస్‌ఆర్) జోనల్ ప్రధాన కేంద్రమైన చెన్నై-445కి.మీలు ఉండగా ప్రస్తుతం కొత్తగా విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ అత్యధికంగా 786కి.మీలు ప్రజలు, పాలకులు అధికార యంత్రాంగం తమ తమ అవసరాల నిమిత్తం జోనల్ కార్యాలయానికి వెళ్లి రావాలంటే 786కి.మీల దూరంలో ఉన్న విశాఖపట్టణానికి వెళ్లాల్సిన పరిస్థితి. దీంతో జోనల్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి రావాలంటే వ్యయప్రయాసలు తప్పవు. ముఖ్యంగా రైల్వే డివిజన్ కేంద్రం నుంచి జోనల్ కేంద్రానికి వివిధ విభాగాలకు చెందిన దాదాపుగా రెండు వందల మంది రైల్వే సిబ్బంది నిత్యం వృత్తిరీత్య వెళ్లి రావలసి ఉంటుంది. తద్వారా రైల్వే యాజమాన్యం ట్రావెలింగ్ అలవెన్సులు(టిఎ)ను చెల్లించవలసి ఉంటుంది. ఇది సిబ్బందికి దూరభారం కాగా రైల్వేకు ఆర్థిక భారం కూడా. సికింద్రాబాద్, హుబ్లీ జోనల్ ప్రధాన కార్యాలయాలకు ఒకే ఒక్క రోజు పట్టే సమయం, విశాఖపట్నం వెళ్లి వచ్చేందుకు మరో రోజో రెండు రోజులో పడుతుంది. ఈ ప్రతిపాదన సిఫార్సు చేసిన వారు ఇంత చిన్నలాజిక్‌ను ఎలా మిస్ అయ్యారోనని సీమ వాసులు ముక్కునవేలేసుకుంటున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పభుత్వాలు ఈ విషయంపై దృష్టి సారించి ప్రజల అభీష్టం మేరకు గుంతకల్లు రైల్వే డివిజన్‌ను దక్షిణ మధ్య రైల్వే జోన్‌లోనే కొనసాగించాలని అశేష ప్రజానీకం కోరుతూ ఆ మేరకే గెజిట్ నోటిఫికేషన్ వెలువరించడం ఉభయ తారకంగా ఉంటుంది. ●

## ఐటీడీపీ సైనికులను అభినందించిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, జనవరి 13, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ఐటీడీపీ యాప్ ద్వారా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన చేస్తున్న ఐటీడీపీ సైనికులను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తన నివాసంలో అభినందించారు. మన టీడీపీ యాప్ ద్వారా పార్టీ కార్యాక్రమాలను సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిని అభినందించి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం పంపిన పార్టీ జెండా జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మార్నేని రామకృష్ణ, ఐటీడీపీ సైనికులు నంబూరి తేజ చౌదరి, శన్ రెడ్డి, హనుమంతరావు, మన్నేపల్లి మనోహర్‌బాబు, కోటపాటి రామ్‌మోహన్‌రావు, పాపబత్తుని నారాయణ, బాబు, పెన్నా గురవయ్య, మోర శశికాంత్‌రెడ్డి, వీర వెంకట నాగదుర్గ, మహేష్, మండల రమణయ్య, ఏడుకొండలు, చలపతి, వెంకటరమణ, పోలయ్య, మల్లెల శ్రీనివాసులు, మమత, షేక్ ఫాతిమా, శశిధర్, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, చెరుకూరి పెద్ద కాశయ్య, కిరణ్, రమణయ్య, అరుణ్ కుమార్, మాలకొండరాయుడు, తిరుపతి నాయుడు, రమణయ్య, కొండయ్య యాదవ్, అభినాస్, దయాశేఖర్, అంజి, పాలూరి మహేంద్ర, గద్ద వెంకటేశ్వర్లు, బండారు ప్రసాద్, కుమ్మరిగుంట సునీల్, రాము, చెన్నయ్య, కృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, మహేంద్ర చౌదరి, కాశిరెడ్డి, షేక్ లాల్ భాషా, వినుకొండ హజారుద్దీన్, వెంకటరావు, ముప్పూరి వసంత్‌కుమార్ పాల్గొన్నారు.

## అమిత్‌షాకు ఉద్వాసన పలకాలి - గణేష్ యాదవ్ స్పష్టీకరణ

ఒంగోలు టౌన్, జనవరి 13, ప్రభాతవార్త



పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చింది. ఎఐసిసి కార్యదర్శి గణేష్ యాదవ్ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఒంగోలుకు రాగా పార్టీ నేతలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతను ఉద్దేశించి కేంద్ర హోంమంత్రి అవమానకరంగా మాట్లాడటాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఎన్‌డిఎ ప్రభుత్వానికి ప్రజామద్దతుతో గుణపాఠం చెబుతామన్నారు. కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, కొండపి ఇన్‌ఛార్జి శ్రీపతి సతీష్, డాక్టర్ రాంబాబు, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితుల్లో ఆందోళన

ఒంగోలు టౌన్, జనవరి 13, ప్రభాతవార్త

అగ్రిగోల్డ్ బాధితులకు చెందాల్సిన సొమ్ము దారి మళ్లిందని స్వయాన డిప్యూటీ స్పీకర్ వెల్లడించడంతో రాష్ట్ర వ్యాప్తంగా చర్చ మొదలైంది. ఇదే విషయమై అగ్రిగోల్డ్ బాధితుల పోరాట సంఘం నేత కోటేశ్వరరావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అగ్రిగోల్డ్ బాధితులకు రూ.20వేలు చెల్లింపు సమయంలో అవకతవకలు చోటు చేసుకున్నట్లు తెలుస్తోందని, ఉమ్మడి ప్రకాశం జిల్లా అద్దంకి ప్రాంతంలో జరిగిన తతంగంపై పూర్తిస్థాయి విచారణ కోరుతున్నామన్నారు. వాలంటీర్‌ల ద్వారా పత్రాలు సేకరించి చెక్కులు పంపిణీ చేశారని, పథకం ప్రకారం అనర్హులను బాధితులుగా చూపినట్లు అనుమానిస్తున్నామన్నారు. ఇతర నియోజకవర్గాలలో ఇదే మాదిరి స్కామ్ జరిగినట్లు భావిస్తున్నామని, ప్రకాశం, బాపట్ల జిల్లాల ఎస్‌పిలు స్పందించి దర్యాప్తు జరిపించాలన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తుల వేలం వివరాలు, బాధితులకు చెల్లింపుల గురించి ప్రభుత్వం తెలపాలని, తద్వారా వాస్తవాలు అర్థం అవుతాయన్నారు. డిప్యూటీ స్పీకర్ వ్యాఖ్యల నేపథ్యంలో కూటమి పార్టీల నేతలు అగ్రిగోల్డ్ బాధితుల పక్షాన నిలిచి న్యాయం జరిగేలా సహకరించాలన్నారు.

## గద్దలగుంటలో సంక్రాంతి సంబరాలు

ఒంగోలు టౌన్, జనవరి 13, ప్రభాతవార్త



గద్దలగుంట గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఆదివారం ముగ్గుల పోటీలు, సోమవారం పరుగుపందెం, సైక్లింగ్, మ్యూజికల్ ఛైర్స్, షటిల్, డ్రాయింగ్, స్కిప్పింగ్, సంగీత, నృత్య పోటీలలో మహిళలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ ప్రధాన కార్యదర్శి ఆరిగ శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ సంస్కృతీ, సంప్రదాయాలు విరిసిల్లేలా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని, కనుమ రోజున పారువేటకు ప్రజలంతా తరలివచ్చి దేవతామూర్తులను దర్శించుకోవడం విశేషం అన్నారు.

## రికవరీ తీరు ఆందోళనకరం

ఒంగోలు టౌన్, జనవరి 13, ప్రభాతవార్త

ఎన్‌హెచ్‌ఎఫ్‌డిసి ద్వారా జిల్లాలో 2023-24 రుణాలకు సంబంధించి రికవరీ తీరు ఆందోళన కలిగిసో్తందని జాతీయ విభిన్న ప్రతిభావంతుల హక్కుల సాధన ట్రస్టు ఛైర్మన్ ఎం.సులోచనారాణి అన్నారు. స్థానికంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ లబ్దిదారుని వాటా 5శాతం వెనక్కి ఇవ్వమన్న ఉత్తర్వులు ప్రక్కనపెట్టి అది కూడా రుణ మొత్తానికి కలిపి ఇఎంఐ వసూలు చేస్తున్నారని వాపోయారు. పోస్ట్ కోవిడ్‌లో దివ్యాంగుల ఆర్థిక స్థితిని ప్రభుత్వం అర్థం చేసుకుని సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ట్రస్ట్ సేవలు విద్యార్థులకు వరం

ఒంగోలు టౌన్, జనవరి 13, ప్రభాతవార్త

పేద విద్యార్థులు నాణ్యమైన చదువులు అందుకునేలా డిజెఆర్ ట్రస్ట్ కృషి అభినందనీయం. ఐదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించి పదవ తరగతి వరకు సూ్కల్ ఫీజు, బుక్స్, స్టేషనరీ అందించడం స్ఫూర్తిదాయకం. కూలి పనులు చేసుకుంటూ ప్రైవేట్ స్కూల్స్‌లో వేల రూపాయల ఫీజులు కడుతున్న తల్లిదండ్రులకు పిల్లల చదువులు అర్థమవుతాయి. స్వయాన ఎమ్మెల్యే పూనుకొని ట్రస్టు ద్వారా స్కాలర్‌షిప్ అందిస్తున్న నేపథ్యంలో మునిస్పల్ సూ్కల్ టీచర్స్ చొరవ, అక్కడి విద్యార్థుల ప్రతిభ చర్చనీయాంశం అయింది. సమాధానాల కీ విడుదల కోసం విద్యార్థులు ఎదురుచూస్తున్నది వాస్తవం. పేద విద్యార్థులు అధిక శాతం మున్సిపల్ పాఠశాలల్లో చదువుకుంటున్న రీత్యా వారికి న్యాయం జరిగేలా కటాఫ్ మార్క్స్ ఉండాలని ఆశిద్దాం. టాలెంట్ టెస్ట్‌లో రాణిస్తే స్కాలర్‌షిప్ వస్తుందని, ఆర్థిక ంగా ఊరట చెందుతామని తల్లిదండ్రులు భావించడం, వచ్చే ఏడాది మరింత మంది విద్యార్థులు టెస్ట్‌కు హాజరుకావడం తథ్యం.

## ఎంపి మాగుంట పర్యటన

ఒంగోలు టౌన్, జనవరి 13, ప్రభాతవార్త



పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి బుధవారం సాయంత్రం 4గంటలకు స్థానిక రామ్‌నగర్‌లోని తన కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో వుంటారు. 5గంటలకు కరవది గ్రామంలో ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా మహిళా బీచ్ కబడ్డీ పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. సంక్రాంతి సందర్భంగా కొప్పోలు చెరువులో , ఒంగోలు రంగారాయుడు చెరువులో జరిగే తెప్పోత్సవంలో పాల్గొంటారు. అనంతరం గద్దలగుంటలోని కోదండరామస్వామి ఆలయం వద్ద జరిగే పారువేట కార్యక్రమంలో పాల్గొంటారు.

## ఘనంగా ఇంటింటా భోగి వేడుకలను

సంతనూతలపాడు,ప్రభాతవార్త



సంతనూతలపాడు మండలంలో సోమవారం ప్రజలు ఇంటింటా భోగి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నియోజక వర్గ కేంద్రమైన సంతనూతలపాడు లో ఈ భోగి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం వేకువ జాము నుండి ప్రజలు తమ ఇంటి



ముందు భోగి మంటలను వేసుకొని తదుపరి భోగి ముగ్గులను తమ ఇళ్ళ ముందు చిన్నారులు మహిళలు, చిన్నారి శిఘాకొల్లి సాయిశ్రీనిఖిల భోగి ముగ్గులు ఆనందోత్సవాలతో వేశారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా హైదరాబాదు, బెంగళూరు చెన్నై, తదితర కేంద్రాల్లో ఉద్యోగాలు చేసుకుంటున్న ఉద్యోగులు, పనులు నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వలస కార్మికులు తమ తమ స్వగ్రామానికి విచ్చేయడంతో గ్రామాలు కలకలలాడుతున్నవి.

ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



## భోగి మంటల్లో కరెంట్ బిల్లులు దగ్ధం

ఒంగోలు టౌన్, జనవరి 13, ప్రభాతవార్త



పెంచిన విద్యుత్ ఛార్జీలు, ట్రూ అప్ భారాలు నిరసిస్తూ సిపిఎం 48,49 శాఖల ఆధ్వర్యంలో నగర కార్యదర్శి జి.రమేష్ ఆధ్వర్యంలో దిబ్బల రోడ్డు నందు కరెంట్ బిల్లులను బోగి మంటల్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జివి కొండారెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ సంస్థలకు లాభం చేకూరేలా వ్యవహరిస్తూ ప్రజలపై భారాలు మోపడం శోచనీయమని, ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేసి స్మార్ట్ మీటర్‌ల బిగింపు విరమించుకునే దాకా ఉద్యమిస్తామన్నారు.

# అంబరాన్నంటిన భోగి సంబరాలు

ఒంగోలు, ప్రభాతవార్త



జిల్లాలో రాజకీయ ప్రముఖులు, అధికారులు, ప్రజలు భోగి వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లాలో సంక్రాంతి సందడి మొదలైంది. మకరసంక్రాంతికి ముందు రోజు వచ్చే భోగి పండుగను సోమవారం జిల్లా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు ఉదయాన్నే వీధుల్లో భోగి మంటలు వేసి సందడి చేశారు. సామాన్య ప్రజలతో పాటు రాజకీయ ప్రముఖులు, జిల్లా అధికారులు సైతం భోగి వేడుకల్లో పాల్గొన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి నివాస గృహంలో భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ నివాస గృహంలో ఆయన సతీమణి నాగసత్యలత, కుమార్తెలు ఇద్దరు తెల్లవారుజామున భోగి మంటలు వేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ తెలుగింట సంతోషంగా జరుపుకునే సంక్రాంతి మానవ సంబంధాలను పెంపొందిస్తుందని, పాత ఆలోచనలు, దు:ఖాన్ని వదిలేసి సరికొత్త ఆకాంక్షలతో జరుపుకుంటామని ఆయన పేర్కొన్నారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు నివాస గృహంలో భోగి సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ భోగి పండుగను సంక్రాంతి వేడుకల్లో మొదటి రోజు వేడుకలను తెల్లవారు జామున జిల్లా పోలీసు కార్యాలయంలో కుటుంబ సమేతంగా, సాంప్రదాయ బద్ధంగా భోగి మంటలు వేశారు. ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యంగా రైతు కష్టానికి ప్రతిఫలంగా ధాన్యపు బస్తాలు వారి ఇంటికి చేరే ఈపండుగతో వ్యవసాయ, వ్యవసాయేతర కుటుంబాలకు కూడా అవినాభావ సంబంధం ఉంటుందన్నారు. ప్రకృతితతో మమేకమై ఈ సాంప్రదాయ పండగను ప్రతిఒక్కరూ జరుపుకోవాలని జిల్లాఎస్పీ ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ విశిష్టతను చాటేలా తెలుగు సాంప్రదాయం ప్రతిభింబించేలా సుందరమైన, కళాత్మకమైన రంగువల్లులు తమ క్యాంపు ఆఫీసు ముందు తీర్చిదిద్దారని అన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చి సంక్రాంతి లాంటి పండుగ జరుపుకోవడం వల్ల మనకు తెలియని దూరపు బంధువులు కూడా తెలిసే అవకాశం ఉందన్నారు. తన మిత్రులతో భోగి మంటలు వేసి పండుగ జరుపుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నారు. దీనివల్ల భవిష్యత్తు తరాలకు మన పండుగ సంస్కృతి సాంప్ర దాయాలు తెలియజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. జిల్లాప్రజలు భోగభాగ్యాలతో ఆరోగ్యంతో ఎల్లప్పుడూ సుఖసంతోషంగా ఉండాలని మాగుంట ఆకాంక్షించారు. శిద్దా రాఘవరావు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో సరికొత్తగా కొత్త ఆశలతో కొత్తరోజు పాత బాధలు విరిగిపోవాలని కోరుకున్నారు. మీకుటుంబం నవ్వుతూ సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.







## హరిహర క్షేత్రంలో కల్యాణం.. కమనీయం ..

చీమకుర్తి, జనవరి 13, ప్రభాతవార్త



కళ్యాణ వేడుకలలో పాల్గొన్న మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగ రావు దంపతులు, మన్యం ఫణి కుమార్ దంపతులు శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా శ్రీ గోదా రంగనాథ స్వామి తిరు కల్యాణ మహోత్సవం కన్నుల పండగ నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో సోమవారం మాజీమంత్రి శిద్దా రాఘవరావు, సతీమణి లక్ష్మీ పద్మావతి, మన్యం ఫణి కుమార్ శిద్దా పాండురంగారావు దంపతులు క్షేత్రంలో కొలువైఉన్న సర్వ దేవతలకు విశేష పూజలు నిర్వహించి స్వామి వారి అమ్మవారి ఆశీస్సులు అందుకొని అనంతరం శ్రీ గోదాదేవి తిరు కల్యాణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు దంపతులు కల్యాణం సందర్భంగా స్వామి వారికి, అమ్మవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. శిద్దా కుటుంబ సభ్యులు శిద్దా హనుమంతరావు దంపతులు, శిద్దా సూర్య ప్రకాశరావు దంపతులు, శిద్దా పెద్ద బాబు, సాయి బాబు, శిద్దా వెంకట ప్రసాద్, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా సురేష్ దంపతులు, భక్తులు శ్రీ గోదాదేవి సమేత రంగనాథ స్వామివారి తిరు కళ్యాణ వేడుకలలో పాల్గొన్నారు

## సంక్రాంతి క్రీడలు సామరస్యతకు, ఐక్యతక బాటలు

- ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి

సంతనూతలపాడు, జనవరి 13, ప్రభాతవార్త



సంక్రాంతి సంధ్భంగా వాడవాడల్లో జరుగుతున్న ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతకు సామరస్యతకు బాటలని ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి పిలుపునిచ్చారు. ఐద్వా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సంతనూతలపాడు మండల కేంద్రంలో సోమవారం ఆటల పోటీలను నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలను రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలు చేతికొచ్చే సమయంలో ప్రజలందరికి చేతుల్లో కాసులు గలగల లాడుతాయని ఈ దశలో వచ్చే సంక్రాంతి పండుగను ప్రజలందరూ కులమతాలకు అతీతంగా నిర్వహించుకుంటారని తెలిపారు. ప్రజల మధ్య పాలకులు చిచ్చు పెట్టాలని ప్రయత్నం చేసినా, ఇటువంటి పండుగలు ప్రజల్ని ఐకమత్యం వైపు సామరస్యం వైపు నిలబెడతాయని ఆమె అన్నారు. ఐద్వా, ప్రజా సంఘాలు ప్రజ లమీదు ప్రభుత్వాలు మోపే భారాలకు వ్యతిరేకంగా ఒక వైపు పోరాడుతూ, మరొక వైపు ప్రజల మధ్య ఐక్యతను నిలబెట్టేందుకు ఇలాంఇ కార్యక్రమాల ద్వారా కృషి సాగిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంతనూతలపాడులో గత 30 సంవత్సరాలుగా ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని ఆటల పోటీలలో పాటు స్థానికంగా ఉన్న ప్రజా సమస్యల మీద నిరంతరం ప్రజా సంఘాలుగా పని చేస్తున్నామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేసే భారాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ కలిసి పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఐద్వా మండల కార్యదర్శి నెరుసుల మాలతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకురాలు ఎస్‌కే నాగూర్‌బి, జేవీవీ నాయకులు కోటేశ్వరరావు, సీఐటీయు నాయకులు పి.శ్రీమన్నారాయణ, కే.శ్యామ్, ఎం.సుబ్రహ్మణ్యం, కే.బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

సంతనూతలపాడు, జనవరి 13, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జెండా చెట్టు వీరాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం సాయంత్రం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. పిల్లలకు లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్స్ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో 25 మంది యువతులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ చతుర్ధ బహుమతులను జోష్న జ్ఞానేశ్వరి, నల్లగట్ల రేష్మిత, దుంపా అశ్విని, కీర్తి, మౌనికలు గెలుచుకున్నారు. ముగ్గుల పోటీల్లో పార్టిసిపెంట్స్ అందరికి కన్సోలేషన్ బహుమతులు కనుమ నాడు పంపిణీ చేయనున్నారు. సంక్రాంతిలో భాగంగా గ్రామీణ వాతావరణంలో సాంప్రదాయ ముగ్గుల పోటీల్లో మహిళలు పాల్గొనడం ఎంతో హర్షణీయమని అతిథులు సందేశాన్ని ఇచ్చారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వేమూరు నాగమణి, తెళ్ళ విల్సన్, ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డీవీ రమణారెడ్డిలు వ్యవహరించారు. ముగ్గుల పోటీలకు దుంపా అజయ్‌కుమార్‌రెడ్డి, దుంపా మౌనిక అధ్యక్షత వహించారు. సంక్రాంతి రోజు ప్రైస్ డిస్ట్రిబ్యూషన్, కూచిపూడి భరతనాట్యం వంటి సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు యూత్ నిర్వాహకులు తెలయిజేశారు. ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. 14వ తేదీ మహిళలకు జరిగే ముగ్గుల పోటీల్లో పాల్గొనే మహిళలు మొబైల్ నెంబర్లను 7330636888, 7036244425 సంప్రదించాలన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఉగ్ర పరామర్శ

వెలిగండ్ల, జనవరి 13, ప్రభాతవార్త



మండలంలోని తమ్మినేని పల్లి గ్రామంకి చెందిన రాష్ట్ర విద్యాశాఖలో ఉన్నత స్థాయి అధికారి కర్నాటి శ్రీనివాసులురెడ్డి తండ్రి గత వారం రోజుల క్రితం మరణించడం జరిగింది. విషయం తెలియడంతో వారి కుటుంబ సభ్యులను గౌరవ శాసనభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వారి స్వగ్రామం వెళ్లి పరార్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, సానికొమ్ము విజయభాస్కర్‌రెడ్డి, వెలిగండ్ల ఎంపీటీసీ సభ్యులు చిలకల వెంకటేశ్వర్లు రెడ్డి, టీడీపీ నాయకులు బొబ్బా తిరుపతిరెడ్డి, ఆవుల మాలకొండారెడ్డి, పల్నాటి కోటిరెడ్డి, బైసాని సుబ్రహ్మణ్యం, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కే మజహార్, పల్నాటి గోపాల్‌రెడ్డి, రాచమళ్ళ రమణారెడ్డి, యూత్ నాయకులు చింతగుంట్ల నరేంద్ర, నాయుడు, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రకేసరి యూత్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు

మార్టూరు, జనవరి 13, ప్రభాతవార్త



మార్టూరు మండలంలోని పలు గ్రామాల్లో ఉగాది వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండలంలని రాజుపాలెం గ్రామంలో ఆంధ్రకేసరి యూత్ ఆధ్వర్యంలో భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భోగి మంటను ఏర్పాటు చేసి ఉత్సాహంగా పండగను నిర్వహించారు.

## వైభోపేతంగా శ్రీ వెంకటేశ్వరస్వామి సంకీర్తనలు

- ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

సతీమణి నాగసత్యలతల ఆధ్వర్యంలో కార్యక్రమం

ఒంగోలుటౌన్, ప్రభాతవార్త

ఒంగోలు నగరంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, వారి సతీమణి నాగసత్యలతలు ఒంగోలు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి మంచి జరగాలని సంక్రాంతి పండుగ సందర్భంగా ఒంగోలు మినీస్టేడియంలో శ్రీ వెంకటేశ్వరస్వామి సంకీర్తనలు కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన గాయని అమ్మ కొండవీటి జ్యోతీర్మయిచే అన్నమాచర్య సంకీర్తనలు శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం నృత్య రూపేన నిర్వహించారు. ఆ వెంకటేశ్వం స్వామి భక్తి పరవశంలో ప్రజలందరణి అన్నమయ్య సంకీర్తనలతో గోవింద నామాల మధ్య కీర్తనలు ఆలపించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, మేయర్ గంగాడ సుజాత, నూకసాని బాలాజీ, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, కంది రవి శంకర్, గొట్టిపాటిలక్ష్మి తదితరులుపాల్గొన్నారు. వేదపండితులు దక్షిణా మూర్తి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం తిరుమల శ్రీ వెంక టేశ్వరస్వామి లడ్డుప్రసాదం భక్తులకు అందజేశారు.









## ప్రసన్నాంజనేయసా ్వమి వారికి లక్ష తమలపాకుల పూజ

**అద్దంకి , జనవరి 13 , ప్రభాతవార్త**



బాపట్ల జిల్లా అద్దంకి మండలం, ప్రసిద్ద గాంచిన సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి సోమవారం పుష్యమాసం, అరుద్ర నక్షత్రం, పూర్ణిమ భోగి పండుగ శివముక్కోటి సందర్భంగా లక్ష తమలపాకుల పూజా అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ప్రాతఃకాల సుప్రభాతం గోపూజ, బిందెతీర్ద అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం ఆలంకరణ తదుపరి వేదపండితులు అర్చకులు ఉభయదాతలు వేదస్వస్తి మంగళవాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ, వినాయక స్వామి వారికి సుబ్రమణ్యస్వామి వారికి జీవధ్వజ ఉధ్వవాహానానికి నారికేళఫల సమర్పణ తదుపరి గణపతి పూజా ఋుత్విక్వరుణ తదనంతరం 11 అవృత్తములుగా దేవస్థానం వేదపండితులు అర్చకులు, లక్ష తమలపాకుల పూజా కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం స్వామి వారికి మహానివేదన పంచ హారతులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా గుంటూరు వాస్తవ్యులు న్యూమార్నింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత పొనకాల శ్రీనివాసరావు యశోద దంపతులు వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. పూజా అనంతరం దేవస్థానం వేదపండితులు అర్చకులు ఉభయదాతలు, భక్తులను ఆశీర్వదించి, తీర్ద ప్రసాదాలు అందజేశారు. భోగి పండుగ శివముక్కోటి పూర్ణిమకలిసిరావడంతో భక్తులు అధికసంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.

## అద్దంకి పట్టణంలో సంక్రాంతి వేడుకలు

**అద్దంకి , జనవరి 13 , ప్రభాతవార్త**



అద్దంకి పట్టణంలోని హరిహర గోకులం వెల్ఫేర్ సొసైటీ వారి గోశాల నందు నిర్వాహకులు గోనుగుంట సుబ్బారావు స్వచ్చంద సంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు కనుల పండుగలాగా సాగాయి. ముఖ్య అతిధిలుగా భాస్కర్ సప్లైయిర్స్ గార్లపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భోగినాడు ఆవు పిడికల తోటి సాంప్రదాయ పద్ధతుల్లో భోగిమంటల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 9గంటలకు 1-5 సంవత్సరాల చిన్నారులకు 150 మందికి భోగి పళ్ళు పోసే కార్యక్రమం చేపట్టారు. గంగిరెద్దుల అలంకరణ, హరిదాసు నృత్యాలు, సరదాగా కోడి పందాలు అలరించాయి. కాకాని పాలెం చెక్కభజన బృంద సభ్యులు చేసిన నృత్యాలు చూపరులను కట్టిపడేసాయి, సాంప్రదాయ పద్ధతుల్లో సంక్రాంతి వేడుకలు జరుపుకోవడం అందరికీ శుభప్రదమనీ గోశాల నిర్వాహకులు గోనుగుంట సుబ్బారావు తెలిపారు.

### అద్దంకి ఆణిముత్యాలు బండారు బ్రదర్స్ పుస్తకావిష్కరించిన – మంత్రి గొట్టిపాటి




**అద్దంకి , జనవరి 13 , ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం అద్దంకి ఆణిముత్యాలు బండారు బ్రదర్స్ పుస్తకాన్ని అవిష్కరించారు. స్థానిక నంబూరిపాలెంలో జరిగిన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచ సైటింస్టుల 2%లో భారతదేశం తరపున బండారు అశ్విన్ కుమార్ ఎన్నిక కావడం, అద్దంకి వాసి కావడం, బండారు వెంకటేశ్వర్లు మాస్టారు గారి మనుమడు కావడం అద్దంకి గర్వకారణమని డాక్టర్ యు.దేవపాలన అన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఫణీంద్రబాబు, రిటైర్డు డిఎస్పి నాగేశ్వరరావు, తహశీల్దార్లు, డాక్టర్లు, కవులు, కళాకారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏల్చూరులో అట్టహాసంగా ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు

### – జడ్పీ ఉన్నత పాఠశాలలో హోరా హోరీగా సాగుతున్న కబడ్డీ పోటీలు

**సంతమాగులూరు /అద్దంకి రూరల్ జనవరి 13 ప్రభాతవార్త**



హిందువులు ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో కుటుంభ సభ్యులందరూ ఒక్క చోటికి చేరి జరుపుకునే ఏకైక సాంద్రాయ పండుగ సంక్రాంతి సంబరాలు సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలో సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా ఏల్చూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాల స్థాయి కబడ్డీపోటీలను సంతమాగులూరు ఎస్సై పట్టాభిరామయ్య , గ్రామ నాయకులు మాజీ పీఏసీఎస్ చైర్మన్ దుద్దేల చినగాలయ్య, మండల సర్పంచుల సంఘ అధ్యక్షులు పుట్టవారిపాలెం సర్పంచ్ సన్నెబొయిన గురుబ్రహ్మం పాఠశాల ప్రధానోపాద్యాయులు దారా బాలయ్య లు గ్రామ నాయకులతో కలసి ప్రారంబించారు. ఏల్చూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ఉపాధ్యాయుడు ఎం.వీరేంద్ర పర్యవేక్షణలో ప్రారంభమైన ఈ పోటీలకు ఉమ్మడి ప్రకాశం, గుంటూరు ప్రస్తుత బాపట్ల, ప్రకాశం, పల్నాడు, గుంటూరు జిల్లాల నలుమూలల నుండి 26 టీంలు పోటీలకు నమోదు చేసుకోగా మొదటి రోజు 10 ట్రీంలు పోటీలలో తలపడ్డాయి. హోరా హోరీగా సాగిన ఈ పోటీలలో పల్నాడు జిల్లా గోకనకొడ 7బులెట్స్ టీం ప్రత్యర్ది టీం ఏల్చూరు అన్నవరం టీం పై విజయం సాదించింది. రెండ బ్యాచ్లో ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం ఈదర టీం ప్రత్యర్ది టీం గోకనకొండ బాల టీంపై విజయం సాదించింది. మూడవ బ్యాచ్లో ఏల్చూరు పవన్ టీం ప్రత్యర్ది టీం బల్లికురవ మండలం రామాంజనేయ పురం టీం పై విజయం సాదించింది. నాల్గవ బ్యాచ్లో కొమ్మాలపాడు టీం ప్రత్యర్ది టీం నెహ్రూనగర్ కాలనీ టీం పై విజయం సాదించింది. ఐదవ బ్యాచ్లో గోకనకొండ 7బులెట్స్ టీం ప్రత్యర్ది టీం కొమ్మాలపాడు టీం పై విజయం సాదించింది. ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 6.0 గంటలవరకు సాగిన పోటీలకు న్యాయనిర్ణేతలు( అంపైర్లు)గా అద్దంకి మండలం దర్మవరం ఉన్నత పాఠశాల క్రీడా ఉపాధ్యాయుడు యు.మధు, పల్నాడు జిల్లా నాగులవరం ఉన్నత పాఠశాల క్రీడా ఉపాధ్యాయుడు రంగారావు, వినుకొండ మండలం చీకటీగలపాలెం మోడల్ స్కూల్ క్రీడా ఉపాధ్యాయుడు పాపారావు, నర్సరావుపేట రూరల్ మండలం కేసానుపల్లిలోని ఎంఎం కళాశాల పిజికల్ డైరెక్టర్ శంకర్లు వ్యవహరించారు. ఈ పోటీలు మంగళ, బుధవారాలతో ముగుసప్తాయని కనుమ పండుగ రోజున విజేతలకు బహుమతి ప్రధానం ఉంటుందని నిర్వహణ కమిటి తెలిపింది.


### విజేతలకు బహుమతులు – దాతలు

మొదటి బహుమతి – రు.30,116లు కొల్లి శెట్టి మస్తాన్‌రావు , సంతమాగులూరు మండల ర్యావైశ్యసంఘం అధ్యక్షులు,ఏల్చూరు, రెండవ బహుమతి రు.20,116లు ఏల్చూరు యువనాయకులు బండారు వెంకటేష్ మరియు బాండారు బ్రదర్స్, మూడవ బహుమతి రు.10,116 షేక్ బాలసైదా ఏల్చూరు ముస్లిం నాయకులు మరియు డిష్ నిర్వాహకులు అందజేస్తున్నారిన గ్రామస్తుల సహకారంతో ప్రత్యేక బహుమతులు నిర్వహణ ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహణ కమిటి తెలిపింది.

## పుట్టవారిపాలెం సాంప్రదాయ బద్దంగా భోగి వేడుకలు

### – గురుయాదవ్ యూత్ ఆధ్వర్యంలో వివిధ పోటీలు – బహుమతుల ప్రధానం

**సంతమాగులూరు /అద్దంకి రూరల్ జనవరి 13, ప్రభాతవార్త**



సంతమాగులూరు మండలం పుట్టవారి పాలెం గ్రామంలో సోమవారం తెలుగు వారి సాంద్రాయ పండుగ సంక్రాంతి ఆరంభం భోగి పండుగ వేడుకలు సాంప్రదాయ బద్దంగా జరిగాయి. ఉదయం వేకువ జామునుండి ప్రతి యింటి ముందు కుటుంభ సభ్యులు అందరూ భోగి మంటలు వేసి వేడి నీళ్ల కాచుకుని స్నానాలు ఆచరించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మండల సర్పంచుల సంఘ అధ్యక్షులు సన్నెబొయిన గురుయాదవ్ యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో రామాలయ ఆవరణలో ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, కబడీ,టగ్గాఫ్‌వార్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంచి పెట్టారు. ఈ సందర్బంగా గ్రామ సర్పంచ్ గురుబ్రహ్మం మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలను సాంద్రాయంగా జరుపుకునేందు సహకరించిన గ్రామ పెద్దలకు , యువకులకు , పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్న వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో రూ.30 వేలు ఆర్థిక సహాయం

**గిద్దలూరు రూరల్, జనవరి 13 ప్రభాతవార్త**




దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సేకరించిన రూ.30వేల నగదును విదుద్ఘాతంతో గాయపడి హైదరాబాదులోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ధనరాజుకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సభ్యులు లొక్కు శరత్ బాబు సేకరించిన నగదును ధనరాజ్ వైద్యచికిత్సలు పొందుతున్న హాస్పిటల్‌కు వెళ్ళి ధనరాజ్‌ను పరామర్శించి అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ధిక సహాయం చేసిన ప్రతిఒక్క దాతకు, దివ్య హెల్పింగ్ హ్యాండ్స్ వారికి ధనరాజ్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్‌టియు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి

**మార్కాపురం రూరల్, జనవరి 13 ప్రభాతవార్త**



మార్కాపురం మండలం ఎస్టీయు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి చేతులమీదుగా క్యాలెండర్, డైరీ, స్టడీమెటీరియల్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఇందులో భాగంగా కాన్సెప్ట్ నందు పొందుపరిచిన పురివిప్పుతున్న అమరావతి, స్వర్ణాంధ్ర విజన్ 2047 సంబంధించిన కాన్సెప్ట్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన రీతిని కాన్సెప్ట్ ఎస్‌టియు వారు రూపొందించిన కాన్సెప్ట్ క్యాలెండరును అభినందించారు. అలాగే 10వ తరగతి విద్యార్థులకు రూపొందించిన స్టడీ మెటరీయల్ అందజేయడం పట్ల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయులు హక్కులతోపాటు కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎర్రయ్య, జిల్లా కార్యదర్శి ఈ హనుమంతారావు, మార్కాపురం మండల అధ్యక్షులు టివి రమణ, పెద్దారవీడు మండలశాఖ అధ్యక్షులు పగడాల మల్లిఖార్జునరావు, ప్రధాన కార్యదర్శి రంగా ద్వీపక్, తర్లుపాడు మండల ఎస్‌టియు బాధ్యులు రాజా రమేష్ బాబు, రంగస్వామిరెడ్డి, ఉపాధ్యాయులు నల్లబోతుల శ్రీనివాసులు, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన అప్పిశెట్టి ఉదయశంకర్

**గిద్దలూరు రూరల్, జనవరి 13 ,ప్రభాతవార్త**



గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం, జనసేనా, బిజేపి నాయకులు, కార్యకర్తలకు మరియు ప్రింట్ మరియు మీడియా మిత్రులకు గిద్దలూరు పట్టణ బిజేపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయశంకర్ సోమవారం సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని, గిద్దలూరు నియోజకవర్గ ప్రజలు విద్యా, ఉపాధి, వ్యవసాయ రంగాలలో ముందడుగు వేయాలని, ప్రతిఒక్కరు సుఖసంతోషాలతో తమ కుటుంబ సభ్యులతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలు వాహనాలపై ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని, ముఖ్యంగా యువత వాహనాలపై అతివేగంగా వెళ్లకుండా నిబంధనలు పాటిస్తూ ప్రయాణం చేయాలని ఆయన సూచించారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ముత్తుముల దంపతులు

**కొమరోలు, జనవరి 13 ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగ సందర్భంగా తొలిరోజు భోగి పండుగ సందర్భంగా సోమవారం ఉదయం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మండలంలోని హనుమంతరాయునిపల్లె గ్రామంలో వెలసిన తమ ఇంటి ఇలవేల్పు శ్రీ అభయ వీరాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రదక్షిణలు చేసి స్వామివారికి పండ్లు, ఫలహారాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, గిద్దలూరు నియోజకవర్గం అభివృద్ధిపథంలో ముందుకు సాగాలని ఆయన భగవంతున్ని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వెంట ఆయన కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సంక్రాంతి రంగవల్లికల పోటీలు

### – అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు

**చిన్నగంజాం, జనవరి 13, ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగను పురష్కరించుకుని రాష్ట్ర స్థాయిలో గ్రామ సంక్రాంతి సంబరాల కమిటీ, లాయిడ్ ఫార్మ్ ఎండీ విక్రమ నారాయణ , సర్పంచ్ ద్వీప్తి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి రంగవల్లికల పోటీల్లో మహిళలు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ ఉట్టిపడే విధంగా చక్కటి ముగ్గులు వేసి రంగులద్ది చూపరులను ఆకట్టుకునేలా ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. రంగోలి పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు మండల టీడీపీ నాయకులు, సంబరాల కమిటీ సభ్యులు, అతిధులు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతిగా మండలంలోని మున్నంవారిపాలెంకు చెందిన నిదర మాదవి రూ.55,555లు, ద్వితీయ బహుమతిగా గొనసపూడికి చెందిన బొప్పన సురేఖ, చీరాలకు చెందిన వి.సుప్రజ రూ.25,555, తృతీయ బహుమతిగా విజయవాడకు చెందిన ఏ.లత, పందేళ్ళపల్లికి చెందిన ఏ.కోటేశ్వరమ్మ, వి.వెంకట ఇందులకు రూ.10,555లు బహుమతులను కార్యక్రమ అతిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పోద వీరయ్య చౌదరి, బాపట్ల జిల్లా టీడీపీ వాణిజ్య విభాగ అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీహరి, జిల్లా టీడీపీ కార్యదర్శి బత్తుల శ్రీనివాసరావు, గ్రామ పార్టీ టీడీపీ అధ్యక్షుడు పోద శేషగిరిరావు, సంబరాల కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన కబడ్డీ పోటీలు

**సంతమాగులూరు, జనవరి 13, ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగ సందర్భంగా సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామంలో ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు సోమవారం అట్టహాసంగా ప్రారంభ మయ్యాయి. ఏల్చూరు గ్రామ పెద్దలు, యువత ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో పోటీలను ఏర్పాటు చేశారు. అతిధిగా సంతమాగులూరు పీఎస్ ఎస్సై పట్టాభి రామయ్య హాజరయ్యారు. ముందుగా కమిటీ నిర్వాహకులు అతిధులు, దాతలకు క్రీడాకారులకు ఘన స్వాగతం పలికారు. గ్రామ పెద్దలతో కలిసి ఎస్సై కబడ్డీ పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. మూడు జిల్లాల నుంచి 26 జట్లు పేర్లు నమోదు కాగా, తొలి రోజు 10 జట్లు తలపడ్డాయి. ఏల్చూరులో రెండు టీమ్‌లు, కొమ్మాలపాడు, నెహ్రూనగర్ కాలనీ, అద్దంకి రామాంజనేయపురం,వీరాటం, నాగులవరం,ఈదర,గోకనకొండ జట్లుపాల్గొన్నాయి. పోటీలు రసవత్తరంగా జరిగాయి. పరిసర ప్రాంతాలు నుంచి క్రీడాభిమానులు భారీగా తరలివచ్చి ఆసక్తిగా తిలకించాఉ. కమిటీ వారు దూర ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులకు వసతి, భోజన సదుపాయం కల్పించారు. మండల టీడీపీ నేతలు తేలప్రోలు రమేష్, దుద్దేలా గాలెయ్య, నక్క వెంకటేశ్వర్లు, పుట్టావారిపాలెం సర్పంచ్ గురు యాదవ్, దాతలు కొలిశెట్టి మస్తాన్‌రావు, బండారు వెంకటేష్, బాలసైదా పాల్గొన్నారు.

## హైపర్ ఆదిని కలిసిన జనసేన పార్టీ నాయకులు

**మద్దిపాడు, జనవరి 13, ప్రభాతవార్త**



బుల్లితెర, సినీ నటుడు, హాస్య రారాజు హైపర్ ఆదిని జనసేన పార్టీ నాయకులు సోమవారం నాడు మర్యాదపూర్వకంగా కలిశారు. చీమకుర్తి మండలం పల్లామల్లి గ్రామానికి చెందిన హాస్యనటుడు హైపర్ ఆది సంక్రాంతి సందర్భంగా తన స్వగ్రామానికి రావడం జరిగింది. ఈ క్రమంలో ప్రకాశం జిల్లా ఐటీ కోఆర్డినేటర్ యాదాల కోటేశ్వర రావు, మద్దిపాడు మండల జనసేన పార్టీ అధ్యక్షులు నున్నా బాల సుబ్రహ్మణ్యం పల్లామల్లి గ్రామంలోని ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు యాదాల కోటేశ్వరరావు, నున్నా బాలసుబ్రహ్మణ్యంలు హైపర్ ఆదిని శాలువా, బొకేతో సత్కరించారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**వెలిగండ్ల, జనవరి 13, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి మండల ప్రజలకు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగను అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రతి ఇంటా భోగభాగ్యాలు కలగాలని పాడి పంటలు అభివృద్ధి, ఆయు రారోగ్యాలతో అందరూ వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సంక్రాంతి, కనుమ, పండుగలను అందరూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా జరుపుకోవాలన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఆదిమూలపు సురేష్

**జరుగుమల్లి, జనవరి 13, ప్రభాతవార్త**



కొండపి నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులకు, జగనన్న అభిమానులకు కొండపి నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ వేళ, భోగభాగ్యాలతో అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో పసిడి పంటలతో ప్రతి ఇంటా మంచి జరగాలని ఆకాంక్షించారు.

## దత్త పాదుకాక్షేత్రంలో ఘనంగా దత్త విజయానంద తీర్ద స్వామి 48వ జన్మదిన వేడుకలు

### – 200 మంది పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ

**అద్దంకి రూరల్ ,జనవరి 13, ప్రబాతవార్త**



అద్దంకి పట్టణంలోని దత్త పాదుకాక్షేత్రంలో దత్త విజయానంద తీర్ద స్వామి 48వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిపారు. దర్మవరపు శ్రావన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మైసూర్ నుండి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాదరేను, 12వ వార్డు కౌన్సిలర్ అత్తులూరి రమేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత 11 సంవత్సరాలుగా నాగసూరి హనుమత్ ప్రాద్ కుటుంభ సభ్యుల సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పట్టణంలోని 200 మంది పారిశుద్యకార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

## రిజర్వాయర్ పనులు పూర్తి చేయకపోతే తీవ్రమైన ఆందోళన చేపడతాం

### – ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్

**మద్దిపాడు, జనవరి 13, ప్రభాతవార్త**



గుండ్లకమ్మ రిజర్వాయర్ పనులు జాప్యం జరిగితే రైతులతో భారీ ఎత్తున ఉద్యమం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు గుండ్లకమ్మ రిజర్వాయర్‌ను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బృందం పరిశీలించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు మరమ్మత్తులు అధికారులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు జగన్ ప్రభుత్వంలో తీవ్రమైన నిర్లక్ష్యం చేశారని మూడు గేట్లు కొట్టకపోయినా 9 నెలలు పాటు పట్టించుకోలేదన్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో ఎన్నో ఆందోళన చేపట్టామన్నారు. పాదయాత్రతో పాటు పోస్ట్ కార్డు ఉద్యమం కూడా చేపట్టామన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టును 700 కోట్లు ఖర్చు పెట్టి కనీసం రైతులకు తాగునీరు, సాగునీరు అందించలేని పరిస్థితిలో గతంలో వైసీపీ ప్రభుత్వం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం రావడంతోటే ప్రాజెక్టు గేట్లు పనులు ఆటంకం కలుగుతుందని తెలిపారు. అయితే ప్రభుత్వం 2005లో చంద్రబాబు ప్రభుత్వంలో 180 కోట్లకు ప్రాజెక్టు నిర్మించాలని భూమి పూజ చేశారని తెలిపారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి పరిపాలనలో 700 కోట్లు రూపాయలు విధులు వెచ్చించారని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో తాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని, అంబటి రాంబాబు సాగునీటి మంత్రిగా ఉన్నారని ఆయన పత్రికల ప్రకటనలు తప్ప ఎలాంటి పనులు చేతకాదన్నారు. అంబటి రాంబాబు గుండ్లకమ్మ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ప్రాజెక్టులో ఇసుక దోపిడి చేశారని ఆరోపించారు. అప్పటి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు సీపీఐ జాతీయ నాయకులు రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రాజెక్టులను సందర్శించి అప్పటి వైసీపీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చీమకుట్టినట్లు కూడా లేకుండా పోయిందన్నారు. ఐదేళ్ల కాలంలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు మరమ్మత్తులు చేపడతున్నారని తెలిపారు. కుడి, ఎడమ కాలువలు జంగిల్ క్లియరెన్స్ టెండర్‌ను పిలిచినట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపినట్లు చెప్పారు. కాలువలకు రెండున్నర కోట్లు నిధులతో టెండర్లు పిలిచినట్లు తెలిపారు. జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో గుండ్లకమ్మ ప్రాజెక్టును పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ప్రభుత్వం గేట్లు నిర్మాణంతో పాటు ఎఫ్ఆర్ఎల్ లెవల్ పూర్తి స్థాయిలో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు చెప్పిటన్లు ప్రభుత్వం రైతులకు సాగునీరుతో పాటు ఒంగోలు ప్రజలకు తాగునీరు అందించాలని తెలిపారు. గుండ్లకమ్మ ఆయకట్టు రైతు సంఘం అధ్యక్షుడు నారిపెద్ది వరహాల చౌదరి మాట్లాడుతూ గుండ్లకమ్మ గేట్లు పనులు బ్రేక్ అవ్వడం రైతుల ఆందోళన కలుగుతుందన్నారు. రైతులకు నీళ్ల అత్యవసరమన్నారు. పొగాకు శనగ పంటలు దెబ్బతింటాయన్నారు. స్థానిక శాసనసభ్యులు బియ్యం విజయ్ కుమార్ చొరువ తీసుకొని గుండ్లకమ్మ గేట్లు పనులు పూర్తి స్థాయిలో పరిష్కరించే విధంగా చొరువ తీసుకుని చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పావులూరి అంజయ్య, వి.కోటిరెడ్డి, చెరుకూరి వాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## హర్షం వ్యక్తం చేసిన గ్రానైట్ పరిశ్రమల యాజమాన్యం

**మద్దిపాడు, జనవరి 13, ప్రభాతవార్త**

గతంలో ఇచ్చిన పెండింగ్ బకాయిలు చెల్లించినందుకు కూటమి ప్రభుత్వానికి గ్రానైట్ పరిశ్రమల యాజమాన్యం సోమవారం కృతజ్ఞతలు తెలిపారు.గుండ్లపల్లి పారిశ్రామిక వాడ గ్రానైట్ పరిశ్రమల ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మండవ రత్నాకర్‌రావు మాట్లాడుతూ గతంలో కరోనా సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లాక్‌డౌన్ విధించిన నేపథ్యంలో మూడు నెలలు పరిశ్రమలు మూసి వేస్తామన్నారు. ఈ మూడు నెలల సమయంకు కనీసం కరెంటు ఛార్జీలు చెల్లిస్తామని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని,కానీఈ నాలుగు సంవత్సరాలు ఎదురుచూస్తున్నప్పటికి నిధులు జమ కాలేదన్నారు. నూతన కూటమి ప్రభుత్వం వచ్చి నిధులు విడుదలకు చొరువ తీసుకోవడంతో సోమవారం పరిశ్రమల బ్యాంకు ఖాతాలకు నిధులు జమ కావడం జరిగిందన్నారు. కష్టకాలంలో నిధులు జమ చేసి ఆదుకున్నందుకు చాలాసంతోషంగాఉందనిప్రభుత్వానికి ప్రత్యేకధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు.

## ఘనంగా భోగి పర్వదిన వేడుకలు




**బల్లికురవ, జనవరి 13, ప్రభాతవార్త**

భోగి పర్వదిన వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండి ఆడపడుచులు రంగురంగుల రంగవల్లికలతో ఇళ్ళ ముంగిట ముత్యాలముగ్గులను తీర్చిదిద్దారు. అంతకంటే ముందు భోగి మంటలతో సంప్రదాయాన్ని ఆహ్వానించారు. రంగురంగుల బట్టలు, గంటలు, గజ్జలతో అలంకరించిన ఎద్దుల సవ్వడులు, నువ్వులు బెల్లంతో చేసిన అరిసెలు, సాంప్రదాయ వంటల గుమగుమలతో పల్లె సీమలు పులకించిపోయాయి. శ్రమైక జీవన సౌందర్యానికి అద్దం పట్టే సంక్రాంతి పండుగ వేడుకలు ప్రతి సంవత్సరం వైభవంగా కొనసాగుతుంటాయి. మండలంలోని కొండాయపాలెం గ్రామంలో కోదండ రామస్వామి దేవాలయంలో ధర్మకర్త కక్కెర ఆంజనేయులు ఆధ్వర్యంలో గోదాదేవి కళ్యాణం నిర్వహించారు. అదే విధంగా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో లక్ష బిల్వర్చన కార్యక్రమం కొనసాగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా శివ ముక్కోటి వేడుకలు

**సంతనూతలపాడు, జనవరి 13, ప్రభాతవార్త**




సంతనూతలపాడులోని త్రిపురాంతక స్వామి ఆలయంలో సోమవారం నాడుశివ ముక్కోటి ఆరుద్రోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శివపార్వతులకు ఆలయ అర్చకులు ఎస్.బుజ్జిబాబు శర్మ తదితరులు ఆధ్వర్యంలో శవునికి అభిషేకాలు,పార్వతి అమ్మవాఇకి కుంకుమ పూజలు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ద్వార దర్శనం, ఆరుద్ర నక్షత్రం, గ్రామోత్సవ వేడుకలను నిర్వహించారు. ఉభయ దాతలుగా శిఘాకొల్లి కోటంశెట్టి కుటుంబీకులు శివముక్కోటి, ఆరుద్ర ఉత్సవానికి వ్యవహారించారు. ఎండోమెంటు, దాతలు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఎండోమెంట్ ఈవో ఎన్.నారాయణరెడ్డి దీనిని పర్యవేక్షించారు. భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాదాలను పంపిణీ చేశారు.

### క్యాటిల్ షెడ్స్‌ను ప్రారంభించిన దామచర్ల సత్య

**జరుగుమల్లి, జనవరి 13, ప్రభాతవార్త**



మండల పరిధిలోని రామచంద్రాపురం, చిర్రికూరపాడు గ్రామంలో సోమవారం క్యాటిల్ షెడ్స్‌ను మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి బాటలో పరుగులు పెడుతున్న మన కొండపి నియోజక వర్గంను చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని, ఇంకా అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, ఉపాధి హామీ పథకం ఏపీవో, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలకు సీపీఎం నిరసన

## – భోగి మంటలలో జీవో దగ్ధం



**మార్కాపురం, జనవరి 13, ప్రభాతవార్త**

సీపీఎం మార్కాపురం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపులో పెరిగిన విద్యుత్ ఛార్జీల భారంకు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని భగత్‌సింగ్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ, రాజ్యలక్ష్మీ కాలనీ, మున్సిపల్ ఆఫీసు వద్ద భోగి మంటలలో విద్యుత్ బిల్లులను, జీవోలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.సోమయ్య మాట్లాడుతూ విద్యుత్ చార్జీలను ప్రజలపై మోయలేనివిధంగా భారాన్ని మోపిందని, ఉపసంహరించుకోవాలని, ట్రూ ఆఫ్, ఫిక్స్ ఎనర్జీ, ఎఫ్‌బీపీసీఏ వంటి అదనపు ఛార్జీలను రద్దు చేయాలని అన్నారు. విద్యుత్ సంస్థల నష్టాలకు ప్రభుత్వమే కారణమని భారాలను ప్రజలపై మోపడాన్ని వారు వ్యతిరేకించారు. ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపడంలో వైసీపీ ప్రభుత్వానికి టీడీపీకి తేడా లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అదనపు ఛార్జీలను, విద్యుత్ ఛార్జీలను పెంచమని చెప్పి మాట తప్పడాన్ని ఆయన విమర్శించారు. ప్రభుత్వమే నష్టాలను భరించాలని, విద్యుత్ ఛార్జీలు పెంచవద్దని, పెంచిన ఛార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదానీతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం వాడుకున్న విద్యుత్‌కు ఛార్జీలు కాకుండా 2021 సంవత్సరం నుంచి 2024వ సంవత్సరం వరకు ప్రభుత్వ విధానాల ఫలితంగా వచ్చిన నష్టాలను ప్రజల భరించాలని ప్రభుత్వం చెప్తుంది. వాటి ఫలితంగానే విద్యుత్ ఛార్జీలు పెరగడం జరిగిందన్నారు. వీటిని రద్దు చేయాలని లేకపోతే గత ప్రభుత్వాన్ని పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందన్నారు. అధికారంలో వచ్చిన వెంటనే స్మార్ట్ మీటర్ల విధానాన్ని రద్దు చేస్తామని చెప్పి విధానంపై నోరు మెదపడం లేదని ఆయన అన్నారు. ప్రజలపై మోపిన విద్యుత్ ఛార్జీల భారాన్ని కూటమి ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ, పట్టణ కమిటీ సభ్యులు జవాజి రాము, ఎస్‌కే నన్నేసా, షేక్ మహబూబ్ భాషా, పొదిలి మల్లిఖార్జున, షేక్ రెహనా, కరిముల్లా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా విద్యుత్ బిల్లులు దగ్ధం



**కొనకనమిట్ల, జనవరి 13, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో కొనకనమిట్లలో విద్యుత్ బిల్లులను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమాన్ని సీపీఎం కార్యదర్శి పి.బాలనరసయ్య ఆధ్వర్యంలో చేపట్టారు.

# ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



**యర్రగొండపాలెం,జనవరి13,ప్రభాతవార్త**

యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగను అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలన్నారు.ప్రతి ఇంటా బోగభోగ్యాలు కలగాలని,పాడిపంటలు,అభివృద్ధి, ఆయురారోగ్యా లకు అందరూ వర్ధిల్లాని ఆకాంక్షిచారు. సంక్రాంతి, కనుమ పండుగలను అందరూ ఆనందంగా చేసుకోవాలన్నారు.రైతుల ఇంట సిరులు పండాలని ఆకాంక్షించారు.

# సంక్రాంతి శుభాక్షాంక్షలు తెలిపిన ఎరిక్షన్‌బాబు



**యర్రగొండపాలెం,జనవరి13,ప్రభాతవార్త**

తెలుగువారి అతి పెద్ద పండుగ సంక్రాంతి పురస్కరించుకుని య ర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ప్రజలకు సంక్రాంతి,కనుమ శుభాక్షాంక్షలు తెలియజేశారు.నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి పండగను ఆనందంగా జరుపుకోవాలని, ఉత్సవాలను కన్నులపండుగా జరుపుకోవాలని ఆయన సూచించారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**యర్రగొండపాలెం,జనవరి13,ప్రభాతవార్త**

పట్టణంలోని గురుకుల పాఠశాల ఆవరణలో సంక్రాంతి సంబాలలో భాగంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం య ర్రగొండపాలెం నియెజకవర్గ ఎమ్మెల్యే, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత క్రీడా నైపుణ్యం పై ఆసక్తి కలిగించాలని మంచి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఒంగోలు మూర్తిరెడ్డి,కొప్పర్తి ఒబుల్‌రెడ్డి,ముడమంచు బాలగురయ్య, అరుణబాయి,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



**యర్రగొండపాలెం,జనవరి13,ప్రభాతవార్త**

యర్రగొండపాలెం తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో స్టేట్‌బ్యాంకు వద్ద ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన ముగ్గుల పోటీలలో అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా యర్రగొండ పాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు హజరైనారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేయడం జరిగింది.మొదటి బహుమతిని గూడూరి ఎరిక్షన్‌బాబు చేతుల మీదుగా అందజేశారు.రెండవ బహుమతి సిఐ సి.హెచ్.ప్రభాకర్‌రావు,మూడవ బహుమతిని ఎస్సై పి.చౌడయ్య చేతుల మీదుగా అందచేయడం జరిగింది.దాతలు మొదటి బహుమతి కొత్తమాసు సుబ్రమణ్యం,రెండవ బహుమతి తోటమహేష్‌నాయుడు,మూడవ బహుమతి పెళ్లమాళ్ల మల్లికార్జునరావు,కన్సలేషన్ బహుమతులను గోళ్లచిన్న వెంకటసుబ్బారావు,ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు చేకూరి సుబ్బారావు,కామేపల్లె వెంకటేశ్వర్లు, యం.మంత్రునాయక్,రెంటపల్లె సుబ్బారావు, వేగినాటి శ్రీను,చిదేళ్లనాగేశ్వరావు, సత్యనారాయణగౌడ్, షేక్.మస్తాన్‌వలి,తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సంక్రాంతి, భోగి పూజలు



**పెద్దదోర్నాల, జనవరి 13, ప్రభాతవార్త**

తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పర్వదినాన్ని మూడు రోజులు పాటు జరుపుకుంటారు. సోమవారం పెద్దదోర్నాలలో ప్రజలు భోగి మంటలు వేసి కాగారు. అదే క్రమంలో భక్తిశ్రద్దలతో దేవాలయాలు సందర్శించి పూజలు అందుకున్నారు. పెద్దదోర్నాల మండలం అత్తారింటికి వచ్చిన అల్లుళ్ళు పుట్టింటికి వచ్చిన కూతుర్లు మనుమళ్ల మనువరాలు కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో ఇల్లిల్లు కళకళలాడాయి. ఏపీ టూరిజం, అటవీశాఖకు చెందిన ఆట స్థలాలు చిన్నారుల ఆటపాటలతో నిండిపోయాయి. ఈ సంక్రాంతి భోగి పండుగ, ప్రతి ఇంట సిరిసంపదలు, భోగ భాగ్యాలను ప్రసాదించి ఇంటింటా వెలుగులు నింపాలని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ భోగి పండుగను వైభవంగా ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.

## పేద వృద్దులకు దుప్పట్లు పంపిణీ



**తాళ్లూరు, జనవరి 13, ప్రభాతవార్త**

మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడులో ఉన్న గుంటి గంగ ఆలయం వద్ద పేద వృద్దులకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. దర్శి మానవత స్వచ్చంద సేవా సంస్థ కన్వీనర్ కాపురం శ్రీనివాసురెడ్డి 25 మంది పేద వృద్దులకు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాపురం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పూర్తిగా దాతల సహాయ సహకారాలతో నడుస్తున్న సంస్థని, కావున మంచి హృదయం కలిగిన దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, డైరక్టర్ నెలకుర్తి రామాంజనేయులు,గోళ్ళపాటి శ్రీనివాసాచారి,బంధుమిత్రులు, ఆలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేశ్వరస్వామి ఆలయంలో శంఖతీర్థం



**మార్కాపురం, జనవరి 13, ప్రభాతవార్త**

శ్రీజగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో మార్గశిర బహుళ పాడ్యమి శివముక్కోటి పురష్కరించుకొని శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వరస్వామి వారికి సోమవారం ఉదయం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, నంది వాహన ఉత్సవం నిర్వహించారు. ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు. దర్శనార్థం విచ్చేసిన భక్తులకు అర్చకులు శంఖతీర్థంను అందజేశారు. అనంతరం విశేషంగా స్వామివారికి అన్నాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారి నగరోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి, ప్రధాన అర్చకులు వేలూరి ఆంజనేయశర్మ, అర్చకులు వరుణ్‌తేజ్ శర్మ, సిబ్బంది కలవలపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన డబుల్స్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్



**సంతనూతలపాడు, జనవరి 13,ప్రభాతవార్త**

సంతనూతలపాడు హైస్కూల్‌లోని ఇండోర్ స్టేడియం నందు ఈనెల 12న ఆదివారం సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు ఫ్లడ్ లైట్స్ వెలుతురు మధ్య సంతనూతలపాడు మండల స్థాయి డబుల్స్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్ ఘనంగా జరిగాయి. షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్స్‌ను సంతనూతలపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ వేజెండ్ల అజయ్‌బాబు ప్రారంభించారు. 30 టీమ్‌లు ఈ టోర్నమెంట్స్‌లో పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్స్‌ను అధ్యక్షులు బొడ్డు వెంకటరావు, ఆర్గనైజర్స్ కే.రజనీకాంత్ , బొద్దులూరి యల్లమందరావు, ఏ.అశోక్‌రాజు, ఎం.రామాంజనేయులు, నారాయణరెడి ్డలు పర్యవేక్షించారు. వీటికి ఎంపైర్స్ కుంచాల అంజయ్య, చెరుకూరి వెంకట సుబ్బయ్య, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావులు వ్యవహారించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను మైనంపాడుకు చెందిన టి.సంతోష్, టి.రామాంజనేయులు టీమ్, సంతనూతలపాడుకు చెందిన ఎం.కొండలరావు, షేక్ ఇస్మాయిల్ టీమ్, ఎం.రామాంజనేయులు, ఎస్‌కే మహబూబ్ జాన్‌లు సాధించారు. విజేతలకు 1,2,3 స్థానాలకు సంబంధించి దాతలు టీడీపీ నేత పొన్నం భాస్కరరావు 7116లను, బ్యాంకు ఉద్యోగి ఆబోతు అశోక్‌రాజు 5116 రూపాయలను, చీమకుర్తి నంది రెస్టారెంట్ యజమాని బొద్దులూరి యల్లమందరావు, 3116లు ఈ సందర్భంగా నగదును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, సంతనూతలపాడు టీడీపీ అధ్యక్షులు బొడ్డు శంకర్‌బాబు, మండల టీఎన్‌టీయుసీ అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు – గెలుపొందిన వారికి బహుమతులు

**దొనకొండ,జనవరి 13,ప్రభాతవార్త**

ప్రకాశంజిల్లా దొనకొండలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీల సంబరాలకు ఆహ్వానం తెలిపారు. దొనకొండ స్థానిక అడ్డరోడ్డులో పాపులమ్మ బావి వద్ద వేంచేసియున్న విజయాన్ని స్వామి దేవాలయం నందు 14వ తేదీ మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. గీతల ముగ్గులు,చుక్కల ముగ్గులు .గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి కుట్టుమిషన్,రెండో బహుమతి గ్రైండర్,మూడో బహుమతి డ్రెస్సింగ్ టేబుల్ ,నాలుగో బహుమతి మిక్సీ ,ఐదో బహుమతి కుక్కర్ .పోటీలో పాల్గొనే వారు ఎంట్రీ ఫీజు 50 రూపాయలు చెల్లించవలసి ఉంటుంది. పాల్గొన దలచిన వారు మధ్యాహ్నం మూడు గంటల తర్వాత పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి చీరలు ,స్టీల్ బిందె ఇవ్వబడును.సాయంత్రం నాలుగు గంటలకు యాంకర్ శ్రీమతి జ్యోతిచే మహిళలకు ప్రశ్నలు జవాబులు కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమాన్ని దాతలు సహకారంతో ఆలయ అభివృద్ధి కమిటీ ,ధర్మకర్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు.

# ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



**సింగరాయకొండ,జనవరి 13,ప్రభాతవార్త**

ప్రకాశంజిల్లా కొండపి నియోజకవర్గ ప్రజలకు ,నాయకులకు ,కార్యకర్తలకు ,శ్రేయోభిలాషులకు సోమవారం రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ వేళ భోగభాగ్యాలతో ,అష్ట ఐశ్వర్యాలతో ,ఆయురారోగ్యాలతో ,పాడిపంటలుతో ప్రతి ఇంట మంచి జరగాలని కోరుకుంటున్న ఆయన తెలిపారు.

## అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు



**కంభం రూరల్, జనవరి 13, ప్రభాతవార్త**

సాంప్రదాయ క్రీడలపేరుతో అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని కంభం ఎస్సై నరసింహారావు సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. కంభం సర్కిల్ పరిధిలోని బేస్తవారిపేట, అర్ధవీడు, కంభం మండలాల పరిధిలోని ప్రజలు కుటుంబ సభ్యులతో సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడిపందాలు, పేకాట, మాట్లా, గుడుగుడు వంటి జూదాలు నిర్వహించడం పూర్తి నిషేధమని తెలిపారు. సంక్రాంతి పండుగ సాంప్రదాయాలకు ప్రతీక అని మండల ప్రజలందరూ సాంప్రదాయ ఆటలు నిర్వహించుకోవాలని అన్నారు. మండల పరిధిలో పూర్తి స్థాయి పోలీస్ నిఘా ఉంటుందని ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా తక్షణమే మండళ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

### కంభం సిఐ మల్లిఖార్జున మాట్లాడుతూ....

సంక్రాంతి పండుగ సందర్భంగా ఎక్కడెక్కడ నుంచో ఊర్లకు వచ్చిన మైనర్ పిల్లలకు ద్విచక్రవాహనాలు ఇచ్చి ప్రోత్సహించిన యెడల ద్విచక్రవాహన యజమానులపై కఠిన చర్యలు తప్పవని కంభం సిఐ మల్లిఖార్జున హెచ్చరించారు. ద్విచక్రవాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని ప్రజలందరూ సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు.

# జనవిజ్ఞాన వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ



**మార్కాపురం రూరల్, జనవరి 13 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్డు నందుగల శ్రీ విద్యా కోచింగ్ సెంటర్‌లో సోమవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జేవివి నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచం మూఢ నమ్మకాలను విడిచిపెట్టి శాస్త్రీయ విజ్ఞానం వైపు, సైన్స్ పట్ల ఆసక్తితో ముందుకెళ్ళటంలో జనవిజ్ఞాన వేదిక కృషి అనిర్వచనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల రవికుమార్, ఉదయగిరి వెంకటరావు, ఆర్ విప్లవ కుమార్, గుండాల ముక్తేశ్వరరావు, పి కోటిమోహన్, శ్రీవిద్యా కోచింగ్ సెంటర్ నిర్వాహకులు చక్కిలం శ్రీధర్, కైతా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు ప్రధానం



**సంతమాగులూరు, జనవరి 13, ప్రభాతవార్త**

పుట్టావాఇపాలెం(అడ్డరోడ్డు) గురుమదవ్ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సోమవారం ఆటల పోటీల నిర్వహించారు. విజేతలకు మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సన్నెబోయిన గురుబ్రహ్మం యాదవ్ బహుమతులను ప్రధనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన తిరుప్పావై ప్రవచనాలు





**ఒంగోలు – ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్య ప్రబంద ప్రాజెక్టు ఆధ్వర్యంలో గాంధీరోడ్డులోని గీతా మందిరంలో 30 రోజుల నుంచి ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు,స్వర్ణకంకణ గ్రహీత పొన్నూరు వేంకట శ్రీనివాసులుచే నిర్వహిస్తున్న తిరుప్పావై ప్రవచనం అత్యంత భక్తిశ్రద్దలతో ముగిసింది. ఫలశృతికి సంబంధించిన 30వ పాశురంలోని అంతరార్థాలను ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు వివరించారు. గోదాదేవి ధనుర్మాస వ్రతాన్ని నిర్వహించి శ్రీరంగనాధుడితో ఐక్యమైన రోజు భోగి పండుగా జరుపుకుంటామని అన్నారు. జీవాత్మను పరమాత్మలో ఐక్యం చేసేది తిరుప్పావై వ్రతం అని తెలిపారు. మాల మార్పిడి చేసి గోవిందనాధుల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు ,పద్మావతి దంపతులను గీతా మందిరం అధ్యక్షులు తాతా శ్రీనివాసులు,భక్త బృందం కృష్ణ,సురేఖ,దోగుపత్తి సుబ్రహ్మణ్యం ,రాజేశ్వరి ,మువ్వల సుబ్బారావు,విజయలక్ష్మి గుర్రం రాజేష్,ఘనంగా సత్కరించారు. చిన్నారులకు భోగి పళ్ళు పోశారు.

# వైభవంగా గోదాదేవి కళ్యాణం



**సింగరాయకొండ,జనవరి 13,ప్రభాతవార్త**

మండలంలో దక్షిణ సింహాచలంగా ప్రసిద్దిగాంచిన పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సోమవారం భోగి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉదయం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి మూల విరాట్‌కు ప్రత్యేక పూల అలంకరణతో విశేష పూజలు చేశారు. సాయంత్రం లక్ష్మీనరసింహస్వామి ,గోదాదేవి కళ్యాణాన్ని వేద పండితులు ఉదయగిరి సుదర్శనచార్యులు,విక్కిరాల లక్ష్మీనరసింహచార్యులు మంత్రోచ్ఛారణలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా నేడు గ్రామోత్సవం ,కనుమ సందర్భంగా తెప్పోత్సవం,పారువేట ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ కృష్ణవేణి ,ఆలయ అర్చకులు ఉదయగిరి వెంకట శేషలక్ష్మి నరసింహాచార్యులు,ఉదయగిరి లక్ష్మీ నరసింహాచార్యులు ,ఉభయదాతలు ,భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోదాదేవి శ్రీరంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవము





**దొనకొండ,జనవరి 13,ప్రభాతవార్త**

శ్రీ గోదాదేవి శ్రీరంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవములు ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి పంచామృత అభిషేకాలు సహస్రనామార్చనలు ఆశ్రమంలో వేంచేసియున్న దేవి దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు ఆశ్రమ ఉత్తర ద్వావార పూజ 10 గంటల నుండి శ్రీ గోదాదేవి రంగనాథస్వామిలకు ప్రత్యేక అలంకారాలు ప్రత్యేక పూజలు చేసి అంగరంగ వైభవంగా కళ్యాణ ఉత్సవములను నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉభయదాతలు పెద్దనపాలెం గ్రామ వాస్తవ్యులు చిన్నబోయిన పాపయ్య సుజాత లక్ష్మి దండూరి చిన్న గురవయ్య ,కోటేశ్వరమ్మ దంపతులు వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. మకర సంక్రాంతి సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని శ్రీ భైరవానందస్వామి తెలియజేశారు.

# సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు





**సీఎస్‌పురం, జనవరి 13, ప్రభాతవార్త**

తెలుగువారి పెద్ద పండుగను సంక్రాంతిని పురష్కరించుకుని వైఎస్సార్‌సీపీ నాయకులు మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మేకల శ్రీనివాసులు యాదవ్, అయ్యలూరివారిపల్లె సర్పంచ్ ముత్యాల భారతీ, నారాయణరెడ్డిలు మాట్లాడుతూ ప్రజలు సరదాలను తెచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని, ప్రతి ఇంటా భోగభాగ్యాలు, సిరి సంపదలు తులతూగాలని ఆకాంక్షింస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్రాంతి, కనుమ ప్రతి ఇంట కాంతులు నింపాలి





**సీఎస్‌పురం, జనవరి 13, ప్రభాతవార్త**


తెలుగువారి పెద్ద పండుగను సంక్రాంతిని పురష్కరించుకుని వైఎస్సార్‌సీపీ నాయకులు మండల, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డిలు మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సరదాలను తెచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని, ప్రతి ఇంటా భోగభాగ్యాలు, సిరి సంపదలు తులతూగాలని ఆకాంక్షింస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## మండల ప్రజలకు కదిరి సంక్రాంతి శుభాకాంక్షలు

**సీఎస్‌పురం, జనవరి 13, ప్రభాతవార్త**

మండల ప్రజలకు మండలంలోని శీలంవారిపల్లె కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి, కనుమ పండుగలు ప్రతి ఇంటి ఆనందోత్సహాలు నింపాలని, ప్రతి ఇంటా సిరిసంపదలు చేకూర్చాలని ఆకాంక్షించారు.

## మండల ప్రజలకు సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు




**సీఎస్‌పురం, జనవరి 13, ప్రభాతవార్త**

మండల ప్రజలకు సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ భాషా శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి, కనుమ పండుగలు ప్రతి ఇంటి ఆనందోత్సహాలు నింపాలని, ప్రతి ఇంటా సిరిసంపదలు చేకూర్చాలని ఆకాంక్షించారు.









## కమనీయంగా గోదాదేవి ,శ్రీ రంగనాధుల కళ్యాణము

**ఒంగోలు –ప్రభాతవార్త**

సంతపేట సాయిబాబా మందిరంలో మహిళా యువసేన అధ్యక్షురాలు దామచర్ల ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరుప్పావై ప్రవచనాలు ఘనంగా ముగిసాయి.టీటీడి ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు నెల రోజులుగా తిరుప్పావై ప్రవచనం చేశారు. 30వ పాశురం ప్రవచన ంతో ధనుర్మాస వ్రతాన్ని ముగించారు. అనంతరం ప్రముఖ వేద పురోహితులు బ్రహ్మశ్రీ మతంపల్లి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో గోదా ,శ్రీ రంగనాధుల కళ్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని పర్యవేక్షించారు. సంతపేట సాయిబాబా మందిరం అధ్యక్షులు అళహరి చెంచలరావు కార ్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది.

## ఆనందోత్సాహాల మధ్య గాంధీ నగర్‌లో ముగ్గుల పోటీలు

**చీమకుర్తి, జనవరి 13, ప్రభాతవార్త**



చీమకుర్తి పట్టణం గాంధీనగర్లో, మాజీ ఏఎంసీ చైర్మన్ డాక్టర్ మారం వెంకారెడ్డి ఆధ్వర్యంలో సంక్రాతి పండుగ సందర్భంగా ముగ్గులు పోటీలను నిర్వహించడం జరిగింది. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన మారం వెంకారెడ్డి, కోటా రాములు, చింతగింజల అశోక్, ఆలపాటి నరసింహారావు, చుంచు పెద్ద సుబ్బయ్య, నారాయణ చిరంజీవి, నుసుము అశోక్ రెడ్డి, అంజిరెడ్డి, భాస్కర్, శీలం శివకృష్ణ, శీలం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ ముగ్గులలో మొదటి స్థానం పొందిన ప్రవీణ కి రిఫ్రీజీరేటర్ ను, 2వ బహుమతి వాషింగ్ మెషిన్ ను అనిత కి, 3 వ బహుమతి గా డ్రెస్సింగ్ టేబుల్ ను అంజలి కి, 4 వ బహుమతి గా టేబుల్ టాప్ గ్రైండర్ ను లక్ష్మీకి, 5 వ బహుమతి గా మిక్సర్‌ను సునీత కి, 6 వ బహుమతి గా స్టాండ్ ఫ్యాన్ ను నీరజ కి, 7 వ బహుమతి గా రైస్ కుక్కర్ ను అపర్ణలకు అందించడం జరిగింది. మరియు ఈ ముగ్గులు పోటీ లలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కానసొలేషన్ బహుమతి గా చీరలు ఇవ్వడం జరిగింది. ప్రజలు ఏంతో సంతోషకదాయకముగా భావించి తిలకించడానికి ఆనందోత్సాహముతో పిల్లలు పెద్దలు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## వేడుకగా గోదా తిరు కళ్యాణ మహోత్సవం..

**చీమకుర్తి, జనవరి 13, ప్రభాతవార్త**



చీమకుర్తి మండలం కాందూరి వారి అగ్రహారంలో వేంచేసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం గోదా తిరు కళ్యాణ మహోత్సవం అత్యంత వేడుకగా జరిగింది. ధనుర్మాస మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ జీర్ణోద్ధరణ కైంకర్య పోషకులు, కృష్ణ సాయి గ్రూప్ అధినేతలైన శిద్దా వెంకట్రావు, హైమావతి కుటుంబ వారసులు వెంకటేశ్వరరావు,



సూర్య కుమారి, ప్రకాష్ రావు,జయశ్రీ, హను మంతరావు,పుష్ప లత, భరత్,ప్రవల్లిక కుటుంబ సభ్యులతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారి ఉత్సవ మూర్తులను ప్రత్యేక వేదికపై ఉంచి, కర్నూలు పండగ కళ్యాణాన్ని నిర్వహించారు. భక్తుల పెద్ద సంఖ్యల హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. అన్న ప్రసాద వినియోగాన్ని అందించారు.

## భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు తగులబెట్టి సిపిఎం నిరసన

**చీమకుర్తి, జనవరి 13, ప్రభాతవార్త**



విద్యుత్ చార్జీల పెంపు, ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజల మీద భారాలు వేయటానికి సిపిఎం పార్టీ నిరసన తెలిపింది. ఆ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు భోగిమంటల్లో విద్యుత్ బిల్లులు వేసి నిరసన తెలియజేయాలని పిలుపులో భాగంగా చీమకుర్తి మండలంలో వివిధ ప్రాంతాల్లో భోగి మంటల్లో విద్యుత్తు బిల్లులు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు పమిడి వెంకట్రావు, పూసపాటి వెంకటరావు, మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకొస్తే కరెంటు చార్జీలు పెంచబోమని చెప్పి,ఇప్పుడు ట్రూ అప్ చార్జీలు అమలు చేస్తుందని, స్మార్ట్ మీటర్లు బిగించి మరింత భారాలు మోపటానికి ప్రయత్నం చేస్తుందని, వ్యవసాయానికి కూడా స్మార్ట్ మీటర్ బిగించడానికి ప్రయత్ని స్తుంది విమర్శించారు. ఇంకోవైపు అదాని కంపెనీలకి అనుకూలమైన విధానాల అమలు చేస్తూ ప్రజల మీద భారాల మోపుతున్నారని.ఈ విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బెజవాడ శీను, కొల్లూరి వెంకటేశ్వర్లు, ఎన్.కృష్ణయ్య, కె.చిన్నపరెడ్డి, ఎస్.ఆదినారాయణ, ఎన్.శ్రీను, కె.శ్రీనివాసరెడ్డి, పి సురేష్, పి రామారావు స్థానిక యువత పాల్గొన్నారు

## బూచేపల్లి నివాసంలో భోగి వేడుకలు

**చీమకుర్తి, జనవరి 13, ప్రభాతవార్త**




జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ల నివాసంలో సోమవారం తెల్లవారుజామున భోగి పండుగ వేడుకలు ఆరంభమయ్యాయి. చీమకుర్తి గాంధీనగర్ లోని వారి నివాసంలో ఆరు బయట రంగవల్లులు వేసి, మధ్యలో భోగి మంటలకు సంబంధించిన



కట్టెలను ఉంచి బాణాసంచా కాలుస్తూ భోగిమంటల వేడుకలను డాక్టర్ బూచేపల్లి ప్రారంభించారు. మేళతాళాల మధ్య గంగి రెద్దుల నృత్యం చేశాయి. డాక్టర్ బూచేపల్లి సతీమణి నందిని, చిన్నపరెడ్డి మస్తాన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ భోగి పండుగ సందర్భంగా ప్రజలు భోగ భాగ్యాలతో విలసిల్లా లని, అందరు సంతోషంగా గడపాలని కోరారు. తెలుగువారు ఎంతో ఘనంగా జరుపుకునే పెద్ద పండుగ భోగి,సంక్రాంతి, కనుమ వారి వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని కోరుతూ జిల్లా ప్రజలకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులకు, జడ్పీటీసీ సభ్యులకు, బూచేపల్లి కుటుంబం శుభాకాంక్షలు తెలిపింది.

## శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా తెప్పోత్సవం

**చీమకుర్తి, జనవరి 13, ప్రభాతవార్త**





కాందూరి వారి అగ్రహారంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో అత్యంత భక్తిశ్రద్ధ లతో ఘనంగా జరిగిన తెప్పోత్సవం. ఈ దేవస్థానం ప్రాంగణం బయట చెరువులో, ప్రత్యేకంగా తయారు చేసిన పడవలో స్వామివారి ఉత్సవ మూర్తులను ఉంచి, అలంకరించి విద్యుత్ లైట్ల వెలుగులో తెప్పోత్సవాన్ని కృష్ణ సాయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేతలు శిద్దా కుటుంబికులు నిర్వహించారు.

## విద్యుత్ బిల్లులు దహనం చేస్తూ నిరసన

**కనిగిరి, జనవరి 13, ప్రభాతవార్త**



కనిగిరి పట్టణంలోని ఒకటో వార్డులో సోమవారం భోగి పండుగను పురస్కరించు కుని సీపీఎం కనిగిరి పట్టణ కమిటీ కార్యదర్శి పీసీ కేశవరావు ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీల పెంపుదలను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. పీసీ కేశవరావు విద్యుత్ బిల్లులను భోగి మంటలలో వేసి దహనం చేసి తమ నిరసనను తెలియజేశారు. అధికారంలోకి రాకముందు విద్యుత్ ఛార్జీలను పెంచబోమని వైసీపీ ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపిందని చెప్పిన మాటలు మరిచిపోయి అధికారంలోకి వచ్చినాక కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ బిల్లుల భారాన్ని మోపిందన్నారు. విద్యుత్ బిల్లులు తగ్గించే విధంగా చర్యలు చేపట్టకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మాలకొండయ్య, నరేంద్ర, ఏడుకొండలు,లక్ష్మీ ప్రసన్న, పిచ్చయ్య పాల్గొన్నారు.

## భోగి వేడుకలు సందర్భంగా ప్రత్యేక పూజలు

**కనిగిరి, జనవరి 13, ప్రభాతవార్త**



కనిగిరి సాయిబాబా దేవస్థానం నందు 13వ తేదీ సోమవారం భోగి పండుగ సందర్భంగా ఉదయం స్వామివార్లకు అభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహించడమైనది. చిన్న పిల్లలకు భోగి పండ్లు పోయు కార్యక్రమం జరిగినది. అనంత రం వేద పండితులచే ఆశీర్వచనం చేశారు. శ్రీ గోదా రంగనాథ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం జరుగును. తదుపరి తీర్థ ప్రసాదాల వినియోగం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, వీసీ రామశాస్త్రి, ఏసీ చెంచులు, మండల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మాదిగ ఉద్యోగుల సమైక్య క్యాలెండర్ ఆవిష్కరణ

**చీరాల టౌన్, జనవరి 13, ప్రభాతవార్త**



మాదిగ ఉద్యోగుల సమైక్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానిక చీరాల అంబేద్కర్ భవనంలో మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ఉపాధ్యక్షులు బొంత ఏసుదాసు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అంబేద్కర్ భవనం నందు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఈఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు వంగెవరపు రమేష్ మాదిగ అధ్యక్షత వహించారు. ముందుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సీనియర్ నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు మంద జగన్నాథం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాదిగ ఉద్యోగులు మరింత సంఘటితం కావాలని చీరాల ప్రాంతంలోని మాదిగ ఉద్యోగులు మాదిగ ఉద్యోగుల సమైక్యాలో సభ్యులుగా చేరాలని మన్యశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న పోరాటానికి ఉద్యోగులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని మాదిగ చిరకాల లక్ష్యమైన ఎస్సీ వర్గీకరణ సాధించుటకు అన్ని విధాలుగా అండదండలు ఇవ్వాలని, దానికి అనుగుణంగా ప్రతి ఒక్క మాదిగ ఉద్యోగులు సహకరించాలని ఉద్యమాల్లో పాలుపంచుకోవాలని వారు అన్నారు. అనంతరం మాదిగ ఉద్యోగుల సమైక్య నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ బాపట్ల జిల్లా అధ్యక్షులు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య మాదిగ, ప్రకాశం జిల్లా ఎంఈఓఎఫ్ అధ్యక్షులు కత్తి ఐజక్ మాదిగ, బాపట్ల జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దొడ్డ వందనం మాదిగ, ఎంఈఎఫ్ అధ్యక్షులు వంగవరపు రమేష్, చీరాల నియోజకవర్గం ఎంఈఎఫ్ అధ్యక్షులు తేల రమేష్ మాదిగ, గౌరవ అధ్యక్షులు బండి బిక్షాలు, నాయకులు పిడతల అభిషేక్, దుడ్డు సైమన్, తేళ్ల రాంబాబు, తేళ్ల వీరశేఖర్, రెబ్బవరపు అశోక్, ముంగర రాజా, రావినూతల నాగేశ్వరరావు, తేళ్ల అశోక్, తెళ్ళ రాంబాబు, స్టాలిన్, మాధవ్, రాజేష్, కిషోర్, కొండయ్య, ముంగర పోలయ్య, దుడ్డు జార్జి, సాల్మన్, దొక్కా మాల్యాద్రి, జడ మోషే, ముంగర అనిల్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## 12 మంది పేకాట రాయుళ్ల అరెస్టు

**వేటపాలెం, జనవరి 13, ప్రభాతవార్త**



సంక్రాంతి ముసుగులో జరిగే అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మొయిన్ సూచనలతో కోడిపందాలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేసేందుకు చీరాల సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వేటపాలెం మండల పరిధిలోని విజ్ఞేశ్వర కాలనీలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు వారి సిబ్బంది పేకాట శిబిరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకొని వారి నుండి రూ.16,100 నగదును సీజ్ చేశారు.

## వాడరేవులో ఘనంగా సామూహిక సాగర హారతి


**చీరాల టౌన్, జనవరి 13, ప్రభాతవార్త**



చీరాల వాడరేవు నందు ఘనంగా పౌర్ణమి సామూహిక సాగర హారతి కార్యక్రమాన్ని హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అర్చక స్వాములు, వేద పండితులు కారంచేటి నగేష్ కుమార్, వింటా వెంకటేష్, చక్రవర్తి, కార్తీక్ శర్మల ఆధ్వర్యంలో స్పటిక శివలింగానికి పంచ అమృతాలతో అభిషేకం మంత్రపుష్పం, సామూహిక సాగర హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక రాష్ట్ర సమయోజక్ వెంగళరావు పాల్గొని పంచామృత అభిషేకం సాగర హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో చీరాలలో ఘనంగా సాగర హారతి కార్యక్రమం నిర్వహిస్తున్న హిందూ బంధువులు ఐక్యతగా కలిసి ఉండి సనాతన ధర్మాన్ని పాటించాలని వారు భక్తులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హిందూ చైతన్య వేదిక నాయకులు డాక్టర్ తాడివలస దేవరాజు, బండారు జ్వాల నరసింహ, నాగేశ్వరరావు, పిక్కి నారాయణ, గురవయ్య, రామకృష్ణ, వాడరేవు, టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హరిదాసులకు దుప్పట్లు అందజేసిన రాధా రంగా మిత్ర మండలి కిరణ్‌బాబు

**చీరాల, జనవరి 13, ప్రభాతవార్త**



హిందువుల నమ్మకం ప్రకారం హరిదాసు అనగా పరమాత్మతో సమానం మనుషులు ఇచ్చే ధానధర్మాలు అందుకొని వారికి ఆయురారోగ్యాలు భోగభాగ్యాలు కలగాలని దివించారు. హరిదాసులు. ప్రాచీనమైనటువంటి సంప్రదాయాన్ని ఈ రోజుకి కాపాడుకుంటూ వచ్చేది ఒక హరిదాసులు మాత్రమే. అట్టి హరిదాసుని గౌరవించు కోవడం వారికి దానం చేయటం చాలా మంచిది. అందులో భాగంగా ఇవ్వాళ హరిదాసులకి నాషాపులో గౌరవించుకుని దుప్పట్లు స్వీట్స్ పంచడం జరిగిందని రాధా రంగా మిత్ర మండలి ప్రెసిడెంట్ గోకుల కిరణ్‌బాబు తెలిపారు.

## భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు దగ్ధం

**చీరాల టౌన్, జనవరి 13, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపిన విద్యుత్ భారాలు రద్దు చేసిందని కోరుతూ సోమవారం భోగి పండుగ సందర్భంగా చీరాల గాంధీ నగర్‌లో సీపీఎం కార్యకర్తలు విద్యుత్ బిల్లులను భోగి మంటల్లో తగలబెట్టి వినూత్న నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఎం చీరాల ఏరియా కార్యదర్శి ఎన్.బాబురావు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోము, స్మార్ట్ మీటర్లు వప్పందాన్ని రద్దు చేస్తాము, కూటమి నేతలు అధికారంలోకి వచ్చిన ఏడు నెలలో రెండు సార్లు విద్యుత్ చార్జీలుపెంచి 15 వేల కోట్లు భారాన్ని ప్రజలపై మోపారని అన్నారు. విద్యుత్ బిల్లులు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వసంతరావు అధ్యక్షత వహించగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పి.కొండయ్య, పి.ప్రభాతి, స్థానిక నాయకులు బి.శ్రీను, బి.సుబ్బారావు, ఎన్.శ్రీను, వెంకటేశ్వర్లు, శేషయ్య, జి.కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## 8మంది పేకాటరాయుళ్లు అరెస్టు

**చీరాల, జనవరి 13, ప్రభాతవార్త**



సంక్రాంతి ముసుగులో జరిగే అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసి ఉద్దేశంతో జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ మొయిన్ సూచనలతో కోడిపందాలు, జూదం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేసేందుకు చీరాల సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో చీరాల రెండో పట్టణ పోలీసు స్టేషన్ ఎస్సై నాగ శ్రీనుకు రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు స్టేషన్ సిబ్బందితో కలిసి సోమవారం కొత్తపేట ప్రసాద్ నగర్‌లోని ఒక ఇంటిలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.4320 నగదు సీజ్ చేయడం జరిగింది.

## పలువురిని పరామర్శించిన దామచర్ల సత్య

**జరుగుమల్లి, జనవరి 13, ప్రభాతవార్త**



మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన గొల్లపూడి నాగరత్నమ్మ, ఎం.వెంకట రామారావును ఏపీ రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య సోమవారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసాఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఊరూరా సంక్రాంతి సంబరాలు

**కురిచేడు, జనవరి 13, ప్రభాతవార్త**



మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు సోమవారం నాడు భోగి పండుగతో ప్రారంభమయ్యాయి. పలు శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. స్త్రీలు తమ ఇళ్ల ముందు అంధమైన రంగు రంగులతో కూడిన రంగవల్లులతో గొబ్బెమ్మలతో ముంగిళ్లను తీర్చిదిద్దారు. వేకువజామునే అన్ని గ్రామాల్లో భోగి మంటలు వేసి యువకులు, చిన్నారులు ఉల్లాసంగా గడిపారు.

## అశ్రునయనాల మధ్య సిద్దమూర్తి నారాయణరెడ్డి అంత్యక్రియలు

**- మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో సహా వివిధ పార్టీల నాయకులు, అభిమానులు నివాళి**

**- కన్నీటి పర్యంతమైన ఇనిమెర్ల వాసులు**

**పామూరు, జనవరి 13, ప్రభాతవార్త**







వందలాది మంది అశ్రునయనాల నడుమ ఇనిమెర్ల మాజీ ఎంపీటీసీ, నియోజకవర్గ జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులతో పరిచయాలు ఉన్న సిద్దమూర్తి నారాయణరెడ్డి అంత్యక్రియలు సోమవారం నాడు నిర్వహించారు. గత మూడు రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెల్లవారుజామున 3గంటలకు నారాయణరెడ్డి తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న పామూరు మండల ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. గ్రామంలో జరగాల్సిన భోగి కార్యక్రమాన్ని సైతం ప్రజలు వాయిదా వేసుకున్నారు. పలువురు ఆయన అభిమానులు ఉదయం నుంచి పచ్చిమంచినీళ్లు కూడా ముట్టకుండా అంతిమయాత్రలో పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, వైసీపీ పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి,కల్లూరి రామిరెడ్డి, టీడీపీ నాయకులు బైరెడ్డి జయరామిరెడ్డి, పామూరు ఉప సర్పంచ్ యువనాయకుడు యాదాల సాయికిరణ్, లక్ష్మీనరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, సామాజిక కార్యకర్త జొన్నలగడ్డ గోవిందయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత రాంబాబు, కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, సర్పంచ్‌లు మల్లినేని శ్రీనివాసులు, కందుల శ్రీనివాసరెడ్డి, మెంటా నరసింహారావు, ఉప్పలపాటి హరిబాబు, షేక్ హాజీగౌస్, కల్లూరి రామిరెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయళ్ళ నారాయణరెడ్డి, ఇనిమెర్ల ఉప సర్పంచ్ బొమ్మన శ్రీనివాసులు, మెంటా నరసింహారావు, ఇర్రి కృష్ణారెడ్డి, అంబటి కొండారెడ్డి, యారవ ప్రసాద్‌రెడ్డి, నుచ్చుపొద ఉపసర్పంచ్ గోళ్ళ వెంకటేశ్వర్లు, మండల వైసీపీ బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్‌రెడ్డి, ఇనిమెర్ల మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మీనారాయణ, ద్వారశీల సుబ్బారెడ్డి, పేరం రఘునాథరెడ్డి, కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డిలు నారాయణరెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించి సంతాపం తెలియజేశారు. అంతిమ యాత్రలో కడవరకు పాల్గొని నారాయణరెడ్డిపై గల ఆత్మాభిమానాన్ని చాటుకున్నారు. ఉద్యోగ, ఉపాధ్యా సంఘాలతో పార్టీలకు అతీతంగా సీపీఐ, సీపీఎం, వైసీపీ, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొని నారాయణరెడ్డి అమరహే అంటూ నినాదాలు ఇచ్చారు. 2014లో కనిగిరి నియోజకవర్గంలో వైసీపీ టిక్కెట్ ఆశించి తృటిలో కోల్పోవడం జరిగింది. అనంతరం అప్పట్లో గడపగడపకు ఫోగ్రాం ప్రవేశపెట్టి నియోజకవర్గంలో రూ.15కోట్లు వ్యయం చేశారు. అనంతరం కొన్ని అనివార్య కారణాల వల్ల బుర్రా మధుసూదన్ యాదవ్‌కు టిక్కెట్ ఇప్పటించేందుకు కృషి చేశారు. అభిమానులు, బంధువర్గం ఇంటి విషాదఛాయలు అలుముకున్నాయి. నారాయణరెడ్డి సోదరుడు సిద్దమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి రెండు పర్యాయాలు సర్పంచ్‌గా కొనసాగుతున్నాడంటే నారాయణరెడ్డి రాజకీయ చాతుర్యానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

## అంబరాన్నంటిన భోగి వేడుకలు

**టంగుటూరు, జనవరి 13, ప్రభాతవార్త**




మండల కేంద్రమైన టంగుటూరులోని మసీదు సెంటర్లో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నారు. పెళ్లిరోజు భోగి సందర్భంగా సర్పంచ్ బెల్లం జయంతిబాబు చేతుల మీదుగా భోగి మంటలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కామన్ విజయ కుమార్ సంక్రాంతి సంబరాల కమిటీ గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై నాగమల్లేశ్వరరావు

**టంగుటూరు, జనవరి 13, ప్రభాతవార్త**



టంగుటూరు మండలంలోని ప్రజలకు ఎస్సై నాగమల్లేశ్వరరావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఆనందంతో పండుగ జరుపుకోవాలని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో కోడి పందాలు, పేకాట వంటి జూదాలు నిర్వహించడం నిషేధమని, ఎవరైనా కోడి పందేలు, జూదాలు ఆడినా, ప్రోత్సహించినా, సాంప్రదాయ క్రీడల పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలు నిర్వహించుకోవాలని, పండుగలను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.

## రాజా మొబైల్స్ షాపులో విజేతకి బైక్‌ని అందజేసిన ఎమ్మెల్యే బూచేపల్లి

**దర్శి, జనవరి 13, ప్రభాతవార్త**



దర్శిలోని రాజ మొబైల్స్‌లో స్కాచ్ కార్డు ద్వారా బైకు పొందిన వ్యక్తికి మోటారు బైక్‌ని సోమవాం రాజా మొబైల్ షాపు నందు పంపిణీ చేసిన దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజా మొబైల్ షాపులో ఖాతాదారులకి కష్టమర్లకి మంచి ఆఫర్లు ఇచ్చి మంచి బహుమతుల్ని అందజేయడం మంచి పరిణామం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బైక్ అందుకున్న వ్యక్తి ఎమ్మెల్యేకి రాజా మొబైల్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజా మొబైల్స్ అధినేత సీహెచ్ రాజారెడ్డి, ప్రముఖ విద్యావేత్త సీవీ రెడ్డి, ఖాతాదారులు పాల్గొన్నారు.

## గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ప్రారంభం

**దర్శి, జనవరి 13, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం దర్శి పట్టణంలోని అద్దంకి రోడ్డులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మహిళలకు ఆటల పోటీలు ప్రారంభించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. తొలుత మహిళలకు లెమన్ స్పూన్ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తదితరులు ఉన్నారు.

## పీటర్ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బూచేపల్లి

**దర్శి, జనవరి 13, ప్రభాతవార్త**



దర్శిలో అనారోగ్యంతో మృతి చెందిన రిటైర్డ్ టీచర్ గర్నెపూడి పీటర్ మృతదేహానికి సోమవారం పూలమాల వేసి నివాళులర్పించిన దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీటర్ మృతి చెందడం బాధాకరమని మంచి ఉపాధ్యాయుడిగా విద్యార్థులకి సేవలందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, కొడవటి జాన్ తదితరులు పాల్గొన్నారు.

## పోటీల విజేతలకు బహుమతులు అందజేత

**దర్శి, జనవరి 13, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో దర్శి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి దర్శి చందనకి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ- డాక్టర్ కడియాల లలిత్ సాగర్ చేతుల మీదుగా సాంసంగ్ ప్రిడ్జ్‌ను అందజేశారు. రెండో బహుమతి మోరవాణి ప్రత్యూషకి నారపుశెట్టి పాపారావు చేతుల మీదుగా ఎల్ఈడీ 31 ఇంచెస్ టీవీని అందేశారు. మూడో బహుమతి పావని జానకికి ఎల్ఈడీ 32 ఇంచెస్ టీఈ డీఎస్పీ లక్ష్మీ నారాయణ, సీఐ రామారావు చేతుల మీదుగా అందజేశారు. నాల్గో బహుమతి పీరామ్ మేఘన కి జోష్ మిక్సర్ గ్రైండర్‌ను కలవకొలను చంద్రశేఖర్‌బాబు చేతుల మీదుగా అందజేశారు. ఐదో బహుమతి పుప్పాల అనూషకి ప్రీతి మిక్సర్ గ్రైండర్‌ను నారపుశెట్టి పిచ్చయ్య చేతుల మీదుగా అందజేశారు. అదే విధంగా లెమన్ స్పూన్, తాడులాగు పోటీలు, మ్యూజికల్ చైర్స్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

14-1Pg5.qxd:14-1Pg5.qxd 01/01/01 8:08 AM Page 1



# క్రౌడ్‌ఫండింగ్‌లో సీఎం అతిశికి ఒక్కరోజే రూ.19.26లక్షలు



**న్యూఢిల్లీ,జనవరి 13:** దేశరాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తున్నకొద్దీ రాజకీయ పార్టీల్లో ప్రచారం జోరందుకుంది. పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలోప్రధాన పార్టీల ప్రచారం వేడెక్కింది. ఈ క్రమంలో ఢిల్లీ సీఎం అతిశీ మర్లెనా ఎన్నికలప్రచారంకోసం క్రౌండ్‌ఫండింగ్‌ప్రారంబించారు. ఈ పిలుపునకు భారీ స్పందన వచ్చింది. ఒక్కరోజులోనే 19.26 లక్షల ఆన్‌లైన్ విరాళాలు అందాయి. కాల్‌కాజీ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి పోటీచేస్తున్న అతిశి మీడియాతోమాట్లాడుతూ ఈ క్రౌడ్‌ఫండింగ్ ప్రారంబించారు. ఎన్నికల్లో పోటీచేసేందుకు తనకు రూ.40 లక్షలు కావాలని అంతడబ్బు తనవద్ద లేనందున విరాళాలు ఇవ్వాలని ఆమెప్రజలను కోరారు. ఇందుకోసం ఒక ఆన్‌లైన్ లింక్‌ను విడుదలచేసారు. అందులో ఇప్పటివరకూ 443 మంది దాతలు రూ.19.26 లక్షలు విరాళంగా అందించారు. కల్కాజీ స్థానంనుంచి సీఎం అతిశి నామినేషన్‌కు ఏర్పాట్లుచేసుకున్నారు. ముందు స్థానికంగా ఉన్న కాల్‌కాజీ ఆలయాన్ని దర్శించుకుంటున్నట్లు ఆమెత ఎలిపారు. ఇదే స్థానంనుంచి బిజెపి తరపున మాజీ ఎంపి రమేశ్ బిదూరి కాంగ్రెస్‌నుంచి అల్కాలాంబాలుపోటీలో ఉన్నారు. అతిశిపై బిదూరిచేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. 70 స్థానాలున్న ఢిల్లీలో ఫిబ్రవరి 5న ఎన్నికలు రగనున్నాయి. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కింపుచేపట్టి ఫలితాలనుప్రకటించనున్నారు. గత రెండుపర్యాయాలు విజయం సాధించిన ఆమ్ ఆద్మీపార్టీ ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్‌కొట్టాలని ఉత్సాహంగా ఉంది. అటు ఆప్‌ను అడ్డుకుని అధికారంలోకి రావాలని బిజెపి వ్యూహాలు రచిస్తోంది. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి పక్షాలైన కాంగ్రెస్, ఆప్ విడివిడిగానే పోటీచేస్తుండటం గమనార్హం.

# మా దేశాన్ని ఎన్నటికీ అమ్మకానికి పెట్టం

## కెనడా ప్రతిపక్ష నేత జగ్మీత్‌సింగ్



**వాషింగ్టన్, జనవరి 13:** అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా తమ దేశంలో 51వ రాష్ట్రంగా విలీనం కావాలని పలుమార్లు ప్రతిపాదించిన విషయం విదితమే. ట్రంప్ వ్యాఖ్యలను ఖలిస్థానీ మద్దతుదారు, నేషనల్ డెమోక్రటిక్ పార్టీ నేత జగ్మీత్‌సింగ్ తీవ్రంగా ఖండించారు. 'డొనాల్డ్ ట్రంప్‌నకు నేనొక సందేశం ఇవ్వాలనుకుంటున్నాను. మేము మా దేశాన్ని (కెనడా) ఎప్పటికీ మీకు అమ్మకానికి పెట్టం. మీరు కోరుకుంటున్నది ఇప్పుడే కాదు.. ఎప్పటికీ జరగదు. మా దేశంపై మాకెంతో ప్రేమ, గౌరవం ఉన్నాయి. ట్రంప్ నుంచి దానిని రక్షించుకోవడానికి ఎటువంటి పోరాటానికైనా ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారు' అని జగ్మీత్‌సింగ్ అన్నారు. అమెరికాలోని లాస్‌ఏంజెలెస్‌లో కార్చిచ్చు విధ్వంసం సృష్టిస్తున్న సమయంలో భవనాలకు అంటుకున్న మంటలను ఆర్పడానికి తమ అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారని.. అదే తమ వ్యక్తిత్వమని ఆయన అన్నారు. తాము వారి పొరుగు దేశాలకు మద్దతిస్తామన్నారు. ట్రంప్ అంటున్నట్లు కెనడాపై సుంకాలు విధిస్తే అమెరికా దానికి ప్రతిఫలం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. తాము కూడా అమెరికాపై ప్రతీకార సుంకాలు విధిస్తామని అన్నారు. ఇటీవల కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకం విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. తర్వాత కెనడా ప్రధాని ట్రూడో.. ట్రంప్‌తో భేటీ అయనఆయరు. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాన సరిహద్దుల్లోనే కట్టడి చేయాలని, లేదా సుంకాలు పెంచుతామని ట్రంప్ హెచ్చరించారు. అంతేకాక, ఇందులో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరాలని ట్రూడోకు చురకలంటించారు. ఈ క్రమంలో 'గవర్నర్ ఆఫ్ కెనడా' అంటూ ట్రూడోను వ్యంగ్యంగా సంబోధించారు. కెనడా ప్రధానిగా జస్టిన్ ట్రూడో రాజీనామా చేసిన తర్వాత విలీనంపై ట్రంప్ మాట్లాడుతూ.. 'కెనడాలో మెజారిటీ ప్రజలకు 51వ రాష్ట్రంగా అమెరికాలో విలీనం కావడం ఇష్టమే అని అన్నారు. ఆ దేశంతో భారీ వాణిజ్యలోటును, ఇస్తున్న రాయితీలను అమెరికా ఇక ఎంతోకాలం భరించలేదని జస్టిస్ ట్రూడోకు తెలుసు కాబట్టే, రాజీనామా చేశారని పేర్కొన్నారు. కెనడా అమెరికాలో విలీనమైతే ఈ సుంకాలు, అధిక పన్నులు ఉండవని.. నిరంతరం చుట్టుముట్టి ఉండే రష్యా, చైనా నౌకల ముప్పు నుంచి సురక్షితంగా ఉండవచ్చని సూచించారు. అయితే ఈ ప్రతిపాదనకు కెనడా వైపు నుంచి పెద్దగా స్పందన కనిపించడం లేదు.



# సరిహద్దుల వద్ద భారత సైన్యం మోహరింపులు బలంగా ఉన్నాయి

## ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

**న్యూఢిల్లీ, జనవరి 13:** చైనాతో సరిహద్దులు పంచుకొంటున్న వాస్తవాధీన రేఖ వద్ద పరిస్థితి సున్నితంగా కొనసాగుతున్నా స్థిరంగానే ఉందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. తూర్పు లద్దాఖ్‌లో డెప్సాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల్లో పెట్రోలింగ్ మొదలైందని తెలిపారు. న్యూఢిల్లీలో న్యూఢిల్లీలో నిర్వహించిన వార్షిక ప్రెస్‌మీట్‌లో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. భారత సైన్యం మోహరింపులు బలంగా, సమతౌల్యంతో ఉన్నాయని ద్వివేది చెప్పారు. ఎటువంటి పరిస్థితినైనా సైన్యం ఎదుర్కోగలదన్నారు. సరిహద్దుల్లో మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేయడంతోపాటు సామర్థ్యాలను బలపరుస్తున్నట్లు చెప్పారు. ఇక పాకిస్థాన్ వైపు ఉన్న నియంత్రణ రేఖ వద్ద చొరబాటు యత్నాలను అడ్డుకొంటున్నట్లు ద్వివేది వెల్లడించారు. పాక్ వైపు ఉగ్ర స్థావరాలు కొనసాగుతున్నాయన్నారు. ప్రస్తుతం జమ్మూకశ్మీర్‌లో పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని పేర్కొన్నారు. గతేడాది ఇక్కడ మట్టుబెట్టిన వారిలో 60 శాతం మంది ఉగ్రవాదులు పాక్ నుంచి వచ్చినవారేనని తెలిపారు. ఈశాన్య భారత్‌లోని మణిపుర్‌లో ప్రభుత్వం తీసుకొన్న చురుకైన చర్యలు ఫలితాన్ని చూపిస్తున్నాయని జనరల్ ద్వివేది చెప్పారు. ఈ రాష్ట్రంలో పరిస్థితి అదుపులో ఉందన్నారు. భద్రతా దళాలు, ప్రభుత్వం చురుగ్గా చేపట్టిన చర్యలు అక్కడి పరిస్థితిని అదుపులోకి తెచ్చాయి అని చెప్పారు.

# భారత్ సరిహద్దు సమీపంలో చైనా సైనిక విన్యాసాలు!

బీజింగ్, జనవరి 13: టిబెట్‌లోని అత్యంత ఎత్తయిన ప్రదేశంలో చైనా భారీగా సైనిక విన్యాసాలను మొదలుపెట్టింది. అత్యంత కఠిన ప్రదేశాల్లో యుద్ధ సన్నద్ధత, లాజిస్టిక్స్ సరఫరా వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని పిఎల్‌ఎ వీటిని నిర్వహిస్తోంది. ఇండియన్ ఆర్మీ ఫౌండేషన్ డే ఇంకొన్నాళ్లలో ఉండనగా చైనా వీటిని మొదలుపెట్టడం గమనార్హం. షింజియాంగ్ మిలటరీ కమాండ్‌కు చెందిన రెజిమెంట్ వీటిని చేపట్టింది. అత్యాధునిక సైనిక టెక్నాలజీ, ఆల్ టెర్రెన్ వెహికల్స్, అన్‌మ్యాన్డ్ సిస్టమ్స్, డ్రోన్లు, ఎక్సో స్కెలిటెన్స్ వంటి వాటిని ఈ విన్యాసాల్లో వినియోగిస్తున్నారు. మరోవైపు వీటిని దృష్టిలో ఉంచుకొని భారత దళాలు అప్రమత్తమయ్యాయి.
తాజాగా బీజింగ్ చేపట్టిన లాజిస్టిక్స్ సపోర్ట్ ఎక్సర్‌సైజ్‌లు చాలా వ్యూహాత్మకమైనవి. అత్యంత ఎత్తయిన ప్రదేశాల్లో యుద్ధం వేళ వేగంగా దళాలకు అవసరమైన పరికరాలు, ఆహారం వంటివి సరఫరా చేయడంపైనా సాధన చేస్తున్నారు. ఈ విన్యాసాలు చేపట్టిన ప్రదేశం కూడా లద్దాఖ్‌ను ఆనుకొని ఉంది. ఇక్కడి వాతావరణ కారణంగా శారీరకంగా ఎదురయ్యే సవాళ్లను తట్టుకొనేలా చైనా దళాలు ఎక్సో స్కెలిటెన్లు వినియోగించడం విశేషం. 2020లో గల్వాన్ లోయలో చోటుచేసుకొన్న భారత్‌-చైనా సైనిక ఘర్షణ తర్వాత ఈ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. పలుమార్లు సైనిక-దౌత్య స్థాయిల్లో చర్చలు జరిపి పరిస్థితిని కొంత శాంతపర్చారు. బలగాలను వెనక్కి తీసుకొనే అంశంపై గతేడాది అక్టోబరులో కీలక ఒప్పందం జరిగింది.

భారత సైన్యం కూడా హిమాలయాల్లో పోరాట పటిమను పెంచుకొనేందుకు యేటా హిమ్ విజయ్ డ్రిల్స్ నిర్వహిస్తోంది. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో వివిధ దళాల సమన్వయంతో ఆపరేషన్లు నిర్వహించడంఐ సాధన చేశారు. చైనా దళాల కదలికలను గుర్తించేందుకు వీలుగా అత్యాధునిక నిఘా వ్యవస్థలు, ఉపగ్రహ చిత్రాలు, డ్రోన్లను భారత్ వినియోగిస్తోంది. సరిహద్దుల్లో కీలకమైన రోడ్లు, వంతెనలు, సొరంగాలు నిర్మాణాలను భారత్ వేగవంతం చేసింది.

# అప్పుడే ట్రంప్‌ను విభేదిస్తున్న ఉపాధ్యక్షుడు వాన్స్



**వాషింగ్టన్, జనవరి 13:** డొనాల్డ్‌ట్రంప్ జెడివాన్స్ ఇంకా ప్రమాణ స్వీకారంచేయకుండానే ఇద్దరికీ కొన్ని అంశాల్లో అభిప్రాయభేదాలు వచ్చాయి.క్యాపిటల్ హిల్ ఘటనలో నిందితులకు క్షమాబిక్ష అంశంపై వారు ఏకాభిప్రాయానికి రాలేదు. ఇప్పటికే వారికి తన అదికారాలను ఉపయోగించి కేసులనుంచి విముక్తి కల్పిస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు. మరోవైపు ఉపాధ్యక్షుడుగా వచ్చిన వాన్స్‌మాత్రం సహ జంగానే వారికి ఎటువంటి క్షమాబిక్ష ఇవ్వకూడదంటున్నారు. తాజాగా వాన్స్ మాట్లాడుతూ ఇది చాలా సింపుల్. ఆరోజు శాంతియుత ఆందోళనచేసినట్లయితే మిమ్మల్ని జస్టిస్ డిపార్టుమెంట్ ఓ గ్యాంగ్ సభ్యుల్లా ట్రీట్‌చేసేది. మీకు క్షమాబిక్ష కూడా ఉండేది. కానీ ఒకవేళ మీరు ఆరోజు హింసకు పాల్పడితే మీకు క్షమావిక్షరాదు. దీనిపై కొంత అస్పష్టత ఉంది. జనవరి 6వ తేదీనాటి అల్లర్లకు సంబంధించి చాలా మంది అమాయకులు విచారణను ఎదుర్కోనడం సరికాదు. దాన్ని సరిచేయాలి అని అన్నారు. ఈ వ్యాఖ్యలపై వాన్స్‌కు తీవ్ర విమర్శలు ఎదురయ్యాయి. జనవరి ఆరు ఖైదీల నిధికి నేనుకూడా విరాళం ఇచ్చానని, నేను సెనేట్‌బరిలో నిలిచినవేళ ఈ విషయాన్ని చాలామంది విమర్శించారు. నేను చాలా ఏళ్లుగా వీరిని రక్షిస్తున్నానన్నారు. నాడు జనసమూహంలో ఫెడరల్ ఇన్ఫార్మర్లు ఉన్నారు. వారికి క్షమాబిక్ష లభిస్తుందా అలాగని నేను అనుకోనన్నారు. అధ్యక్షుడు ప్రతి కేసును పరిశీలిస్తానని చెప్పారు. అలా అంటే కొంత వెనక్కి తగ్గినట్లు కాదు.అన్యాయంగా జైళ్లకువెళ్లినవారిని రక్షిస్తాం. ఎవరి ప్రభావానికోలోనయి రెచ్చిపోయినవారు, చెత్త విచారణలు ఎదుర్కొంటున్నా వారుకూడా వీరిలో ఉన్నారని ఆయన పోస్టుపెట్టారు. అధికారంచేపట్టిన తొలిరోజే క్యాపిటల్ హిల్స్ ఘటనలో నిందితులకు క్షమాబిక్షను ప్రకటిస్తాననం ట్రంప్ చెప్పారని ఇటీవల ఎన్‌బీసి మీట్‌ది ప్రెస్‌లో మాట్లాడుతూ వీలైనంత త్వరగా దీనిని పూర్తిచేస్తానన్నారు. 2020 జనవరి 6వ తేదీ జోబైడెన్ విజయం తర్వాత ట్రంప్ మద్దతుదారులు క్యాపిటల్‌హిల్‌భవనం వద్దకు చేరి ఆందోళన చేపట్టారు. తర్వాత వారు అడ్డంకులు తొలగించుకుని ఆభవనంలోకి చొరబడి అరాచకం సృష్టించారు. 100 మంది పోలీసులు గాయపడ్డారు. సుమారు 1500మందిపై దీనికి సంబంధించి కేసులు కూడా నమోదుచేసారు.

# బంగ్లా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, హైకమిషనర్‌కు సమన్లు

**న్యూఢిల్లీ, జనవరి 13:** బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి చొరబాటు యత్నాలు, స్మగ్లింగ్ కార్యకలాపాలు ఆందోళన కలిగిస్తున్నాయి. దీంతో సరిహద్దుల్లో బిఎస్ఎఫ్ భద్రతను పటిష్టం చేసింది. ఈ క్రమంలోనే కంచె నిర్మాణానికి చర్యలు తీసుకోగా బంగ్లాదేశ్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ పరిణామాల నడుమ సరిహద్దు ఉద్రిక్తతల పేరుతో భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను బంగ్లాదేశ్ విదేశాంగశాఖ పిలిపించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై భారత్ సైతం తగు చర్యలు తీసుకుంది. ఇక్కడి బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషనర్ నురల్ ఇస్లామ్‌కు విదేశాంగశాఖ సమన్లు జారీ చేసింది. దీంతో ఆయన కార్యాలయానికి చేరుకుని వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇండో, బంగ్లా సరిహద్దుల్లో అయిదుచోట్ల కంచెల ఏర్పాటుకు భారత్ ప్రయత్నిస్తోందని, ఇది ద్వైపాక్షిక ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని ఢాకా ఆరోపణలు చేసింది. ఇది జరిగిన కొన్ని గంటల్లోనే భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మకు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే విదేశాంగశాఖ కార్యాలయానికి వెళ్లిన వర్మ అక్కడున్న కార్యదర్శి జషీముద్దీన్‌తో సమావేశమయ్యారు.

అనంతరం వర్మ మీడియాతో మాట్లాడుతూ కంచెల విషయంలో రెండు దేశాల రక్షణ దళ్ళాలు బిఎస్ఎఫ్, బిజిబిలు ఓ అవగాహనతో ఉన్నాయి. సరిహద్దు వెంబడి నేరాల నియంత్రణకు ఈ అవగాహన, సహకారం కొనసాగుతాయని ఆశిస్తున్నానని తెలిపారు.

# రూ.5వేలకోట్లతో మహాకుంభమేళ ప్రధాన మౌలిక సదుపాయాల కల్పన

## - 13వేలకుపైగా రైళ్లు - 1,176సిసి కెమెరాలతో ప్రత్యేక పర్యవేక్షణ - రైల్వే బోర్డులో ప్రత్యేక వార్ రూమ్ ఏర్పాటు




**గుంతకల్లు రైల్వే,జనవరి 13,ప్రభాతవార్త** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ రాజ్(అలహా బాద్)లో జరుగుతున్న మహాకుంభ మేళ-2025కు 40కోట్లమంది యాత్రికులు సందర్శించే అవకాశం ఉందని దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలనుంచి తరలి వచ్చేయాత్రికుల సౌకర్యార్థం ఐదువేల కోట్ల రూపాయల వ్యయంతో ప్రధాన మౌలిక సదుపాయాలన ప్రాజెక్టులను చేపట్టినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన రైల్వే బోర్డు చైర్మన్/సిఇవో సతీష్‌కుమార్ తదితరులతో కలిసి మాట్లాడుతూ లక్షలాది మంది యాత్రికులను సురక్షితంగా సజావుగా సాంకేతికంగా అధునాతన సేవలను అందించడమే భారతీయ రైల్వే ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైల్వే బోర్డులో ఆపరేషన్స్,కమర్షియల్,సెక్యూరిటీ,మెకానికల్,సివిల్ ఇంజనీరింగ్,ఎలక్ట్రికల్ విభాగాల నుంచి ప్లాట్‌ఫాం మొదలుకొని స్టేషన్,డివిజన్,జిల్లా,జోనల్‌లో నుంచి రైల్వే బోర్డులలో ఏర్పాటు చేసిన ప్రత్యేక యంత్రాంగం ప్రయాగరాజ్,నైని,చియోకీ,సబేదార్ గంజ్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన 12 భాషలలో ప్రకటన వ్యవస్థ యాత్రికులకు 22 భాషలతో కూడిన ప్రత్యేక సమాచార దర్శిని పుస్తకాన్ని వైష్ణవ్ ఆవిష్కరించారు.

కుంభమేళాలో 13వేల రైళ్లను నడుపుతుండగా వీటిలో 10వేల సాధారణ రైళ్లు,3,134ప్రత్యేక రైళ్లు గతంలో పోల్చితే 4.5రెట్లు అధికం,1,869స్వల్ప దూరం ప్రయాణించే రైళ్లు,706 సుదూరంగా (వీటిలో దక్షిణ మధ్య రైల్వే 138రైలు సర్వీసులను నడుపుతుండగా,మరో 37రైలు సర్వీసులు దక్షిణ మధ్య రైల్వే మీదుగా వెళ్లే రైలు సర్వీసులను కలుపుకుని మొత్తం 175రైలు సర్వీసులను దక్షిణ మధ్య రైల్వే జోన్ మీదుగా ప్రయాణించే రైళ్లు),కాగా 559రింగ్ రైళ్లు ఏర్పాటు చేశారు. మహాకుంభమేళాను పురస్కరించుకుని ప్రయాణికుల రైళ్ల నిర్వహణ నిమిత్తం సరుకు రవాణా రైళ్లను డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ ద్వారా మళ్లించారు.

ప్రత్యేకంగా కేటాయించిన ఐదువేల కోట్ల రూపాయాల పెట్టుబడితో రూ.3,700కోట్ల వ్యయంతో గంగానది మీదుగా బెనారస్-ప్రయాగరాజ్(వారణాసి-అలహాబాద్) మధ్య డబ్లింగ్ రైలు మార్గంతో పాటు 48ప్లాట్ ఫాంలు,21ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు,లక్షమందికి పైగా యాత్రికులకు సామర్థ్యంతో 23 శాశ్వత హోల్డింగ్స్,21ఆర్‌ఓబి/ఆర్‌యూబిల నిర్మాణం,151 మొబైల్ యూటిఎస్ కౌంటర్‌లతో పాటు,554టిక్కెట్ కౌంటర్లు,తొమ్మిది స్టేషన్‌లలో 12 భాష ప్రకటన వ్యవస్థలు,ఈ నెల 29న మౌని అమావాస్యను పురస్కరించుకుని 5కోట్ల మంది యాత్రికులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రియల్‌టైం పర్యవేక్షణలో 1,176సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసి రైల్వే తరపున నిత్యం పర్యవేక్షణలో అప్రమత్తంగా ఉంటూ మహాకుంభమేళాను సాంకేతిక ఆధారిత అనుభవంతో సురక్షితంగా సమర్థవంతంగా భారతీయ రైల్వే నిబద్ధతతో పనిచేస్తుందని వారు వివరించారు.

# నలుగురు పిల్లల్ని కంటే రూ.లక్ష నజరానా

## మధ్యప్రదేశ్ పరశురామ్ కల్యాణ్ బోర్డు కొత్తస్కీం




**భోపాల్, జనవరి 13:** మధ్యప్రదేశ్‌ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే పరశురామ్ కల్యాణ్ బోర్డు తమ కమ్యూనిటీని పెంచుకునేందుకు ఎక్కువ మంది సంతానాన్ని కనాలని పిలుపునిచ్చింది. నలుగురు పిల్లల్ని కనే బ్రాహ్మణ దంపతులకు రూ.లక్ష నజరానా ఇస్తామని ప్రకటించింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోజరిగిన ఒక కార్యక్రమంలో పరశురామ్ కల్యాణ్‌బోర్డు అధ్యక్షుడు పండిత్ విష్ణు రాజోరియా ఈ ప్రకటన జారీచేసారు. మనం మన కుటుంబాలపై దృష్టిపెట్టడం మానేశామని ఈ మధ్య యువత ఒక బిడ్డను కని ఆగిపోతున్నారన్నారు. ఇది చాలా సమస్యాత్మకంగా మారుతోందని భవిష్యత్తు తరాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే. అందుకే కనీసం నలుగురు సంతానం ఉండాలని కోరుతున్నట్లు రాజోరియా చెప్పారు. నలుగురు పిల్లల్ని కనే మహిలలకు బోర్డు తరపున రూ.లక్ష నజరానా అందిస్తామని నేను బోర్డు అధ్యక్షుడుగా దిగిపోయిన తర్వాత కూడా ఈ అవార్డు కొనసాగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్‌అవుతోంది.

# భార్య ప్రియాంక పుట్టినరోజు.. రాబర్ట్ వాద్రా అన్నదానం

**న్యూఢిల్లీ, జనవరి 13:** సోమవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీ పుట్టినరోజు. ఆమె పుట్టినరోజును పురస్కరించుకుని ప్రియాంక గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా పేదలకు అన్నదానం చేశారు. న్యూఢిల్లీలో తన నివాసం వద్ద ఆయన భండారా (అన్నదానం) నిర్వహించారు. ఈ సందర్భంగా రాబర్ట్ వాద్రా స్వయంగా పేదలకు భోజనం వడ్డించారు. అయితే ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రియాంకగాంధీ కనిపించలేదు. ఇప్పటి వరకు ఎన్నికల ప్రచారాలకే పరిమితమైన ప్రియాంకాగాంధీ ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో బరిలో దిగి ఘనవిజయం సాధించారు. లోక్‌సభలో తన తొలి ప్రసంగంలోనే ఔరా అనిపించారు. అన్నదానం అనంతరం రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ.. పేదలకు స్వయంగా భోజనం వడ్డించడం తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. అందరూ తమ భోజనాన్ని ఆస్వాదించారని చెప్పారు. ప్రతిఒక్కరికీ లోహ్రి శుభాకాంక్షలు తెలిపానని అన్నారు. ప్రియాంకాగాంధీ ఎంపిగా గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టడంతో దేశంలోని చాలామంది సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. వయనాడ్ ప్రజలు ప్రియాంకను ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపారని అన్నారు.

# కాసినో, గ్యాంబ్లింగ్ బిల్లుకు థాయ్‌లాండ్ ఆమోదం



**బ్యాంకాక్, జనవరి 13:** క్యాసినో, గ్యాంబ్లింగ్‌కు సంబంధించిన ప్రతిపాదిత బిల్లుకు థాయ్‌లాండ్ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది అమల్లోకి వస్తే థీమ్, వాటర్ పార్కులు, హోటళ్లు, షాపింగ్ మాల్స్ వంటి టూరిజం కాంప్లెక్సుల్లో క్యాసినోల ఏర్పాటుకు అనుమతికి వీలుంటుంది. ఇందుకు సంబంధించిన బిల్లు వివాదాస్పదమైనప్పటికీ పర్యాటానికి మరింత ఊతమివ్వడంతో పాటు ఉద్యోగాల కల్పన కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు థాయ్ ప్రభుత్వం వెల్లడించింది. థాయ్‌లాండ్‌లో ప్రభుత్వం నిర్వహించే గుర్రపు పందేలకు మాత్రమే అనుమతి ఉంది. కానీ అక్రమ బెట్టింగ్ మాత్రం దేశవ్యాప్తంగా భారీస్థాయిలో కొనసాగుతోంది. ఇటువంటి అక్రమ జూదం సమస్యను పరిష్కరించడంతో పాటు ఆదాయాన్ని పెంచడం,

థాయ్‌లాండ్‌లో పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యాలతో తాజా నిర్ణయం తీసుకున్నామని ప్రధాన మంత్రి పేటోంగ్టార్న్ పేర్కొన్నారు. ప్రతిపాదిత బిల్లు ప్రకారం 20 ఏళ్ల కంటే తక్కువ వయసున్న వారికి క్యాసినోలకు అనుమతి ఉండదు. విదేశీలయులకు ఉచిత ప్రవేశం. కాగా థాయ్ పౌరులు మాత్రం రూ.148 డాలర్ల ప్రవేశ రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

# మాట నిలబెట్టుకున్న మోడీ..

## నేను సిఎంనయ్యా!

### జమ్ముకాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా



**శ్రీనగర్, జనవరి 13:** జమ్ము కాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహిస్తామనిహామీ ఇచ్చినట్లు గానేప్రధాని విజయవంతంగా ఎన్నికలు నిర్వహించారని మోడీ మూడోసారి ప్రధానిగా అధికారం చేపట్టిన తర్వాత శ్రీనగర్‌లోజరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నారని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రస్తావించారు. ఆనాడే జమ్ముకాశ్మీర్‌లోఎన్నికలు నిర్వహిస్తామని ప్రజలకు వాగ్దానంచేసారని అన్నట్లుగానే నాలుగు నెలలోపు జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికకలు జరిగి కొత్తప్రభుత్వం ఏర్పాటయిందని అన్నారు. దాని ఫలితంగానే తాను ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చానన్నారు. జమ్ముకాశ్మీర్ ఎన్నికల్లో అన్ని ప్రాంతాలప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారని ఎక్కడా రిగ్గింగ్ అధికారి దుర్వినియోగం జరిగినట్లు ఫిర్యాదులు లేవని పేర్కొన్నారు. అదే విధంగా జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదాను పునరుద్ధరిస్తానని ఇచ్చిన హామీని ప్రధాని త్వరలో నెరవేరుసానతరని నమ్ముతున్నానని అన్నారు. మళ్లీ భారత దేశంలోని ఒక రాష్ట్రంగాజమ్ముకాశ్మీర్ అవతరిస్తుందని అన్నారు. ప్రధానిమోడీ కృషివల్ల సరిహద్దుల్లో శాంతిభద్రతలు కొలిక్కి వచ్చాయని ఒమర్ అన్నారు. పర్యాటకపరంగా కూడా కాశ్మీర్ అభివృద్ధిచెందుతోందని తెలిపారు. శ్రీనగర్ లేహ్ రహదారిపై సోన్‌మార్గ్‌ప్రాంతంలో నిర్మితమైన జడ్‌మోడ్ సొరంగాన్ని నేడు ప్రధానిమోడీ ప్రారంభించడంపట్ల ఆనందం వ్యక్తంచేసారు. ఈ సొరంగం ప్రారంభంతో ఎగువ ప్రాంతాలప్రజలు ఇకపైమైదాన ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని ఏడాదిలో ఏసీజన్‌లోనైనా లడక్‌ను రహదారిమార్గంద్వారాచేరుకోడానికి వీలవుతుందని అన్నారు.

దీనివల్ల సోన్‌మార్గ్‌కు పర్యాటకుల రాకకూడా పెరుగుతుందన్నారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో జమ్ముకాశ్మీర్‌లో పర్యటించిన ప్రధానినరేంద్రమోడీ అక్కడిప్రజల అభివృద్ధికోసం పాటుపడతానని హామీ ఇచ్చారు. జమ్ముకాశ్మీర్‌ను మళ్లీ రాష్ట్రంగా మారుస్తామని అన్నారు. కాశ్మీర్ యువతచేతిలో రాళ్లను వదిలేసి విద్య అభివృద్ధివైపు వెళ్లాలని ఎదురు చూస్తున్నారని అన్నారు.

# ఉక్రెయిన్ బందీలుగా ఉత్తరకొరియా సైనికులు

**క్యీవ్, జనవరి 13:** ఉక్రెయిన్‌పై రష్యాచేస్తున్న యుద్ధంలో ఆదేశానికి మద్దతుగా ఉత్తరకొరియా సైనికులు కూడా వచ్చినంసగతి తెలిసిందే. రష్యా తరపున పోరాడుతున్న ఇద్దరు ఉత్తరకొరియా సైనికులను తాము అదుపులోకి తీసుకున్నామని అధనయక్షుడు జెలెన్‌స్కీ ప్రకటించారు. రష్యాలో బందీగా ఉన్న తమ సైనికులను విడుదలచేస్తే ఉత్తరకొరియా సైనికులను వారి అదినేత కిమ్‌జాంగ్ ఉన్‌కు అప్పగిస్తామని అన్నారు. రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో ఇద్దరు ఉత్తర కొరియా సైనికులను అదుపులోకి తీసుకు నానమని ఆదేశానికి చెందిన మరికొందరు సైనికులను పట్టుకోడానికి మాదళాలుప్రయత్ని స్తున్నాయని అన్నారు. రష్యా వద్ద బందీలుగా ఉన్న మా వాళ్లను విడుదలచేస్తేనే వీరిని ఉత్తంకొరియాకు అప్పగిస్తామని జెలెన్‌స్కీ వెల్లడించారు. అందుకు సంబంధించిన విడియోను కూడా షేర్‌చేసారు. పట్టుబడిన సైనికులపై ఉక్రెయిన్‌భద్రతా సర్వీస్ ఎస్‌బియు అధికారులు మాట్లాడుతూ ఒక సైనికుడు దగ్గర ఎలాంటి ధృవపత్రంలేదని, మరో సైనికుడి దగ్గర రష్యా మిలిటరీ కార్డు ఉందన్నారు. రష్యాకు మద్దతుగా సుమారు 12 వేల మంది ఉత్తరకొరియా సైనికులు రంగంలోకి దిగారని ఉక్రెయిన్ ఆరోపించింది. మాస్కో ప్రకటన చేయలేదు. ఉత్తరకొరియా సైనికులు కూడా భారీగా చనిపోయినట్లు జెలెన్‌స్కీ ప్రకటించారు.

# రాజ్యసభలో నోట్ల కట్టలు నైతిక విలువలకు సవాల్

## ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్



**న్యూఢిల్లీ, జనవరి 13:** ఇటీవలి పార్లమెంటు సమావేశాల సందర్భంగా రాజ్యసభలో కరెన్సీ నోట్లకట్ట కనిపించడం కలకలం రేపిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ సభ్యుడు అభిషేక్ మను సంఘ్వీకి కేటాయించిన కుర్చీ వద్ద ఆ కరెన్సీ నోట్లను గుర్తించినట్లు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆ సమయంలో వెల్లడించారు. తాజాగా ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఇదే వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ.. ఆ డబ్బు తమదంటూ ఎవరూ ముందుకు రాకపోవడం తనను బాధించిందన్నారు. ఇది మన నైతిక విలువలకు సవాలు వంటిదని పేర్కొన్నారు. 'గత నెలలో రాజ్యసభలో ఓ సీటు వద్ద కరెన్సీ నోట్ల కట్ట లభ్యమైంది. అయితే, ఆ నగదు మాదేనంటూ ఎవరూ ముందుకు రాకపోవడం నన్ను ఎంతగానో బాధించింది. అవసరాల దృష్ట్యా తప్పనిసరి పరిస్థితుల్లో ఎవరైనా ఆ నోట్లు తీసుకెళ్తూ ఉండొచ్చు.
కానీ, ఈ విషయంలో ఎవరూ ముందుకురాలేదు. ఇది చాలా తీవ్రమైన అంశం. మన నైతిక విలువలకు సవాలువంటిది' అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. రాజ్యసభలో అనేక యేళ్లపాటు నైతిక విలువల కమిటీ లేదని ధన్‌ఖడ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. 1990ల చివర్లో మాత్రమే రాజ్యసభలో తొలిసారి ఈ కమిటీ ఏర్పాటయ్యిందని తెలిపారు. 'రాజ్యసభ ఛైర్మన్‌గా ఒక విషయం మాత్రం చెప్పగలను. సభలో ఉన్నవారు గొప్ప అర్హతలు, అనుభవం కలిగి ఉన్నవారే. కానీ, సభ కార్యకలాపాల విషయానికి వస్తే.. వేరేవారి మార్గనిర్దేశంలో నడచుకుంటారు' అని విచారం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సమావేశాల సమయంలో ధన్‌ఖన్ నోట్లకట్ట ప్రకటనతో సభలో దుమారం చెలరేగింది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ సమాధానం చెప్పాలంటూ బిజెపి ఎంపిలు డిమాండ్ చేశారు.

ధన్‌ఖడ్ ప్రకటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. దర్యాప్తు పూర్తికాకముందే సభ్యుడి పేరు బయటకు చెప్పడమేమిటని ప్రశ్నించారు. సభకు తాను నోట్ల కట్టను తీసుకురాలేదని సింఘ్వీ స్పష్టం చేశారు. తన సీటు వద్ద కరెన్సీ నోట్లు దొరకడం భద్రతా వైఫల్యమేనన్నారు. సభలో ప్రతి సీటు చుట్టూ గాజు గదినిగానీ, ముళ్లతో కూడిన ఇనుప కంచెను గానీ ఏర్పాటు చేయాలని సూచించారు.

14-1Pg6exHMNWJQE.qxd:14-1Pg6exHMNWJQE.qxd 01/01/01 8:47 AM Page 1





మర్రి చెన్నారెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జానారెడ్డి తదితరులు

## మచ్చలేని మహానాయకుడు మర్రి చెన్నారెడ్డి

### జయంతి సందర్భంగా నివాళులర్పించిన పలువురు నేతలు

**హైదరాబాద్ (ముషీరాబాద్), జనవరి 13, ప్రభాతవార్త:** మచ్చలేని మహానాయకుడు, మరిచిపోలేని మహానేత మర్రి చెన్నారెడ్డి అని పలువురు ప్రముఖులు కొనియాడారు. సోమవారం మర్రి చెన్నారెడ్డి 106వ జయంతి సందర్భంగా లోయర్ ట్యాంక్‌బండ్‌లోని మర్రి చెన్నారెడ్డి రాక్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తమిళనాడు మాజీగవర్నర్ పి.ఎస్. రామ్మోహన్‌రావు, మాజీమంత్రి జానారెడ్డి, సమరసింహారెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, ఎంఎల్‌సి కాలే యాదయ్య, బీజేపీ సీనియర్ నాయకులు మురళీధర్‌రావు, శ్యాం సుందర్‌గౌడ్, దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నారెడ్డి అనేకపదవులలో తన ప్రత్యేక ముద్ర వేసుకున్నారని, పార్టీలకు అతీతంగా అందరూ చెన్నారెడ్డిని అభిమానిస్తారన్నారు. చెన్నారెడ్డి స్ఫూర్తితో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు.

# మందుపాతరలతో పోలీసులను టార్గెట్ చేస్తున్న మావోయిస్టులు

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** భద్రతా బలగాల దాడులతో వరుస ఎదురుదెబ్బలు తగులుతున్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతోపాటు పొరుగునే వున్న తెలంగాణలో పట్టుకోసం మావోయిస్టులు మరోసారి మందు పాతరలను ఆయుధంగా ఎంచుకున్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఛత్తీస్‌ఘడ్‌తో పాటు తెలంగాణలోని ములుగు, కొత్తగూడెం జిల్లాలలో పోలీసులపై దాడులకు నక్సలైట్లు మందుపాతరలను అమర్చిన విషయమై అప్రమత్తంగా వుండాలని పోలీసులను నిఘా వర్గాలు అప్రమ త్తం చేశాయి. పది రోజుల క్రితం ములుగులో పోలీసులను లక్ష్యం చేసుకుని నక్సలైట్లు అమర్చిన మందు పాతర పేలి ఓ గిరిజన యువకుడు గాయపడ్డాడు. దీని తరువాత ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్ జిల్లా కుత్రు అటవీ ప్రాంతంలో నక్సలైట్లు అమర్చిన మందు పాతరకు తొమ్మిది మంది జిల్లా సాయుధ పోలీసులు మరణించారు. ఈ ఘటనలో మరో పదిమంది గాయపడ్డారు. ఈ రెండు ఘటనలకు బావసారూప్యం వుండడంతో ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఆ రాష్ట్రానికి సరిహద్దుగా వున్న తెలంగాణలోని కొన్నిచోట్ల మావోయిస్టులు పెద్ద ఎత్తున మందు పాతరలను అమర్చివుంటారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో నక్సల్స్ అమర్చిన మందుపాతరల కోసం ఛత్తీస్‌గఢ్, ఉత్తర తెలంగాణలో పోలీసులు గాలింపు చేబట్టసాగారు. నక్సల్స్‌కు కోటగా వున్న ఛత్తీస్‌ఘడ్‌లో వారిని ఏరివేసేందుకు పోలీసులు చేబడుతున్న వరుస ఆపరేషన్లు తీరని నష్టం కలిగిస్తున్న పోలీసులపై ఎదురు దాడులకు మా వోయిస్టులు మందు పాతరలను అమర్చడం సంచలనం రేపుతోంది. పది రోజుల క్రితం ఛత్తీస్‌ఘడ్‌లో నక్సల్స్ మందు పాతరకు తొమ్మిది మంది మరణించారు. గడచిన కొన్ని నెలలుగా వరుసగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో నక్సలైట్లు మరణిస్తుండడం తెలిసిందే. ఈ క్రమంలో కొన్నిసార్లు భద్రతా బలగాల తరపున కొ ందరు గాయపడడం విదితమే. అయితే నక్సలైట్ల తరపున భారీ నష్టం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ ఖిల్లా అబూజ్‌మడ్‌ను కైవసం చేసుకు నేందుకు కేంద్ర బలగాలతో కలిసి రాష్ట్రాల పోలీసులు వరుసగా బేస్ క్యాంపులు ఏర్పాటు చేసుకుని ముందుకు సాగుతున్నాయి. ఈ క్రమంలో దండకారణ్యంలో గల అనేక నక్సలైట్ల శిబి రాలను పోలీసులు ధ్వంసం చేయడంతో పాటు వారికి చెందిన అనేక అమరవీరుల స్తూపాలను నేల మట్టం చేశారు. తమ నేతల స్తూపాలను పోలీసులు ధ్వంసం చేయ డం నక్సలైట్లకు రుచించడం లేదు. ఇదే సమయంలో వరుసగా తగులుతున్న ఎదురుదెబ్బలకు ప్రతీకారంగా బీజాపూర్ లోని కుత్రు అటవీ ప్రాంతంలో నక్సలైట్లు ఐఈడీ మందు పాతర పేల్చి తొమ్మిది మంది పోలీసులను హత్య చేశారు. ఛత్తీస్‌ఘడ్‌లో గతంలో అనేకసార్లు పోలీసుల వాహనాలను నక్సలైట్లు మందుపాతరలతో పేల్చి వేసిన ఉదంతాలున్నాయి. ఈ ఘటనల్లో పదుల సంఖ్యలో పోలీసులు మృత్యువాత పడ్డారు. అయితే ఛత్తీస్‌ఘడ్‌లో సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ల సంఖ్య పెరిగిన తరువాత నక్సల్స్ కట్టడి ఎక్కువయ్యింది. దీంతో పోలీసులపై ఎలాగైనా ప్రతీకారం తీర్చుకోవాలని మావోయిస్టు నాయకత్వం తమ క్యాడర్‌ను ఆదేశించించడంతో పోలీసులను లక్ష్యం చే సుకుని నక్సలైట్లు మందుపాతర పేల్చినట్లు తెలుస్తోంది. ఇటువంటివి మరిన్నింటిని నక్సలైట్లు అమర్చి వుంటారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. సాధార ణంగా నక్సల్స్ ఏరివేతకు పోలీసులు కాలి నడకన లేదా వాహనాలలో వెళుతుంటారు. కాలినడకన వెళ్లే వ్యక్తులపై మందుపాతర పేల్చడం వల్ల నష్టం తక్కువగా వుంటుందని, వాహనంలో వెళ్లే వారిని లక్ష్యం చేసుకుంటే నష్టం ఎక్కువగా వుంటుందని నక్సలైట్లు భావిస్తుంటారు. ఇదే సూత్రం ఆధారంగా కుత్రు అటవీ ప్రాంతంలో నక్సలైట్లు పోలీ సులను లక్ష్యం చేసుకుని మందు పాతర పేల్చారు. ఛత్తీస్‌గఢ్ విషయం ఇలా వుంటే తెలంగాణలోని ములుగులోనూ నక్సలైట్లు పోలీసులను లక్ష్యం చేసుకుని మందు పా తర అమర్చారు. అయితే అదృష్టవశాత్తూ ఇక్కడ ఎటువంటి ప్రాణ నష్టం వాటిల్లలేదు. ఈ మందు పాతరపై పోలీసుల వాహనం వెళ్లివుంటే కచ్చితంగా నష్టం ఎక్కువగా వుండేది. అయితే ఓ గిరిజన యువకుడు కాలు పెట్టడంతో గాయపడ్డాడు. కుత్రు, ములుగు ఘటనల తరువాత ఛత్తీస్‌ఘడ్‌తో పాటు ఆ రాష్ట్రానికి సరి హద్దుగా వున్న ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల పోలీసులను నిఘా వర్గాలు అప్రమత్తం చేశాయి. ఈ ప్రాంతాలలో నక్సలైట్లు మరిన్ని మందు పాతరలు అమర్చి వుంటారని నిఘావర్గాలు అంచనాకు వచ్చాయి. కుత్రు, ములుగు ఘటనల నేపథ్యంలో నక్సలైట్ల కూంబింగ్‌కు వెళ్లే పోలీసులు మరింత జాగ్రత్తగా ఉండాలని, ఏమరపాటుగా వుండరాదని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్, దంతేవాడ, సుకుమా జిల్లాలతో పాటు ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో అనుమానిత ప్రాంతాల్లో మందుపాతరల కోసం గాలింపు చేబట్టారు.

> అప్రమత్తంగా ఉండాలని ఛత్తీస్‌గఢ్, తెలంగాణ భద్రతా బలగాలకు నిఘా వర్గాల హెచ్చరిక



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### సంప్రదాయాలను పరిరక్షించడం మన బాధ్యత

### నారావారిపల్లిలో నారా దంపతులు

**చంద్రగిరి, జనవరి 13, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరీ అన్నారు. సంక్రాంతి సంబరాలను సొంతూరులో జరుపుకునేందుకు నారా వారు కుటుంబంతో సహా నారావారిపల్లికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగింటి సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో సంక్రాంతి సంబరాలలో భోగిపండుగ రోజున ప్రధానమైన గొబ్బిళ్ళు, ముగ్గుల పోటీలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అన్నారు. మహిళలకు ముగ్గుల పోటీలు, గొబ్బిళ్ళ పోటీలు, విద్యార్థులకు బెలూన్ బ్లాస్టింగ్, మ్యూజికల్ ఛైర్స్, పొటాటో గ్యాదరింగ్, గన్నీబ్యాగ్ రేస్, లెమన్ స్పూన్, వంటి అనేక ఉత్సాహభరితమైన పోటీలను ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వేదికపై అధిష్టించగా, నారా భువనేశ్వరీ పోటీలను ఆయనకు వివరించారు. ఈ పోటీలను తిలకించిన నారా దంపతులు క్రీడాకారులు, మహిళల ప్రదర్శనల స్ఫూర్తిని గమనించి మనస్ఫూర్తిగా నవ్వుకున్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి మనవడు నారా దేవాన్ష్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఉత్తేజపరచడం మరింత ఆసక్తిని కలిగించింది. ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారికి రూ.10,116/-లు నగదు బహుమతులను అందజేశారు.

అదేవిధంగా విద్యార్థులకు బహుమ తులు అందజేసి మహిళలు, విద్యార్థులతో వేర్వేరుగా గ్రూప్ ఫోటో తీయిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బ్రాహ్మి ణి, నందమూరి వసుంధర, ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎం ఎల్‌ఏలు పులివర్తి నాని, అమర్‌నాద్‌రెడ్డి, గాలి భానుప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు తెలుగు సాంప్రదాయాలకు ప్రతీకలు

### తెలంగాణ పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్

**తొట్టంబేడు, జనవరి 13, ప్రభాతవార్త:** మన తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణా రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ గుమ్మళ్ళ.సృజన అన్నారు. టిటిడి జెఇఒగా తిరుమలలో సేవలందించి, అటు కర్నూలు జిల్లా కలెక్టర్‌గా, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శిగా, దేవాదాయశాఖ కమిషనర్‌గా సేవలందించి ప్రస్తుతం పదవీవిరమణ చేసిన జి.బలరామయ్య, తమ కుటుంబసభ్యులతో సంక్రాంతి పండుగరోజున ప్రతి ఏడాది క్రమం తప్పకుండా తమ స్వగ్రామమైన తొట్టంబేడు మండలంలోని పూడి గ్రామానికి వస్తారు. ఈసందర్భంగా ఆయన కుమార్తె తండ్రిబాటలో పయనించి ఆయన్ను ఆదర్శంగా తీసుకుని నేడు తెలంగాణా రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ గుమ్మళ్ళ సృజన ఆధ్వర్యంలో సోమవారం స్వగ్రామం పూడిలో సంక్రాంతి సంబరాలను అంగరంగవైభంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ మన సంస్కృతి, నాగరికతలకు అనుగుణంగా పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని ఇందులో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు ఎంతో ముఖ్యమైనవిగా అభిప్రాయపడ్డారు. నేడు యువత వారివారి ఉద్యోగరీత్యా, కుటుంబబాధ్యతలుకు మాత్రమే పరిమితం అవుతున్నారని రాష్ట్రం గురించి కూడా పట్టించుకోవాలని కోరారు.

అనంతరం గ్రామంలోని 'స్పందన స్వచ్ఛంద సేవాసంస్థ', పూడియువజన సేవా సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని యువకులకు, చిన్నారులకు, క్రీడాకారులకు బాల్‌బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, కోకో, చిన్నారులకు మ్యూజికల్‌ఛైర్స్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. పండుగ సమయాల్లో స్వగ్రామంలో అందరితో గడపడం తమకు ఎంతో ఆనందమని ఆమె వివరించారు. రానురాను పండుగ ప్రాభవం తగ్గిపోతోందని సినిమాలు, టివిల వలన యువత పాశ్చాత్య సంస్కృతికి అలవాటుపడుతోందన్నారు. టివిలు, ఇంటర్‌నెట్‌లు వచ్చిన తర్వాత యువత పాశ్చాత్య సంస్కృతికి అలవాటుపడుతున్నారని భావితరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను అందించాలంటే వీటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చిన్ననాటి గుర్తులు అందరికీ గుర్తుండాలంటే తాము పుట్టిన పల్లెసీమలను మరచిపోకూడదన్నారు.

రానురాను పండుగలకు ప్రాముఖ్యత తగ్గిపోతోందని పండుగ ప్రాశస్త్యాలను తెలుసుకునేందుకు తమ వంతు ప్రయత్నాలుచేస్తున్నామన్నారు. గత పది సంవత్సరాలుపైగా తాము సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నామన్నామని, గ్రామీణ క్రీడలైన గోళీలు, బొంగరాలు, చిల్లంకోడు, కబడ్డీలతో పాటు వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు, మహిళలకు రంగవల్లులు పోటీలు నిర్వహించి నిర్వహించి చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపుతామన్నారు.

కార్యక్రమాల్లో మాజీ దేవాదాయశాఖ కమిషనర్ గుమ్మళ్ళబలరామయ్య, న్యాయవాది పి.రవితేజ, స్పందన స్వచ్ఛందసేవాసంస్థ సభ్యులు జలకంబాలమురళీ, జలకం.శ్రీనివాసులు, మాధవయ్య, చక్రి,పలువురు సభ్యులు, గ్రామస్తులు చిన్నారులు పాల్గొన్నారు. కాగా ఆయన్ను దుశ్శాలువ ఎంజిఎం హోటల్ డైరెక్టర్ గుడ్లూరు మల్లికార్జుననాయుడు దుశ్శాలువతో సత్కరించారు.

## అధికార లాంఛనాలతో మాజీ ఎంపి మంద జగన్నాథం అంత్యక్రియలు

### అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు పొన్నం, జూపల్లి

**హైదరాబాద్ (సైదాబాద్), జనవరి 13, ప్రభాతవార్త:** మాజీ పార్లమెంటు సభ్యులు మంద జగన్నాథం అంత్య క్రియలను అధికార లాంఛనాలతో సైదాబాద్‌లోని ధోభీఘాట్ శ్మశాన వాటికలో సోమవారం నిర్వహించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంద జగన్నాథం ఆదివారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. అంత్యక్రియలు సోమవారం దోభీఘాట్ శ్మశానవాటికలో ముగిసాయి. చంపాపేటలోని ఆయన నివాసం నుంచి దోభీఘాట్ శ్మశానవాటిక వరకు అంతిమ యాత్రను నిర్వహించారు. మంద జగన్నాథం అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుని అందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అధికారులు అంత్యక్రియల కోసం తగిన ఏర్పాట్లు చేశారు.

**నివాళులర్పించిన ప్రముఖులు..**

మాజీ ఎంపి మంద జగన్నాథం మృతి చెందిన విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు చంపాపేటలోని ఆయన నివాసానికి వచ్చి మంద భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు. మంద జగన్నాథంతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకు న్నారు. ఎంపిగా ఆయన ప్రజలకు ఎన్నో సేవలందించారని, నిత్యం ప్రజల గురించి పరి తపించే నాయకుడిని రాష్ట్రం కోల్పోయింద న్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరాం, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎంపి రాములు, ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ రాజయ్య, ఎల్‌బినగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మధుయాష్కీ, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ, ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, మాజీ ఎంపి కె.కేశవరావు, బిఆర్‌ఎస్ నాయకులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తదితరులు చంపాపేటలోని మంద జగన్నాథం నివాసానికి వచ్చి మంద భౌతికకాయం వద్ద నివా ళులర్పించి ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు.

**మాజీమంత్రి కెటిఆర్ నివాళులు..**

అనారోగ్యంతో కన్నుమూసిన మాజీ ఎంపి మంద జగన్నాథం భౌతిక కాయానికి బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నివాళులర్పించారు. చంపాపేటలోని మంద జగన్నాథం ఇంటికి చేరుకున్న కెటిఆర్, మందా భౌతికకాయానికి నివాళు లర్పించి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం కెటిఆర్ మీడి యాతో మాట్లాడుతూ మంద జగన్నాథం రాజకీయాల్లో వివాదరహితుడని, సౌమ్యుడని, ఆయన మరణంతో రాష్ట్రం ఒక సీనియర్ రాజకీయవేత్తను కోల్పో యిందన్నారు. నాలుగుసార్లు ఎంపిగా ఆయన అందించిన సేవలు చిరస్మణీ యమని అన్నారు.



మాజీ ఎంపి మంద జగన్నాథం అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు తదతరులు

## ఎగువఘాట్‌లో అడ్డంగా తిరగబడిన ఆర్టీసి బస్సు

### ఇంజిన్‌ఆయిల్ వల్లే బ్రేక్‌లు పడక రక్షణ గోడకు ఢీ

**తిరుమల, జనవరి 13, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినుండి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో సోమవారం మధ్యాహ్నం ఆర్టీసి బస్సు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని రోడ్డుకు అడ్డుగా తిరగబడింది. ఈ సంఘటనలో బస్సులోని ప్రయాణీకులు, టిటిడి ఉద్యోగులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. బస్సుడ్రైవర్ లోకేశ్‌కూడా గాయాలకు గురయ్యాడు. శ్రీకాళహస్తిడిపోకు చెందిన ఆర్టీసి బస్సు సోమవారం మధ్యాహ్నం తిరుమలకు వస్తున్న సమయంలో 12వ కిలోమీటర్ వద్ద హరిణి విశ్రాంతి కేంద్రానికి సమీపంలో జోరు వర్షం కురుస్తోంది. అప్పటికే అక్కడ రోడ్డుపై వాహనం ఇంజన్ ఆయిల్ ఎక్కువగానే పడివుంది. దీన్ని గమనించలేని బస్సు డ్రైవర్ సాధారణ రీతిలోనే వేగంగా వస్తుండటంతో బ్రేక్‌వేసినా అదుపులోకి రాలేదు. దీంతో కుడివైపున ఉన్న డివైడర్‌ను ఢీ కొన్ని రక్షణగోడను కొట్టి ఆగిపోయింది. బస్సు రోడ్డుకు అడ్డుగా తిరగబడింది. దీంతో తిరుమలకు వచ్చే అప్‌ఘాట్‌లో సుమారు 3కిలోమీటర్ల వరకు వాహనాలు ఆగిపోయాయి. ట్రాఫిక్ స్తంభించిపోయింది. సమాచారం అందుకున్న అలిపిరి ఏవిఎస్‌ఓ రాజశేఖర్ వాహనాలను టోల్‌గేట్‌లోనే నిలుపుదలచేశారు. ఆర్టీసి సిబ్బంది, తిరుమల ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్, ఏవిఎస్‌ఓ రాజశేఖర్ తమ సిబ్బందితో సంఘటనాస్థలికి చేరుకున్నారు. చాలాసమయం శ్రమించి బస్సును క్రేన్ సాయంతో పక్కకు తరలించారు. ఆ తరువాత వాహనాలను తిరుమలకు అనుమతించారు. కాగా గాయపడిన వారిని తిరుపతి రుయాకు తరలించారు.



## పటిష్ట వ్యూహంతో ప్రశాంతంగా వైకుంఠద్వార దర్శనం

**తిరుమల, జనవరి 13, ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏకాదశి, ద్వాదశి ఘడియల్లో వైకుంఠద్వార దర్శనాలను పటిష్ట ప్రణాళికలతో టిటిడి అధికారులు ప్రశాంతంగా చేయించగలిగారు. గత నాలుగురోజులుగా ఆన్‌లైన్‌లో పొందిన టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో తీసుకుంటున్న దర్శన టోకెన్లతో భక్తులు తిరుమలకు చేరుకుంటే వారికి ఆలయంలోనికి సాఫీగా క్యూలైన్లలో వచ్చేలా చూస్తున్నారు. తిరుపతిలోని ప్రత్యేక కౌంటర్ల వద్ద తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల భక్తులేగాక తెలుగురాష్ట్రాల భక్తులు కూడా తిరుపతికి చేరుకుని రోజువారీగా 43వేల టోకెన్లు ప్రశాంతంగా అందుకుంటున్నారు. ఉదయం నుండి అర్ధరాత్రి వరకు భక్తులు తిరుమలలోని వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌ద్వారా ఆలయంలోనికి చేరుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకుంటున్నారు. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవికాంప్లెక్స్ ప్రాంతాల్లోని టోకెన్ కౌంటర్ల వద్ద పక్కావ్యూహంతో, పటిష్ట ప్రణాళికలతో భక్తులకు సౌకర్యాలు కల్పించారు. భద్రత సిబ్బంది భక్తులను నియంత్రించి వరుసక్రమంలో అనుమతించడంతో టోకెన్లు వచ్చిన భక్తులు వచ్చినట్లు పొందుతున్నారు. ప్రవేశ,నిష్క్రమణ ద్వారాలను పటిష్టంగా నిర్వహించడంతో ఎక్కడా ఏ చిన్నపాటి అసౌకర్యం, ఇబ్బంది లేకుండా టోకెన్లు జారీ జరుగుతోంది. మూడురోజులుగా 10వతేదీ వైకుంఠ ఏకాదశిన 60,094మంది భక్తులు, 11న ద్వాదశిన 53,103మంది భక్తులు, 12న మూడోరోజు 70,966మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం చేయించారు. సోమవారం సాయం త్రం వరకు 42వేలమంది భక్తులు వైకుంఠద్వారంలో శ్రీవారిని దర్శించుకున్నారు. మరుసటిరోజు దర్శనానికి వస్తుండటంతో ప్రశాంతంగా సాగుతోంది. తిరుపతి పరిసరాల్లోని స్థానికులు కూడా ఆధార్‌కార్డులతో ఈ దర్శన టోకెన్లు పొందుతున్నారు.

## కనువిందు చేసిన దేశ, విదేశీ పతంగులు

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జనవరి 13, ప్రభాతవార్త:** హైదరాబాద్ మినీ ఇండియా అని, దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఈ ప్రాంతంలో ఉంటారని రాష్ట్ర పరా ్యటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి క్రిష్ణారావు తెలిపారు. అంతర్జాతీయ కైట్స్ అండ్ స్వీట్ వేడుకలను సోమవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జ్యోతి ప్రజ్వల చేసిన ప్రారంభించారు. ఈ వేడుకల్లో దేశ, విదేశాల నుంచి ఈ కైట్స్ వేడుకల్లో పాల్గొన్నారు. తెలుగు ప్రజలందరికి మంత్రులు సం క్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కైట్స్ ఫెస్టివల్‌కు 16 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ కైట్స్ ప్లేయర్లు, వివిధ రాష్ట్రాల నుంచి 60 మంది కైట్స్ ప్లేయర్లు పాల్గొన్నారు. 400 రకాల స్వీట్ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్, రోడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి,రామ్‌రెడ్డి,ఫైనాన్స్ కమీషన్ మెంబర్ సుధీర్ రెడ్డి,పర్యాటక, సాంస్కృతిక శాఖ కార్యదర్శి స్మితా సబర్‌వాల్, పరా ్యటక సంచాలకులు జెండగే హనుమంత్, బాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరిక్రిష్ణ, కైట్ ఫెస్టివెల్ కన్సల్టెంట్ పవన్, డి.సోలంకి, క్లీక్కు కన్వీనర్ బెంజిమెన్, దేశ, విదేశాలకు చెందిన కైట్స్ ప్లేయర్స్, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

## 'సంక్రాంతికి బంపర్ ఆఫర్' ప్రకటనలను నమ్మవద్దు

### సెల్‌ఫోన్ వినియోగదారులకు

### టిజిసిఎస్‌బి హెచ్చరిక

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్లు సంక్రాంతి పండగ వేళ కొత్త తరహా మోసాలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే మహా కుంభమేళ సందర్భంగా హోటళ్లు, గెస్ట్ హౌస్‌లు, త్రివేణి సంగమంలో ప్రత్యేక స్నానాలు, పూజల పేరిట నకిలీ వెబ్‌సైట్లు ప్రారంభించి అమాయకులను టోకరా వేసిన సైబర్ నేరగాళ్లు ఇప్పుడు సం క్రాంతి పండగ వేళ కొత్తరకం నేరాలను ఎంచుకున్నారు. పండగ వేళ సెల్‌ఫోన్‌లను ఆఫర్‌లో భాగంగా ఉచితంగా ఛార్జింగ్ చేస్తామని, ఊహించని విలువైన బహుమతు లను అందుకోండి, మేము సూచించిన మాల్స్‌లో ఉచితంగా షాపింగ్ చేసుకునే అవకాశం కల్పిస్తాం...అంటూ సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా వేదికగా రెండు రోజు లుగా ప్రకటనలు ఇస్తుండడంపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) దృష్టి సారించింది. ఈ తరహా ప్రకటనల్లో అంతా మోసం వుందని, వీటిని నమ్మి ఫోన్‌లో క్లిక్ చేస్తే బ్యాంకులో వున్న నగదు క్షణాల్లో మాయం అవుతుందని టిజిసిఎస్‌బి అధికారులు హెచ్చరించారు. ఈ కామర్స్, ఆన్‌లైన్ వెబ్‌సైట్లతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాల పేరుతో వచ్చే ఫేక్ లింకులకు క్లిక్ చేయవద్దని ఆ విభాగం అధికారులు కోరుతున్నారు. ఈ తరహా మోసాలపై బాధితులు వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని టిజిసిఎస్‌బి అధికారులు కోరారు. మహా కుంభమేళ సందర్భంగా ప్రయోగరాజ్‌లో ప్రత్యేక ఏర్పాట్ల పేరిట హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారి నకిలీ వెబ్‌సైట్‌ను వాడి లక్షా 50 వేల రూపాయలను పోగొట్టుకున్నాడు. ఇదే సమయంలో ఎపి సిఎం చంద్రబాబు నాయుడు పేరులో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి రా యితీపై మాల్స్‌లో దుస్తులు, షోరూంలలో వాహనాలను కొనుగోలు చేసే అవకాశం ఇస్తున్నట్లు సోషల్ మీడియా ద్వారా తెలుగు రాష్ట్రాల్లో విరివిగా ప్రకటనలు చేయసాగారు. ఇటువంటి ప్రకటనలను నమ్మవద్దని టిజిసిఎస్‌బి అధికారులు కోరారు. ఇదంతా సైబర్ నేరగాళ్ల పన్నాగమని వారు హెచ్చరించారు.



చిలకవాగు కల్వర్టులోకి దూసుకువెళ్లిన బైక్

## అదుపుతప్పి చిలకవాగు కల్వర్టులోకి దూసుకువెళ్లిన బైక్

### యువకుడిని గమనించి బయటకు తీసిన స్థానికులు

**తాండూరు, జనవరి 13, ప్రభాతవార్త:** అదుపుతప్పి ఓ బైకు చిలుకవాగు కల్వర్టులోకి దూసుకు వెళ్లింది. యువకుడు బైక్‌తోపాటు కల్వర్టులో పడిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే తేరుకొని యువకుడితో పాటు బైక్‌ను బయటకు తీసుకువచ్చారు. ఈ సంఘటన తాండూరు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు.. తాండూరు కోడంగల్ రోడ్డు మార్గంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న జాతీయ రోడ్డు పనుల్లో భాగంగా బ్రిడ్జి సమీపంలో కల్వర్టు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. సోమవారం సాయంత్రం తాండూరు నుంచి కోడంగల్‌వైపు ఓ యువకుడు బైక్‌పై వెళ్తున్నాడు. అయితే, కల్వర్టు నిర్మాణం వద్ద ఎలాంటి బారికేడ్లు లేకపోవడంతో యువ కుడు అదుపుతప్పి బైక్‌తోపాటు కల్వర్టులోకి దూసుకుపోయాడు. గమ నించిన స్థానికులు వెంటనే యువకున్ని బైక్‌ను బయటకు తీశారు. కల్వర్టు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు వాపోయారు. నడిరోడ్డుపై కల్వర్టు పనులు చేపడుతున్నా ఎలాంటి బారికేడ్లు ఏర్పాటు చేయకపోవడం అధికారుల పర్యవేక్షణ లోపమే అంటూ మండిపడ్డారు. జరగరానిది జరిగితే బాధ్యులు ఏవరంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే కల్వర్టు వద్ద జాగ్రత్తలు చేపట్టాలని, సూచిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని కోరారు.

## ఐఐటి హైదారబాద్-జెఎన్‌టియుహెచ్ మధ్య విద్యా, పరిశోధనా సహకారం

### ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్‌తో జెఎన్‌టియు విసి భేటీ

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** ఐఐటీ హైదరాబాద్‌తో విద్యా, పరిశోధనా సహకారాన్ని పెంపొందించడం కోసం జేఎన్‌టీయూ చర్యలు తీసు కోనుంది. ఇందుకు సంబంధించి ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బూదరాజు శ్రీనివాస మూర్తితో జేఎన్‌టీయూ ఇన్‌చార్జ్ వీసీ, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావుతో కలిసి సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ, ఐఐటీ హైదరాబాద్ మధ్య విద్యా, పరిశోధనా సహ కారాన్ని బలపరచడంతోపాటు ఇన్నోవేషన్ మరియు పరిశోధనకు ఆధునిక ప్రయోగశాలలను ఏర్పాటు చేయడంతోపాటు ఇతర అనేక కీలక అంశాలపై చర్చలు జరిపారు. ప్రధానంగా పరిశోధన కార్యకలాపాలను మెరుగుపరచడం, ప్రస్తుత ప్రయోగశాలలను అభివృద్ధి చేయడం, ప్రయోగశాలలను షేర్ చేసుకునే అవకాశాలపై చర్చించారు. వివిధ కోర్సుల్లోని పాఠ్యాంశాల్లో కొత్త సాంకేతికతలను ప్రవేశపెట్టడం, విద్యార్థుల ఉద్యోగావకాశాలతోపాటు యూనివర్సిటీ అభివృద్ధిని మెరుగుపరచడం గురించి చర్చించారు. రెండు ప్రతిష్టాత్మక సంస్థల మధ్య సహకారాన్ని పెంచుకోవడం, సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, అధ్యాపకులు, విద్యార్థుల మార్పిడి ప్రోగ్రామ్స్ తోపాటు.. అధునిక ప్రయోగశాలలను ఏర్పాటు చేయడం ద్వారా దేశంలో సాంకేతికత, ఇన్నోవేషన్ మరియు పరిశోధన రంగాలలో ప్రగతిని సాధించాలని భావిస్తున్నారు. విద్యార్థుల కోసం కటింగ్-ఎడ్జ్ పరిశోధన, టెక్నాలజీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో రెండు సంస్థలు కలిసి పని చేయడానికి అవకాశాలను పరిశీలిస్తున్నారు. రెండు సంస్థల భాగస్వామ్యం సాంకేతికత అభివృద్ధి, ఇన్నోవేషన్ మరియు పరిశోధనలో మంచి అవకాశాలను అందిస్తుందని.. ఇకపైన విద్యా రంగంలో ప్రతిష్టను పెంపొం దించేందుకు దోహదపడుతుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

**సుల్తాన్‌పూర్ క్యాంపస్‌ను సందర్శించిన బాలకిష్టారెడ్డి..**

తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, జేఎన్‌టీయూ ఇన్‌ఛార్జ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వి బాలకిష్టా రెడ్డి, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె వెంకటేశ్వర రావుతో కలిసి సోమవారం జేఎన్‌టీయూ సుల్తాన్‌పూర్ క్యాంపస్‌ను తనిఖీ చేశారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి నరసింహ, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సునీతా రెడ్డితోపాటు ఇతర బోధన సిబ్బందితో మాట్లాడారు. తరగతి గదులు, గ్రంథాలయం, వసతి గృహాలు, భోజనశాల, స్టాక్ రిజిస్ట్రర్లను వీసీ బాలకిష్టారెడ్డి పరిశీలించారు. అన్ని విభాగాలు, వసతి గృహాల్లో శుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు.. గడియార స్థంభం, ఆడిటోరియం నిర్మాణం మరియు ఫార్మసీ కళాశాల భూమి విస్తరణ కోసం ప్రతిపాదనలు సమర్పించారు. ప్రతిపాదనలను సమీక్షించి, రిజిస్ట్రార్‌తో చర్చించి వాటి అమలుకు హామీ ఇచ్చారు.

14-1P g7exHMNWJQE.qxd:14-1P g7exHMNWJQE.qxd 01/01/01 9:21 AM Page 1



# పిపిపి విధానంలో రాష్ట్రంలో 9 వైద్య కళాశాలల్లో రక్షణ చర్యలకు ప్రతిపాదనలు

## సేఫ్ క్లోజ్ వ్యయం రూ.100 కోట్లు, పిపిపి ముసాయిదా బాధ్యతలు ఆర్థిక శాఖకు అప్పగింత

**విజయవాడ,జనవరి 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తొమ్మిది కొత్త వైద్య కళాశాలల నిర్మాణాలు దెబ్బతినకుండా సేఫ్ క్లోజర్ క్రింద ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకు రూ.100 కోట్ల వరకు వ్యయం కానుంది. ఆయా కళాశాలల భవనాల్లో వినియోగించిన ఇనుము,చెక్క,ఇతర వస్తువుల పరిరక్షణకు ఇతర అవసరాలకు కలిపి అంత ఖర్చవుతుందని ఇంజనీర్లు ప్రతిపాదనలు చేశారు. సేఫ్ క్లోజర్ జాబితాలో మార్కాపురం,మదనపల్లె,పులివెందుల,ఆదోని,అవలాపురం,బాపట్ల,పెనుకొండ,నర్సీపట్నం,పాలకొల్లు కళాశాలలు ఉన్నాయి. అందులో పార్వతీపురం కళాశాల ఉన్నా,ఇక్కడ నిర్మాణాలు చేపట్టలేదు. తొమ్మిది కళాశాలల నిర్మాణ పనులకు ఇప్పటి వరకు సుమారు రూ.వెయ్యి కోట్ల వరకు ఖర్చు పెట్టారు. గత ప్రభుత్వం ఎటువంటి ముందు చూపు ప్రణాళిక లేకుండా ఈ కళాశాలల నిర్మాణం చేపట్టిందని సాక్షాత్తు సీఎం చంద్రబాబు ఇటీవల విమర్శించారు. రెండు దశల్లో ప్రారంభం కావాల్సిన ఈ కళాశాలలకు సంబంధించి పూర్తి స్థాయిలో నియామకాలు చేపట్టలేదనేది కూటమి ప్రభుత్వ ఆరోపణ. బిల్లుల చెల్లింపులు చేయకపోవడంతో పనులు అర్థాంతరంగా నిలిచాయి. దీంతో ప్రస్తుత కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో వాటిని నడపాలని నిర్ణయించింది. ఈ విధానంలో ఎంపిక చేసిన సంస్థలకు కళాశాలలను అప్పగించేంత వరకు,నిర్మాణాలు పాడవకుండా ఏమేం పనులు చేపట్టాలో నిర్ణయించేందుకు ఇరిగేషన్,ఆర్ అండ్ బి,పరిశ్రమల శాఖల ఇంజనీర్లతో ఓ కమిటీని నియమించనున్నారు. ఈ ఉత్తర్వులు త్వరలో వెలువడనున్నాయి. కమిటీ ప్రతినిధులు ఆయా నిర్మాణాలను పరిశీలించిన తర్వాత సేఫ్ క్లోజర్ టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుందిగత ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం 2024-25 విద్యా సంవత్సరం నుండి ప్రారంభించాలనుకున్న వైద్య కళాశాలల్లో ప్రథమ సంవత్సరం తరగతుల నిర్వహణకు తగ్గట్లు ల్యాబ్‌లు,తరగతి గదులు,హాస్టళ్ళ నిర్మాణాలు పూర్తయ్యాయి. 2025-26 నుండి ప్రారంభించాలనుకున్న వాటిల్లో మాత్రం ప్రాథమిక దశలోనే ఉన్నాయి.వీటి నిర్వహణ భాధ్యతలను పీపీపీ విధానంలో ఎంపిక చేసిన సంస్థలకు అప వ్రగిస్తారు. దీనికి సంబంధించిన ముసాయిదా తయారీ భాధ్యతలను ప్రభుత్వం ఆర్థిక శాఖకు అప్పగించింది. ఈ పనులు యుద్దప్రాతిపదికన జరిగితే...ఆయా కళాశాలల్లో 2026-27 విద్యా సంవత్సరంలో తరగతులు ప్రారంభమయ్యే వీలుంటుంది. ఈ ఏడాది సెప్టెంబరు,అక్టోబరులో వాటిల్లో తరగతుల నిర్వహణకు అనుమతి కోరుతూ జాతీయ వైద్య కమీషన్‌కు ధరఖాస్తు చేయాలి. ఆలోగా వైద్యుల నియామకాలు,ప్రథమ సంవత్సరం తరగతుల నిర్వహణకు తగ్గట్లు నిర్మాణాలను సిద్ధం చేయాలి. పీపీపీ విధానంలో సంస్థల నుండి వచ్చే స్పందనను అనుసరించి కళాశాలల్లో ఒకేసారి తరగతులు ప్రారంభమవుతాయా?లేదా?అన్న తేలనుంది. పిడురాళ్ళ వైద్య కళాశాలల నిర్మాణం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కొనసాగుతోంది. ఇక్కడి తరగతులు 2026-27లోనే ప్రారంభం కానున్నాయి.



గంగిరెద్దుల విన్యాసం తిలకిస్తున్న మంత్రి కొలుసు

# తెలుగువారి అతి పెద్ద పండుగ సంక్రాంతి

## సంక్రాంతి సంబరాల్లో సమాచార మంత్రి కొలుసు పార్థసారధి

**విజయవాడ.జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు వారి పెద్ద పండుగైన సంక్రాంతిని రాష్ట్ర గృహనిర్మాణ ,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి గారు కమలా లక్ష్మి దంపతులు రంగ రంగ వైభవంగా విజయవాడలోని వారి స్వగృహము నందు నిర్వహించారు తొలుత పార్థసారధి దంపతులు భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. గంగిరెద్దుల భస్వన్న విన్యాసాలు తిలకించి అవి ఇచ్చే గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం కమలా లక్ష్మి గాలి పాతంగులను గాలిలోకి వదిలి రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి అన్నారు.ప్రతి ఏటా మొట్ట మొదటిగా వచ్చే పండుగ సంక్రాంతి అని, ఇది రైతుల పండుగ అన్నారు. సాంప్రదాయాలు, అచారాలు మనదేశ సంపదని వాటిని గుర్తు చేసేదే ఈ పండుగ అని మంత్రి పేర్కొన్నారు. సూర్య భగవాణుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ అందరి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో చీకటి తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. సూర్య భగవానుడు ఆశీస్సులతో రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు ప్రజలు సహకరించాలన్నారు.రైతులంతా సుఖ సంతోషాలతో ఉండాలంటే సకాలంకో వర్షాలు కురవాలి ప్రకృతి సహకరించాలని దానికి ఆ సూర్య భగవానుడి కరుణా కటాక్షం ఉండాలని అన్నారు సూర్య భగవానుడి ఆశీస్సులతో ప్రకృతి వైపరీత్యాలు తొలగి ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలన్నారు. భగవంతుని చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందాలన్నారు. సంక్రాంతి సందర్భంగా దేవుళ్ళ అందరి ఆశీస్సులతో మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు. నూజివీడు నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నమన్నారు.. రానున్న 3 సంవత్సరాల్లో అమరావతిలో దేశంలో ఎక్కడా లేని రాజధాని నిర్మించబోతున్న కూటమి ప్రభుత్వం వరల్డ్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో దేశంలోనే నెంబరు 1 రాజధానిని నిర్మించబోతున్న కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి మన నారా చంద్రబాబు నాయుడు సంకల్పానికి మనమందరం సహకరించాలని కోరారు రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమం కోసం రోజుకి 14 గంటలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. భావి తరాల అభివృద్దే అజెండాగా పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ప్రపంచ దేశాలన్నీ పర్యటించి సాంకేతికను నూతన విధానాలన్ని జోడించి రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి మన చంద్రబాబు అన్నారు త్వరలో చింతలపూడి ప్రాజెక్టను పూర్తి చేసి నియోజకవర్గ ప్రజల త్రాగు సాగు నీటి కష్టాలు త్వరలో తీరుస్తున్న ప్రభుత్వం మాది అన్నారు అలాగే గొప్ప విజన్ ఉన్న యువనాయకుడు మన నారా లోకేష్ బాబు అన్నారు ఎంతో అనుభవం చిత్త శుద్ధి ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి అన్నారు. రైతుల నుండి ధాన్యం కొన్న 48 గంటల్లో నగదు జమ చేస్తున్న ప్రభుత్వం మాది మంత్రి 20 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నూజివీడు నియోజకవర్గంలో రూ,20 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో పూర్తి చేస్తామన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్న ప్రభుత్వము కూటమి ప్రభుత్వం ప్రజలు తమకు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించి పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు.

# ప్రభుత్వరంగ బ్యాంకులకు 15న సెలవు!

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వరంగ బ్యాంకులకు సంక్రాంతి సెలవుల విషయంలో ఏపీ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకు ఉద్యోగులకు మరో రోజు అదనంగా సెలవు పొడిగించింది. ఈ నెల 15న బ్యాంకు పనిచేయవలసి ఉంది.అయితే ఆరోజు అంటే కనుమ పండుగను దృష్టిలో ఉంచుకుని శెలవును ఇచ్చింది.బ్యాంకు పొడిగించిన శెలవు రీత్యా ఈ నెల 16న తిరిగి తెరుచుకుంటాయి.ఈ మేరకు సోమవారం ఏపీ చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. 2025 ప్రభుత్వ సెలవుల్లో ఏపీ ప్రభుత్వరంగ బ్యాంకులకు జనవరి 14న మాత్రమే సంక్రాంతి సెలవుగా ప్రకటించారు. కనుమ రోజు (బుధవారం) బ్యాంకులు యథావిధిగా పనిచేయాలి. దీంతో ఏపీ ప్రభుత్వం యునైటెడ్ ఫోరం ఫర్ బ్యాంక్ యూనియన్స్, ఏపీ స్టేట్ యూనియన్ ఎల్లుండి కనుమ నాడు కూడా సెలవు ప్రకటించాలని విన్నవించాయి. యూనియన్ల అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన ఏపీ ప్రభుత్వం... బ్యాంకులకు అదనంగా మరో రోజు కూడా సెలవును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.



## సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ ఈతల పోటీల్లో జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ విజయభేరి

**జగ్గయ్యపేట, జనవరి 13, ప్రభాతవార్త :** కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం కెనాల్ వద్ద సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ ఈతల పోటీల్లో ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ విజయభేరీ మోగించారు. పలు విభాగాల్లో జరిగిన పోటీల్లో ఆరుగురు మహిళలు, నలుగురు పురుషులు పాల్గొని పతకాలు కొల్లగొట్టారు. కోచ్ పి పాండురంగారావు సోమవారం తెలిపిన వివరాల ప్రకారం 1 కిలోమీటర్, 400ల మీటర్లు, 100 మీటర్ల ఈతల పోటీలను రెండు కేటగిరులుగా నిర్వహించారు. ఏపి రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, కొత్తపేట ఎంఎల్ఏ బండారు సత్యానందరావు ప్రారంభించారు. పోటీల్లో కాస్తల ఏసుమణి, పొట్టాబత్తిన లక్ష్మి, తుమ్మడపు నాగమణి, ఏనుగుల సీతరావమ్మ, ఏ రమేష్, యంట్రాతి రామారావు విజేతలుగా నిలిచారు. స్విమ్మర్లు మోహనరావు, కూరపాటి సరిత కూడా పాల్గొన్నారు. విజేతలను పలువురు ప్రముఖులు అభినందించారు.

# తెలుగు ప్రజలకు మంత్రి సుభాష్ సంక్రాంతి శుభాకాంక్షలు

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు, దేశ విదేశాల్లో ఉన్న తెలుగుజాతి ప్రజలందరికీ రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మహా సంక్రాంతి పర్వదినాన ప్రజలందరి మనోవాంఛలు నెరవేరాలని, వారి కుటుంబాల్లో భోగ భాగ్యాలు, సిరి సంపదలు, ఎల్లలు లేని ఆనందం నింపాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నానని అన్నారు. తెలుగువారి సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని, ఈ పండుగ శుభవేళ రాష్ట్ర ప్రజలందరు, రామచంద్రపురం నియోజవర్గం లోని ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలుతో నిండి పోవాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నానన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ మంత్రి సుభాష్ గారు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రంలోత్వరలోనే నూతన రేషన్ కార్డులు అందుబాటులోకి!

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో త్వరలోనే నూతన రేషన్ కార్డులు అందుబాటులోకి రానున్నాయి. నూతనంగా పెళ్ళయిన దంపతులకు కొత్త కార్డులు జారీ చేయనున్నారు. దీనికితోడు , పేర్ల మార్పు చేర్పులకు అవకాశం కల్పిస్తూ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు రాజకీయ పార్టీల రంగులతో ఇచ్చిన రేషన్ కార్డులు ఇక ఉండవని ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. ఇప్పుడు నూతన కార్డులు విభిన్నంగా అందించేందుకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ సన్నాహాలు ప్రారంభించారు. ఆరునెలల పాలనా కాలంలో క్రమంగా అధికార యంత్రాంగాన్ని గాడిన పెడుతూ వస్తున్న కూటమి ప్రభుత్వం.. క్రమంగా ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వస్తోంది. అందులో భాగంగా పౌర సరఫరాల శాఖలోని అవినీతిపై పెద్ద ఎత్తున దాడులు చేస్తూ.. అక్రమార్కుల ఆట కట్టించింది. ఇక ఇప్పుడు.. నూతన లబ్ధిదారుల ఎంపిక, వారికి జారీ చేయనున్న కార్డుల విషయమై కీలక నిర్ణయం తీసుకుంది. గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ ఆగిపోగా.. అనేక మంది లబ్దిదారులకు కార్డులు జారీ కాలేదు. అలాంటి వారందరికీ ఇప్పుడు.. సరికొత్త కార్డులు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. కొత్తగా పెళ్లైన దంపతులకు, రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్ల మార్పులు, చేర్పులకూ అవకాశం కల్పించనున్నారు. ఇందు కోసం.. ప్రత్యేకంగా.. ఆన్ లైన్ పోర్టల్ ప్రారంభించనున్నారు. అందుబాటులోని సాంకేతికతను వినియోగించుకుని.. ఇకపై రేషన్ కార్డుల్ని క్రెడిట్ కార్డుల తరహాలో క్యూఆర్ కోడ్ లతో జారీ చేయనున్నారు. ఇందుకోసం ఇప్పటికే.. సన్నాహాలు కూడా పూర్తయ్యాయి. ఈ నెల చివర్లో కానీ, వచ్చే నెల ప్రారంభంలో కానీ.. రాష్ట్ర వ్యాప్తంగా కార్డుల్ని జారీ ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కొత్త కార్డులపై క్యూఆర్ కోడ్ ఉండనుండగా.. అందులో కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలు ఉండనున్నాయి. రేషన్ పంపిణీ సమయంలో ఆ కోడ్ ను స్కాన్ చేస్తే పూర్తి వివరాలు తెలిసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. ఈ ప్రతిపాదనకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపితే.. వెంటనే కార్డుల జారీ ప్రక్రియను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం.. అధికార యంత్రాగం, ప్రభుత్వం వివిధ పనుల్లో బిజీబిజీగా గడుపుతోంది. తీరికలేని హడావిడిలో ఉండడంతోనే.. కార్డుల ఆమోదం, జారీ ప్రక్రియ ఆలస్యం అవుతుందని అధికారులు చెబుతున్నారు. గత ప్రభుత్వం హయంలో కొత్తగా పెళ్లైన వాళ్లకు వెనువెంటనే రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించారు. ఆ విధానం అమలు కాలేదు,.ఆరునెలలకు ఓ సారి మాత్రమే కొత్త కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. దాంతో.. రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా మంజూరు చేయాల్సిన కొత్త కార్డులు చాలానే మిగిలిపోయాయి. ఈసారి వాటిని జారీ చేయడంతో పాటు వెనువెంటనే నూతన దంపతులకు కార్డులు మంజూరు చేసే అవకాశాన్ని కల్పించనున్నట్లు సమాచారం. రాష్ట్రంలోని రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు తప్పుల తడకగా మారాయి. దాంతో.. అనేక పథకాల లబ్ధిదారులు నష్టపోతున్నారు. పేర్లు తేడాగా ఉంటున్న కారణంగా చాలా పథకాలకు అనుసంధానించేందుకు వీలు కావడం లేదు. పైగా..ఆన్ లైన్ విధానాన్ని సైతం ఆపేయడంతో.. ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి. ఈ సమస్యలన్నింటినీ ఈ సారి నూతన కార్డుల జారీ సమయంలో పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1.48 కోట్ల రేషన్ కార్డులు ఉండగా.. 3.36 లక్షల రేషన్ కార్డు సమస్యలు పెండింగ్ లో ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. వీటిలో.. 70 వేలకు పైగా నూతన దంపతుల నుంచి అందిన దరఖాస్తులుగా చెబుతున్నారు. కార్డుల్లో విభజన కోసం 46 వేలకు పైగా, కొత్త సభ్యుల చేరికలకు 2 లక్షల 13 వేలు, సభ్యులను తొలగించేందుకు 36 వేలు, అడ్రస్ మార్పుల కోసం 9 వేలకు పైగా దరఖాస్తులు అందగా.. రేషన్ కార్డుల్ని సరెండర్ చేసేందుకు 685 మంది సిద్ధంగా ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇలా.. అన్ని రకాలుగా చూస్తే మరో 2 లక్షల రేషన్ కార్డులు ఇవ్వాల్సి వస్తుందని అధికారుల అంచనా. దాంతో.. రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 1.50 కోట్లకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# అమరావతిలోని స్పోర్ట్స్ సిటీలో త్వరలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలోని స్పోర్ట్స్ సిటీలో త్వరలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం రానుందని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఛైర్మన్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రకటించారు. మంత్రి లోకేశ్ సహకారంతో ఫ్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ సీజన్3 పోటీలను మంగళగిరిలోని ఆంధ్రా క్రికెట్ స్టేడియంలో ఆదివారం శివనాథ్ ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ ఏసీఏ తరఫున త్వరలో ఏపీఎల్ టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. నెలాఖరులో విజయనగరంలో క్రికెట్ అకాడమీని ప్రారంభించనున్నట్లు తెలిపారు. రూ.50 కోట్లతో విశాఖపట్నం స్టేడియంలో ఆధునికీకరణ పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. మంత్రి లోకేశ్ పుట్టినరోజును సందర్భంగా. ఎన్టీఆర్ జిల్లాలోని 147 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎనిమిది రకాల క్రీడా పరికరాలు పంపిణీ చేస్తామన్నారు.

# కిషన్‌రెడ్డి నివాసంలో సంక్రాంతి వేడుకలు



**హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సం క్రాంతి సంబరాలుఅంబరాన్ని అంటుతున్నాయి.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి నివాసంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిం చారు. దేశ రాజధాని ఢిల్లీలోని కేంద్ర మం త్రి నివాసంలో సోమ వారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోపాటు పలువురు కేంద్ర మంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యా రు.కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, మెగాస్టార్ చిరంజీవి, ఎంపిలుడా.లక్ష్మణ్, అనురాగ్ ఠాకూర్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్‌రావు, గోడెం నగేష్, బాలశౌరి, కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, డి.కె.అరుణ సహా పలువురు తెలంగాణ బిజెపి నేతలు సైతం వేడుకలో పాల్గొన్నారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యా నా గవర్నర్ బండారుదత్తాత్రేయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడి, >> లోకసభ స్పీకర్ ఓం బిర్లా, మెగాస్టార్ చిరంజీవి, పివి సింధు, డా.నాగేశ్వర్‌రావులు జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో కంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, జ్యోతిరాధిత్య సింధియా, మనోహర్ లాల్ కట్టర్, పెమ్మసాని చంద్రశేఖర్, సతీశ్ చంద్రదూబే, శ్రీనివాస్‌వర్మ హాజరయ్యారు. మరోవైపు పలువురు ఎంపిలు, పారిశ్రామికవేత్తలు, బిజెపి సీనియర్ నేతలు కిషన్‌రెడ్డి నివాసానికి భారీగా చేరుకున్నారు. కేంద్రమంత్రి నివాసానికి చేరుకున్న ప్రధానిమోడీ కిషన్‌రెడ్డి, చిరంజీవి, పెమ్మసాని చంద్రశేఖర్ సాదర స్వాగతం పలికారు. సంక్రాంతి వేడుకల నేపథ్యంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా కిషన్ రెడ్డి ఇంటిని ముస్తాబు చేశారు. అతిథులకు తెలుగు వంటలను సైతం రుచి చూపించేలా పలు వంటకాలను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడికి శ్రీవెంకటేశ్వరస్వామి ప్రతిమను కిషన్‌రెడ్డి అందించారు. అదేవిధంగా సంస్కృతిక కార్యక్రమాలను మోడి వీక్షించారు. గాయని సునీత పాటలతో అలరించారు.

**ఫోటోలను పంచుకున్న ప్రధాని మోడీ**

ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇంటి వద్ద సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న ఫోటోలను ప్రధాని మోడి ట్విట్టర్‌లో పంచుకున్నారు. దేశ వ్యాప్తంగా సంక్రాంతి, పొంగల్‌ను ప్రజలు సంతోషంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఈ పండగ భారతీయ వ్యవసాయ సంస్కృతిని ప్రతిభింబిస్తుందని పేర్కొన్నారు. ఈ శుభ సందర్భంగా ప్రజలు ఆనందంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు.

# కాశ్మీర్‌కు కొత్త నగ

## సోనామార్గ్ టన్నెల్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ

**శ్రీనగర్, జనవరి 13:** రాష్ట్రంలోని గాందర్ బల్ జిల్లాలో నిర్మించిన జడ్‌మోడ్ సొరం గాన్ని ప్రధాని నరేంద్రమోడీ సోమవారం ప్రారంభించారు. తర్వాత టన్నెల్‌లోపలికి వెళ్లి పరిశీలించారు. జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా, ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ లేహ్ జాతీయ రహదారిపై సోన్‌మార్గ్ ప్రాంతం లో రూ.2700 కోట్లతో దీన్ని నిర్మించారు. కొండచరియలు, మంచుకారణంగా రాకపోకలకు సమస్యగా మారడంతో ఇక్కడ టన్నెల్‌ప్రాజెక్టుచేపట్టారు. ఇది సముద్ర మట్టానికి 8650 అడుగుల ఎత్తులో ఉంది. 6.5 కిలోమీటర్ల పొడవుంటే ఈ సొరంగంతో ఏడాదిలో ఏసీజన్‌లో అయినా లడక్ రహదారి మార్గం గుండా చేరుకోడానికివీలవుతుంది. 2015లో ప్రారంభించిన నిర్మాణపనులు గత ఏడాదే పూర్తయ్యాయి. దీనివల్ల సోన్‌మార్గ్‌కు పర్యాటకుల రాకకూడా పెరగనుంది.



# ఇందిరమ్మ 'ఆత్మీయ భరోసా'కు 10 లక్షల మంది అర్హులు



ఆర్థిక సాయం కోసం ఏటా రూ.1200 కోట్ల అవసరం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి13:** తెలంగాణ రాష్ట్రంలో భూమిలేని నిరుపేద కూలీల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సుమారుగా 10 లక్షల మంది అర్హులు ఉంటారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు ప్రాథమికంగా అంచనా వేశాయి. భూమిలేని వ్యవసాయ కూలీలకు ప్రతి ఏటా రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రామాణికంగా తీసుకోవాలని సూచించింది. దీనికి అనుగుణంగా కసరత్తు చేసిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ... రాష్ట్రంలో 29 లక్షల మంది కూలీలకు వ్యవసాయ భూమి లేదని తేల్చింది. ఏడాదిలో కనీసంగా 20 రోజులైన ఉపాధి హామీ పనులు చేసిన వారినే లబ్ధి దారులుగా ఎంపిక చేయాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించినట్లు సమాచారం. దాని ప్రకారం ఉపాధి హామీ పథకంలో 2023 -24 ఆర్థిక సంవత్సరం ఏడాదిలో దాదాపుగా 10 లక్షల మంది కూలీలు 20 రోజుల పాటు పనిచేసినట్లు వెల్లడైంది. ఆలెక్కన లబ్ధిదారులకు ఆర్థిక సాయం పంపిణీ చేయడానికి ఏటా రూ.1200 కోట్ల మేరకు అవసరమవుతాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అంచనా వేస్తోంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయం పథకం అర్హుల నిబంధనలు.. ధరణి పోర్ట ల్‌లో తమ పేరుపై భూమి లేని వారు. ఉపాధి హామీ జాబ్‌కార్డు, బ్యాం క్ అకౌంట్ ఉండాలి. బ్యాంకు పాస్‌బుక్‌లకు ఆధార్ కార్డు లింక్ తప్పనిసరిగా ఉండాలి. 2023-24 ఆర్థిక సంవత్స రంలో ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసి ఉండాలి. గ్రామ పంచాయతీ తీర్మానంలో అభ్యంతరాలు ఉండకూడదు.ఈ షరతులన్నింటికి అర్హులైతే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రెండు దశలలో రూ.12 వేల ఆర్థిక సాయం పొందుతారు. తెలంగాణలోని ప్రతి గ్రామ పంచాయతీలో జనవరి 21 నుండి 24వ తేదీ వరకు గ్రామసభ నిర్వహిస్తారు. అందులో లబ్ధిదారుల ముసాయిదా జాబితాను చదివి వినిపిస్తారు. అనంతరం అర్హుల తుది జాబితాను ఆమోదించడం జరుగుతుంది. ఒకవేళ గ్రామ సభలో ఎవరైనా, ఏవైనా అభ్యంతరాలు ఎదుర్కుంటే, సంబంధిత ఎంపీడీఓ వాటిని పరిశీలన చేసి, నిర్ణీత గడువు లోపు సమస్యను పూర్తిగా తెలుసుకుని పరిష్కరిస్తారు. కాగా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయం పథకం కింద నగదు పంపిణీకి ప్రభుత్వం సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆధార్, జాబ్ కార్డులు, బ్యాంకు పాస్‌పుస్తకాలు అనుసంధానం కాని, వాటిలో తప్పులు దొర్లిన ఉపాధి కూలీలు కొంత ఆందోళన చెందుతున్నారు. ఈ తప్పులను ఈ నెల 25వ తేదీలోపు సవరించాలని పంచాయతీరాజ్ శాఖ, ఆయా జిల్లాల్లోని అధికారులను ఆదేశించింది. మొత్తం 6,92,921 మంది ఆధార్‌కార్డులలో తప్పులు ఉండగా, ఆదివారం (జనవరి 12) వరకు 4,99,495 మంది సంబంధించిన కార్డులను సవరించారు.

# పెట్టుబడుల హబ్ తెలంగాణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి13:** పెట్టుబడులకు గమ్య స్థానంగా ఇప్పటికే తెలంగాణ దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ అన్నారు. దేశ విదేశాల్లో పేరొందిన కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణముందని అభిప్రాయపడ్డారు. ఫ్యూచర్ సిటీగా వెలుగొందుతున్న హైదరాబాద్ సిటీలో ఉన్న సానుకూలతలను ప్రపంచ వేదికపై పరిచయం చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానం అందరినీ ఆకర్షిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

తొలి ఏడాదిలోనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివద్ధి పనులన్నీ తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవ స్థగా నిలబెట్టాయని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని నివాసంలో పరిశ్రమల శాఖపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. జనవరి 20 నుంచి దావోస్ పర్యటన నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడుల సమీకరణ, వాటి పురోగతిని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమీక్షించారు.గత ఏడాది ప్రభుత్వం తో ఒప్పందం చేసుకున్న ఏయే కంపెనీలు రాష్ట్రంలో కార్యకలాపాలను ప్రారంభించాయి.

# రెండో వన్డేలో.. భారత్ గ్రాండ్ విక్టరీ

## ఐర్లాండ్‌పై 2-0తో సిరీస్ కైవసం



**ఢిల్లీ:** ఐర్లాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో భారత మహిళలు వరుసగా రెండో విజయం నమోదు చేశారు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత్ 116 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి రికార్డు స్థాయిలో 370 పరుగులు చేసింది. భారీ లక్ష్య ఛేదనలో దిగిన ఐర్లాండ్ 7 వికెట్లు నష్టానికి కేవలం 254 పరుగులకే పరిమితమైంది. భారత బౌలర్లలో దీప్తి శర్మ 3, ప్రియా మిశ్రా 2, సాధు, సయాలి తలో వికెట్ తీశారు. సూపర్ సెంచరీతో అదరగొట్టిన జెమీమా రోడ్రిగ్స్ ఖిప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుంది. ఇక భారీ లక్ష్య ఛేదనలో కౌల్టర్ (80 పరుగులు) మినహా పెద్దగా ఎవరూ రాణించలేక పోయారు. ఏ దశలోనూ ఐర్లాండ్ పోటీలో లేదు. టీమ్‌ఇండియా బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేశారు. అయితే వికెట్లు పడకపోయినప్పటికీ ఐర్లాండ్ వేగంగా పరుగులు సాధించలేకపోయింది. ఫార్బెస్ (38 పరుగులు), డెలానీ (37 పరుగులు), పాల్ (27 పరుగులు) ఫర్వాలేదనిపించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ రికార్డు స్థాయి స్కోర్ (370 5 పరుగులు) నమోదు చేసింది. మహిళల వన్డే హిస్టరీలో భారత్‌కు ఇదే అత్యధిక స్కోర్. జెమీమా రోడ్రిగ్స్ (102 పరుగులు; 91 బంతుల్లో 124) సెంచరీతో చెలరేగగా, ఓపెనర్లు స్మృతి మంధాన (73 పరుగులు), ప్రతీకా రావల్ (67 పరుగులు) హర్లీన్ డియోల్ (89 పరుగులు) హాఫ్ సెంచరీలు బాదారు. రిచా ఘోష్ (10) వేగంగా ఆడే క్రమంలో ఔట్ అయ్యింది. ఐర్లాండ్ బౌలర్లలో ఓర్లా 2, కెల్లీ 2, డెంప్సీ ఒక వికెట్ తీశారు. తాజా విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ మరో మ్యాచ్ మిగిలుండగానే 20తో కైవసం చేసుకుంది. ఇక ఇరు జట్ల మధ్య మూడో వన్డే జనవరి 15న జరగనుంది.

## ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో..

# తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టిన నగాల్



**ఢిల్లీ:** ఆస్ట్రేలిస్ట్రేయన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్‌లో భారత కథ ముగిసింది. బరిలో ఉన్న ఏకైక భారత ప్లేయర్ సుమిత్ నగాల్ తొలి రౌండ్లోనే ఇంటిదారి పట్టాడు. ప్రపంచ 25వ ర్యాంకర్, చెక్ రిపబ్లిక్‌కు చెందిన టొమాస్ మఖచ్‌తో మెల్‌బోర్న్‌లో జరిగిన తొలి రౌండ్స్‌లో ప్రపంచ 91వ ర్యాంకర్ నగాల్ 3-6, 1-6, 5-7తో ఓడిపోయాడు. 2 గంటల 5 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో నగాల్ ఐదు డబుల్ ఫాల్ట్‌లు, 20 అనవసర తప్పిదాలు చేశాడు. 19 విన్నర్స్ కొట్టిన నగాల్ తన సర్వీసును ఏడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీసును రెండుసార్లు బ్రేక్ చేశాడు. తొలి రౌండ్లో ఓడిన నగాల్‌కు 1,32,000 ఆస్ట్రేలియన్ డాలర్ల (భారత్ కరెన్సీలో 69 లక్షల 94 వేల రూపాయలు) ప్రైజ్ మనీ లభించింది.

# హాకీ ఇండియా లీగ్‌లో.. కళింగపై 5-1 తేడాతో హైదరాబాద్ గెలుపు

### మహిళల హాకీలో ఒడిశా వారియర్స్ శుభారంభం

**ఢిల్లీ:** పురుషుల హాకీ ఇండియా లీగ్‌లో హైదరాబాద్ తూఫాన్స్ జట్టు విజయాల పరంపర కొనసాగిస్తోంది. తాజాగా వేదాంత కళింగ లాన్సర్‌నజట్టుపై నాలుగో విజయం నమోదు చేసింది.



వేదాంత కళింగ లాన్సర్స్ జట్టుతో రూర్కెలాలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ తూఫాన్స్ జట్టు 5-1 గోల్స్ తేడాతో గెలిచింది. తూఫాన్స్ తరఫున గొంజాలో పిలాట్ (6వ నిముషం, 30వ నిమిషాల్లో) రెండు గోల్స్ చేయగా, మైకో కసెల్లా (21వ నిమిషంలో), టిమ్ బ్రాం డ్ (47వ నిమిషంలో), అర్ దీప్ సింగ్ (54వ నిమిషంలో) ఒక్కో గోల్ సాధించారు. కళింగ లాన్సర్స్ జట్టుకు అలెగ్జాండర్ హెంద్రిక్స్ (5వ నిమిషంలో) ఏకైక గోల్ అందించాడు. ఆరు మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న హైదరాబాద్ తూఫాన్స్ జట్టు 10 పాయింట్లతో రెండో స్థానానికి చేరుకుంది.

**ఒడిశా వారియర్స్ బోణీ..** కాగా రాంచీలో మొదలైన తొలి మహిళల హాకీ ఇండియా లీగ్‌లో ఒడిశా వారియర్స్ జట్టు శుభారంభం చేసింది. ఒడిశా వారియర్స్ 4-0 గోల్స్ తేడాతో ఢిల్లీ ఎస్జీ పైపర్స్ జట్టును ఓడించింది. ఒడిశా వారియర్స్ తరఫున యిబ్బీ జాన్సెన్ (16వ నిముషంలో, 37వ నిమిషంలో) రెండు గోల్స్ చేయగా, బల్జీత్ కౌర్ (42వ నిమిషంలో), ఫ్రీక్ మోయిస్ (43వ నిమిషంలో) ఒక్కో గోల్ సాధించారు.



# భారత్‌లో ఒలింపిక్స్!

### అహ్మదాబాద్ సహా వివిధ చోట్ల విశ్వక్రీడలు

**ఢిల్లీ:** కామన్వెల్త్ క్రీడలు-2010లో బహుళ క్రీడల టోర్నీకి చివరి సారిగా ఆతిథ్యమిచ్చిన భారత్, ఇప్పుడు 2036 ఒలింపిక్స్‌ను నిర్వహించేందుకు తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే ఆ విషయాన్ని తెలియజేస్తూ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీకి ఓ లేఖను కూడా సమర్పించింది. అయితే అహ్మదాబాద్‌లో ఈవిశ్వ క్రీడలను నిర్వహించాలన్నదే కేంద్ర ప్రభుత్వ ఆలోచన. ఈ క్రమంలో ఒకవేళ బిడ్ గెలిస్తే ఒక్క అహ్మదాబాద్‌లోనే కాకుండా దేశంలోని వివిధ నగరాల్లోనూ ఈ పోటీలను నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే దేశంలో ఉన్న క్రీడా సౌకర్యాలను ఉపయోగించుకోవాలన్నదే వారి ఉద్దేశం. అయితే ఈ ప్లాన్ ఓకే చేసినా కూడా అహ్మదాబాద్ ప్రధాన కేంద్రంగానే పోటీలు జరుగుతాయని తెలుస్తోంది. ఖర్చును తగ్గించడం కోసం ఏ ఆతిథ్య దేశమైనా సరే ఒలింపిక్ క్రీడలను ఒకటి కంటే ఎక్కువ నగరాల్లో నిర్వహించడానికి వీలు కల్పించే ప్రతిపాదనకు అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం (ఐఓసీ) 2014లోనే ఆమోదం తెలిపింది. అందుకే ఒలింపిక్ ఆతిథ్య హక్కులు భారత్‌కు దక్కితే ఇక ఇక్కడి వివిధ నగరాల్లో ఉన్న క్రీడా వసతులకు తగినట్లుగా ఆయా ఈవెంట్లను నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతాయి. ఎలా ఉంటే హాకీ కేంద్రంగా పేరున్న ఒడిశాలో హాకీ మ్యాచ్‌లను ఆడిస్తారు. అలాగే రోయింగ్ ఈవెంట్లను భోపాల్‌లో, ఆ తర్వాత కనోయింగ్, కయాకింగ్‌లకు పుణె వేదికగా మారనుంది. ఇక క్రికెట్, రెజ్లింగ్, బ్యాడ్మింటన్ లాంటి క్రీడలకు సంబంధించిన వేదికల గురించి ప్రభుత్వం అలాగే క్రీడా మంత్రిత్వశాఖ మధ్య చర్చలు జరుగుతున్నాయి. క్రికెట్ టోర్నీలను నిర్వహించేందుందుకు ముంబయి, ఢిల్లీ, అహ్మదాబాద్‌లు టాప్ ప్రియారిటీ లిస్ట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఇండోర్ ఈవెంట్లకు చాలా వరకు అహ్మదాబాద్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదిక అయ్యే అవకాశం ఉంది. పెద్ద మొత్తంలో ఈవెంట్లను ఆర్గనైజ్ చేసేందుకు అవసరమయ్యే అన్ని వసతులు అక్కడ ఉన్నాయి. అయితే ఒలింపిక్స్ నిర్వహణకు సంబంధించిన సమగ్ర ప్రణాళికను అధికారులు త్వరలోనే ఐసీసీకి సమర్పించనున్నట్లు సమాచారం. కాగా 2028 ఒలింపిక్స్‌కు లాస్‌ఏంజిలెస్, ఆ తర్వాత 2032 ఒలింపిక్స్‌కు బ్రిస్బేన్ ఆతిథ్యమివ్వనున్నాయి. అయితే 2036 ఒలింపిక్ నిర్వహణ హక్కుల కోసం భారత్‌తో పాటు దక్షిణ కొరియా, మెక్సికో, ఇండోనేసియా, తుర్కియే, పోలెండ్, ఈజిప్ట్ పోటీ పడుతుండగా, మరి ఎవరికి అవకాశం వస్తుందనేది సందేహాస్పదమవుతోంది.

# ఛాంపియన్ ట్రోఫీకి 6 టీమ్‌లు రెడీ





## తేలని మరో 2 జట్ల ప్లేయర్లు

### ఖరారు కాని భారత్, పాకిస్థాన్ స్క్వాడ్‌లు

**ఢిల్లీ:** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీకి సన్నాహాలు మొదలయ్యాయి. ఈ సన్నాహాల్లో తొలి అడుగుగా ఇప్పుడు అన్ని క్రికెట్ బోర్డులు తమ జట్టులను ప్రకటిస్తున్నాయి. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో మొత్తం 8 జట్లు పోటీపడుతున్నాయి. ఈ ఎనిమిది జట్లలో 6 జట్లను ప్రకటించారు. పాకిస్థాన్, భారత్ తమ జట్లను ఇంకా ప్రకటించలేదు. ఆతిథ్య దేశమైన పాకిస్థాన్ ఈ వారంలోనే తమ జట్టును ప్రకటించే ఛాన్స్ ఉంది. ఆ తర్వాత టీమిండియా ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఖరారైన జట్లలో దక్షి ణాఫ్రికా జట్టుకు సంబంధించి టెంబా బావుమా (కెప్టెన్), టోనీ డి జోర్జి, మార్కో జాన్సెన్, హెన్రిక్ క్లాసెన్, కేశవ్ మహరాజ్, ఐడెన్ మార్క్రామ్, డేవిడ్ మిల్లర్, వియాన్ ముల్డర్, లుంగి ఎన్గిడి, హెన్రిక్ నోకియా, కగిసో రబడ, ర్యాన్ రికెల్టన్, తబ్రెజ్సీ, టాబ్రెజ్సీ డస్సెన్, ట్రిస్టన్ స్టబ్స్ ఉన్నారు. ఇంగ్లండ్ జట్టులో జోస్ బట్లర్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెతెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్సే, బెన్ డకెట్, జామీ ఓవర్‌టన్, జామీ స్మిత్, లియామ్ లివింగ్‌స్టోన్, ఆదిల్ రషీద్, జో రూట్, సాకిబ్ మహమూద్, ఫిల్ సాల్ట్, మార్క్ విల్ట్, న్యూజిలాండ్ జట్టులో మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), డెవాన్ కాన్వే, టామ్ లాథమ్ (వికెట్ కీపర్), కేన్ విలియమ్సన్, రచిన్ రవీంద్ర, విల్ యంగ్, మార్క్ చాప్‌మన్, గ్లెన్ ఫిలిప్స్, డారిల్ మిచెల్, నాథన్ స్మిత్, లాకీ ఫెర్గ్యూసన్, బెన్ సియర్స్, విలియం ఒరోక్ మాట్ హెన్రీ, మైఖేల్ బ్రేస్‌వెల్, ఆఫ్ఘనిస్థాన్ జట్టులో హష్మతుల్లా షాహిదీ (కెప్టెన్), ఇబ్రహీం జద్రాన్, రహ్మానుల్లా గుర్బాజ్, సెదిఖుల్లా అటల్, రహమత్ షా, ఇక్రమ్ అలీఖిల్, గుల్బాదిన్ నాయబ్, అజ్మతుల్లా ఒమర్జాహి, మహ్మద్ నబీ, రషీద్ ఖాన్, ఏఎం గజన్‌ఫార్, నౌరల్‌హక్‌మెద్, ఫరూఖీ, ఫరీద్ మాలిక్, నవీద్ జద్రాన్, బంగ్లాదేశ్ జట్టులో నజ్ముల్ హుస్సేన్ శాంటో (కెప్టెన్), ముష్ఫికర్ రహీమ్ (వికెట్ కీపర్), తౌహిద్ హృదయ్, సౌమ్య సర్కార్, తాంజిద్ హసన్, మహ్మదుల్లా, జాకర్ అలీ, మెహిదీ హసన్ మిరాజ్, రిషద్ హుస్సేన్, తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రహ్మాన్, అహ్మద్, పరిజుర్ రహ్మాన్ టాంజిమ్ హసన్, నహీద్ రాణా, ఆస్ట్రేలియా వన్డే జట్టులో పాట్ కమ్మిన్స్ (సి), అలెక్స్ కారీ, నాథన్ ఎల్లిస్, ఆరోన్ హార్డీ, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లాబుషాగ్నే, మిచెల్ మార్ష్, గ్లెన్ మాక్స్‌వెల్, మాట్ షార్ట్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోనిస్ జంపా ఉన్నారు.

# ఆర్‌బిఐకి రాని రూ.2వేల నోట్లు రూ.6,700కోట్లు

**ముంబై, జనవరి 13:** రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించి ఏడాదిన్నర దాటింది. అయితే 1.88శాతం కరెన్సీ నోట్లు ఇంకా వెనక్కి రాలేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనవరి 1, 2025న అధికారికంగా ప్రకటించింది. ఆర్‌బిఐ డేటా ప్రకారం, తిరిగి రాని కరెన్సీనోట్లు రూ.6,691 కోట్లు ఉందని తెలిపింది. 2023లో రూ.2 వేల నోట్లను వెనక్కి తీసుకున్నారు. తదనంతరం, భారతదేశంలోని అన్ని బ్యాంకు శాఖలలో రూ.2000 నోట్లను డిపాజిట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. దీని ప్రకారం ప్రజలు తమ వద్ద ఉన్న రూ.2 వేల నోట్లను బ్యాంకులతో పాటు ప్రభుత్వ ఆమోదం పొందిన స్థలాల్లో డిపాజిట్ చేశారు. ఈ పథకం చెలామణిలో ఉన్నప్పుడు మొత్తం రూ.2000 నోట్ల విలువ రూ.3.56 లక్షల కోట్లు. ఇది డిసెంబర్ 31, 2024 నాటికి రూ.6,691 కోట్లకు తగ్గిందని ఆర్‌బీఐ అధికారిక గణాంకాలు తెలిపాయి. అంటే చెలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో 98.12 శాతం తిరిగి వచ్చినట్లు ఆర్బీఐ ప్రకటించింది. దానికి సంబంధించి రూ.2 వేల నోట్లలో 1.88 శాతం తిరిగి రాలేదు. ఆర్‌బీఐ అధికా రిక గణాంకాల ప్రకారం దీని విలువ రూ.6,691కోట్లు. ప్రింటింగ్ నిలిపివేత గతంలో 2018-19లో రూ.2 వేల నోట్ల ముద్రణ నిలిచి పోయింది. అంటే రూ.1000, రూ.500 నోట్ల రద్దు తర్వాత ప్రజలకు డబ్బులు అందడంలో ఇబ్బంది ఏర్పడింది. ఈ క్రమంలోనే రూ.2 వేల నోట్లను ప్రవేశపెట్టా రు. ఈ లక్ష్యం నెరవేరిన తర్వాత రూ.2వేల నోట్ల ముద్రణ నిలిపి వేసింది.




# బడ్జెట్‌పై బులియన్ మార్కెట్ ఆశలు..

**ముంబై, జనవరి 13:** ఫిబ్రవరి 1న యూనియన్ బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశంఉంది. అయితే ఈ బడ్జెట్‌పైనే దేశంలో బులియన్ మార్కెట్ రంగం ఆశలు పెట్టకుంది. ముఖ్యంగా బంగారంపై జీఎస్టీ విషయంలో కేంద్ర నిర్ణయంపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.యాస్పెక్ట్ గ్లోబల్ వెంచర్స్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్, ఇండియా బులియన్, జ్యూయెలర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) వైస్ ప్రెసిడెంట్ అక్ష కాంబోజ్ కేంద్రం తీసుకునే చర్యలపై తన అంచనాలను ఇటీవల సోషల్ మీడియాలో వెల్లడించారు. భారతఆర్థికవ్యవస్థ, సాంస్కృతిక వారసత్వంలో బంగారు రంగం కీలక పాత్ర పోషిస్తుందని కాంబోజ్ చెప్పారు. దిగుమతి సుంకాలను తగ్గించడం వంటి పోటీతత్వాన్ని పెంచే విధానాలను తమ ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఇలాంటి చర్యలుఅక్రమ దిగుమతులను అరికట్టవచ్చని వివరించారు. అలాగే గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్‌లకు మద్దతు ఇచ్చే చర్యలపై బులియన్ మార్కెట్ కూడా ఆసక్తిగా ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమాలు నిష్క్రియ బంగారం నిల్వల విలువను అన్‌లాక్ చేయడంతో పాటు అధికారిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ గోల్డ్ రసీదుల (ఈజీఆర్‌ఎస్)లో ట్రేడింగ్‌లో ఉన్న అడ్డంకులను పరిష్కరించేందుకు తక్షణ ప్రభుత్వ జోక్యం అవసరమని కాంబోజ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా జీఎస్టీ సమ్మతిని క్రమబద్ధీకరించడంతో హాల్‌మార్కింగ్ నిబంధనలను స్పష్టం చేయాలని కోరుతున్నారు. కేంద్రం బంగారంపై తీసుకునే మార్పులు ఈ రంగం సామర్థ్యాన్ని విశ్వసనీయతను బలోపేతం చేస్తాయని కాంబోజ్ చెప్పారు. గ్రామీణ పొదుపు, ఉపాధికి అంటే ముఖ్యంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎంఎస్‌ఎంఈలు) గణనీయమైన సహకారాన్ని అందించే బంగారు రంగం, స్థిరత్వాన్ని నిర్ధారించే ఆర్థిక విధానాలను కోరుకుంటుందని వివరించారు. గిఫ్ట్ సిటీలో నగల ఎగుమతి కేంద్రాలు, టైర్ 2 నగరాల్లో చిన్న జ్యువెలరీ పార్కులను ఏర్పాటు చేయాలని పరిశ్రమ వాటాదారులు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలతో బంగారం ఎగుమతులు భారీగా పెంచుతాయని కాంబోజ్ చెప్పారు.



# ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థలపై చర్యలు!

**ముంబై, జనవరి 13:** ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ దిగ్గజాలు జొమాటో, స్విగ్గీలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఆర్ఎఐ) సన్నద్ధమవుతోంది. ఈ కంపెనీలు అనుసరిస్తున్న పద్ధతుల ద్వారా మార్కెట్ తటస్థతకు భంగం వాటిల్లుతున్నట్లు తెలిపింది. దాంతో దేశ వ్యాప్తంగా వేలాది రెస్టారెంట్ల మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఎన్ఆర్ఎఐ ఆందోళన వ్యక్తం చేసింది. ఫుడ్ ఐటమ్స్ డెలివరీ చేయడానికి జొమాటో, స్విగ్గీలు, బ్లింకిట్ బిస్ట్రో, స్విగ్గీ స్నాక్ వంటి ప్రత్యేక యాప్‌ లను ప్రారంభించాయి. దీని వల్ల మార్కెట్‌పై గుత్తాధిపత్యాన్ని చలాయించాలని భవిస్తున్నాయి. ఇది న్యాయబద్ధమైన పోటీకి వ్యతిరేకం అని విమర్శలున్నాయి. సంబంధిత వినియోగదారుల డేటాను రెస్టారెంట్లతో పంచుకోకుండా పోటీ ఉత్పత్తులను సృష్టించడానికి జొమాటో, స్విగ్గీ పకడ్బందీ విధానాలు అనుసరిస్తున్నాయి. రెస్టారెంట్ డేటాను మాత్రం తమకుఅనుకూలంగా వినియోగిస్తున్నాయని ఎన్ఆర్ఎఐ పేర్కొంది. రెస్టారెంట్ పరిశ్రమ ప్రయోజనాలను పరిరక్షించడానికి అందుబాటులో ఉన్న అన్ని చట్టపరమైన పరిష్కారాలను అనుసరించడానికి కట్టుబడి ఉన్నామని ఎన్ఆర్ఎఐ పేర్కొంది.



జొమాటో, స్విగ్గీలు మార్కెట్‌పై గుత్తాధిపత్యం సాధించకుండా నిరోధించడానికి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడం వంటివి చేస్తున్నట్లు తెలిపింది. జొమాటో, స్విగ్గీ తమ వినియోగదారులకు భోజనంతో పాటు ఇతర ప్రత్యేక సేవలందించేందుకు కొన్ని యాప్‌లను ఇటీవల ప్రారంభించాయి. జొమాటో బ్లింకిట్ బిస్ట్రో పేరుతో కొత్త యాప్‌ను లాంచ్ చేసింది. భోజనం,స్నాక్స్, పానీయాలను 10 నిమిషాలు, అంతకంటే తక్కువ సమయంలో డెలివరీ చేస్తామని తెలిపింది.


# ఫేస్‌బుక్ నుంచి వైదొలగుతున్న యూజర్లు

**వాషింగ్టన్, జనవరి 13:** ప్రముఖ సోషల్ మీడియాకంపెనీ మెటా తాజా నిర్ణయం బూమ్ రాంగ్ లా మారింది. సోషల్ మీడియాలో పారదర్శ కత ఉండాలనే స్ఫూర్తికి విరుద్ధంగా మారింది. దీంతో ఆ కంపెనీకి చెందిన సోషల్‌మీడియా ప్లాట్ ఫాంలు ఫేస్‌బుక్, ఇన్‌స్టా యూజర్లు తమ ఖాతాలను డిలీట్ చేస్తున్నారు. సోషల్ మీడియా విస్తృతంగా అందుబాటులోకి రావడంతో సమాచార వ్యాప్తి వేగంగా జరుగుతోంది. అదేసమయంలో తప్పుడు, నిరాధార వార్తలు కూడా వేగంగా జనంలోకి వెళుతున్నాయి. ఈ క్రమంలోనే పలు సామాజిక మాధ్యమాలు 'ఫ్యాక్ట్ చెకింగ్' ప్రమాణాలను పాటిస్తున్నాయి. తమ యూజర్లు పెట్టే పోస్టులకు సంబంధించి క్రాస్ చెకింగ్‌కు ఏర్పాట్లు చేశాయి. ఇందులో భాగంగా ఏదేని పోస్టుపై మిగతా యూజర్లు సందేహం వ్యక్తం చేస్తే సాంకేతికత సాయంతో క్రాస్ చెకింగ్ చేసి నిజాలు వెల్లడించే అవకాశం కల్పిస్తున్నాయి. సోషల్ మీడియాలో పారదర్శకతకు ఫ్యాక్ట్ చెకింగ్ టూల్స్ సాయపడుతున్నాయి. అయితే, మెటా కంపెనీ ఈ ఫ్యాక్ట్ చెకింగ్ వ్యవస్థను వినియోగించకూడదని తాజాగా నిర్ణయం తీసుకుంది. తమ కంపెనీకి చెందిన ఫేస్‌బుక్, ఇన్‌స్టా సహా పలు సామాజిక మాధ్యమాలలో పెట్టే పోస్టులకు ఫ్యాక్ట్ చెకింగ్ మెజర్స్ పాటించబోమని ప్రకటించింది. ఈ నిర్ణయంపై సాంకేతిక నిపుణులతో పాటు ఫేస్ బుక్, ఇన్ స్టా యూజర్ల నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తమైంది. మెటా నిర్ణయాన్ని నిరసిస్తూ యూజర్లు తమ ఫేస్ బుక్, ఇన్ స్టా ఖాతాలను డిలీట్ చేస్తున్నారు. ఆయా సామాజిక మాధ్యమాల నుంచి వైదొలుగుతున్నారు.




# నకిలీ రూ.500 నోట్ల హల్‌చల్!

**న్యూఢిల్లీ, జనవరి 13:** సాధారణంగా బ్రాండెడ్ వస్తువులు, బట్టలు లేదా ఏదైనా ప్రొడక్ట్స్ కాపీ చేసి ఒరిజినల్ వాటికీ అచ్చం జిరాక్స్ కాపీ చేసి అమ్ము తుంటారు. ఇండియాలో నోట్ల రద్దు గురించి మీకు గుర్తుండే ఉంటుంది. మన దేశంలో అతిపెద్ద కరెన్సీ నోటు 2000ను 2016 సమయంలో చలామణి నుండి తొలగించారు. ఇందుకు ఒక ముఖ్యమైన కారణం నకిలీ నోట్లను అరికట్టడానికి, 2000నోటు రద్దు తరు వాత ప్రస్తుతం పెద్ద కరెన్సీ అయినా రూ.500 నోటుకి సంబంధించి సోషల్ మీడియాలో ఒక వార్త చక్కర్లు కొడుతుంది. అదేంటంటే రూ.500 నకిలీ నోటు. అసలు విషయం ఏంటంటే రూ.500 నోటుపై "రిజర్వ్" అనే పదం ఉంటుంది. అయితే అది కాస్త తేడా ఉంది. ఆ నోట్‌ను చూపిస్తూ ఒకతను వీడియో తీసి సామజిక మాధ్యమాల్లో వదిలాడు. దీంతో సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ అవడంతో నకిలీ నోట్ల వ్యవహారం వెలుగు చూసింది. ఫేక్ 500 నోట్లను గుర్తించడం గురించి కొందరు ఫోటోలు, వివరాలతో వీడియో లు చేసి అప్రమత్తం చేస్తున్నారు. అయితే ఇవన్నీప్రజల్లో అవగాహన పెంచడానికి మాత్రమే. నకిలీ 500నోట్లను అరికట్టాలంటే వ్యాపారులు, ప్రజలు కూడా ఏదైనా లావాదేవీలు చేస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని, నకిలీ నోట్ల గురించి అనుమానం వస్తే స్థానిక పోలీసులు, అధికారులు తెలియజేయాలని కోరుతున్నారు. రూ.500నోటుపై ఉన్న గ్రీన్ కలర్‌స్ట్రిప్‌ను గమనించండి. దాన్ని కాస్త క్రాస్‌గా చూస్తే బ్లూ కలర్‌లో మెరుస్తూ కనిపిస్తే అది నిజమైన నోట్. ఒక వేళ కలర్ మారకుండా గ్రీన్ కలర్‌లోనే ఉంటే అది ఫేక్ నోట్ అని గుర్తించుకోవాలి. రూ.500 నోటుపై కుడి వైపు ఉన్న నంబర్లు చిన్న సైజులో ఉండాలి. ఒకవేళ ఆలా కాకుండా పెద్దగా లేదా వేరే స్టయిల్‌లో ఉంటే అలంటి నోటు నకిలీ అని కన్ఫర్మ్ చేసుకోవాలి. రూ.500 నోటు ఎడమ వైపు కింద ఉన్న బాక్సులో సరిగ్గా గమనిస్తే 500 అని రాసి ఉండాలి. అలా లేకపోతే అసలైన నోటు కాదని తెలుసుకోవాలి. ఇండియాలో నకిలీ నోట్ల హల్చల్ కొత్తేమి కాదు, గతంలో చాలా నకిలీ నోట్ల కుంభకోణం బయట పడింది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది 14.4 శాతం ఫేక్ నోట్లు పెరిగాయని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా యాన్యువల్ రిపోర్ట్‌లో తెలిపింది. దీన్ని బట్టి నకిలీ రూ.500 నోట్లు ఎన్ని ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.



# వాణిజ్యం

## ఇటిఎఫ్‌లో పెట్టుబడికి ఇదే సమయం!

**న్యూఢిల్లీ, జనవరి 13:** చాలా మంది ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఇటిఎఫ్)లో ఇన్వెస్ట్ చేసి లాభాలు గడిస్తున్నారు. మ్యూచువల్ ఫండ్‌లు, షేర్ల మాదిరిగానే, ఇటిఎఫ్‌లు కూడా పెట్టుబడి సాధనం. ఇక్కడ మీరు బంగారం, ఇండెక్స్, బాండ్ ఇటిఎఫ్‌లు, అంతర్జాతీయ ఇటిఎఫ్‌లు వంటి ఏ రూపంలోనైనా పెట్టుబడి పెట్టవచ్చు. ఇది పాసివ్ ఇన్వెస్ట్‌మెంట్, చాలా మంది మ్యూచువల్ ఫండ్స్ కంటే ఇటిఎఫ్‌లను మంచి పెట్టు బడి ఎంపికగా భావిస్తారు. మీరు కూడా ఇటిఎఫ్‌లలో ఇన్వెస్ట్ చేయాలనుకుంటే పెట్టుబడికి సరైన సమయాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యమని నిపుణులు అంటున్నారు. అందుకే ఇటిఎఫ్‌లో పెట్టుబడిపెట్టడానికి ఉత్తమసమయం ఏమిటో చూద్దాం. ఎక్స్చేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ సాధారణంగా పదవీ



విరమణ ప్రణాళిక వంటి లక్ష్యాల కోసం మంచి పెట్టుబడులుగా పరిగణి స్తారు. ఎందుకంటే వాటి తక్కువ ఖర్చులు, దీర్ఘకాలికంగా అధిక రాబడిని అందించగల సామర్థ్యం ఉంటుంది. ఇటిఎఫ్ సంబంధిత పెట్టుబడులలో నిపుణులు పెట్టుబడి సమయాని కి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తారు. మీరు ఇటిఎఫ్‌లో పెట్టుబడి పెట్టాలనుకుంటే మీరు ఎప్పుడు పెట్టుబడి పెట్టాలి? అని తెలుసుకోవడం చాలా ముఖ్యం. సరైన ప్లాన్‌ను అనుసరించి పెట్టుబడి పెట్టకపోతే భవిష్యత్తులో నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే ఇటిఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడానికి సులభమైన మార్గం కొనుగోలు చేయడం. స్టాక్ మార్కెట్ లేదా ఇటిఎఫ్ ఇండెక్స్ పడిపోయినప్పుడు ఇటిఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడా నికి ఇది సరైన సమయం అని నిపుణులు సలహా ఇస్తారు. మరొక విషయం ఏమిటంటే ఈటీఎఫ్ నిజానికి ఒక పాసివ్ పెట్టుబడి, దానిని కొనడానికి, విక్రయించడానికి నిర్దిష్ట సమయం లేదు. కానీ మీరు తెలివిగా ఆలోచించి పెట్టుబడి పెట్టడం ద్వారా మీ పెట్టుబడికి సంబంధించిన నష్టాన్ని తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు నిపుణులు. మీరు 5 నుండి 10 సంవత్సరాల పాటు దీర్ఘకాలం పాటు పెట్టుబడి పెట్టినట్లయితే, మీరు మీ నష్టాన్ని చాలా వరకు తగ్గించుకోవచ్చు. మీరు 23 సంవత్సరాల కాలానికి పెట్టుబడి పెట్టాలనుకుంటే మీరు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps